# ఇంటర్మీడియట్
# ద్వితీయ సంవత్సరం
# పౌర శాస్త్రం
# 2020-2021

విషయసూచిక


1. భారత రాజ్యాంగం
2. ప్రాథమిక హక్కులు - ఆదేశ సూత్రాలు
3. కేంద్ర కార్యనిర్వాహకశాఖ
4. కేంద్ర శాసన నిర్మాణశాఖ
5. కేంద్ర న్యాయశాఖ
6. రాష్ట్ర కార్యనిర్వాహకశాఖ
7. రాష్ట్ర శాసన నిర్మాణశాఖ
8. రాష్ట్ర న్యాయశాఖ
9. కేంద్ర - రాష్ట్ర సంబంధాలు
10. స్థానిక ప్రభుత్వాలు
11. ఎన్నికలు - ప్రాతినిధ్యం
12. రాజకీయ పార్టీలు
13. ఆంధ్రప్రదేశ్, ఇండియాలలో ఇటీవలి పరిణామాలు



**K. SRILATHA**
JL in CIVICS
GOVT. JUNIOR COLLEGE NARPALA

## IMPORTANT QUESTIONS 10 MARKS

1. భారత రాజ్యాంగం ముఖ్య లక్షణాలను వివరించండి?
2. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన వివిధ రకాల ఆదేశిక సూత్రాలను వివరించండి?
3. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక విధులను వర్ణించుము?
4. భారత రాష్ట్రపతి అధికారాలను, విధులను గూర్చి వివరించండి?
5. భారత రాష్ట్రపతి అత్యవసర అధికారాలను వ్రాయండి?
6. పార్లమెంటు (కేంద్ర శాసన నిర్మాణ శాఖ) అధికారాలను వివరించండి?
7. భారత ప్రధాన మంత్రి అధికారాలను అంచనా వేయండి?
8. జిల్లా కలెక్టర్ అధికారాలు, విధులను అంచనా వేయండి?
9. భారత ఎన్నికల వ్యవస్థపై ఒక వ్యాసం వ్రాయండి?

## IMPORTANT QUESTIONS 5 MARKS

1. భారత రాజ్యాంగ ఆధారాలను వివరించండి?
2. భారత రాజ్యాంగం ఆత్మయే ప్రవేశిక వివరించండి?
3. పౌరునికి గల ఏవైనా మూడు ప్రాథమి హక్కులను వివరింపుము?
4. పౌరునికి గల ఆరు స్వాతంత్ర్యాలను వివరించపుము?
5. ప్రాథమమిక హక్కులు, ఆదేశ సూత్రాల మధ్య గల ఐదు వ్యత్యాసాలను వివరింపుము?
6. కేంద్రమంత్రి మంత్రిమండలి అధికారాలను వివరింపుము?
7. భారత ఉపరాష్ట్రపతి గల అధికారాలను వివరింపుము?
8. భారత ఉపరాష్ట్రపతి మహాభియోగ ప్రక్రియను గూర్చి వివరింపుము?
9. లోక్‌సభ నిర్మాణం గురించి రాయండి?
10. రాజ్యసభ నిర్మాణం, సభ్యుల అర్హతల గురించి వివరించండి?
11. ప్రభుత్వ ఖాతాల సంఘం గురించి వివరించండి?
12. అంచనాల సంఘం నిర్మాణం విధులను వివరించండి?
13. లోక్‌సభ స్పీకర్ అధికారాల గురించి వ్రాయండి?
14. ప్రజా ప్రయోజన వ్యాజ్యం అనగానేమి(పి.ఐ.ఎల్)?
15. భారతదేశంలో న్యాయశాఖ క్రియాశీలత గురించి తెల్పండి?
16. సుప్రీంకోర్టు యొక్క ఏవేని మూడు అధికార పరిధులను తెలపండి?
17. భారత అటార్నీ జనరల్ అధికారాలు ఏవి?
18. సుప్రీంకోర్టు న్యాయ సమీక్షను వివరించండి?
19. గవర్నర్ యొక్క ఏవేవి మూడు అధికారాలను రాయండి.
20. ముఖ్యమంత్రి అధికారాలు, విధులలో ఏవైనా మూండింటిని వ్రాయండి?
21. రాష్ట్ర మంత్రిమండలి అధికారాలను వివరించండి?
22. విధానసభ నిర్మాణం, అధికారాలను వివరించండి?
23. విధాన పరిషత్ నిర్మాణం వివరించండి?
24. రాష్ట్ర అంచానాల కమిటీ గురించి రాయండి?

25. రాష్ట్ర ప్రభుత్వ ఖాతాల కమిటీ గురించి రాయండి?
26. హైకోర్టు అధికారాలను, విధులను వివరించండి?
27. జిల్లాస్థాయి న్యాయ వ్యవస్థపై ఒక వ్యాసం రాయండి?
28. రాష్ట్ర అడ్వకేట్ జనరల్ విధులను వివరించండి?
29. కేంద్ర రాష్ట్రాల మధ్యగల శాసన సంబంధాలను వివరించండి?
30. కేంద్ర రాష్ట్రాల మధ్యగల పరిపాలన సంబంధాలను వివరించండి?
31. ఆర్థిక సంఘం నిర్మాణం, అధికారాలను వివరించండి?
32. సర్కారియా కమీషన్ సిఫారసులను రాయండి?
33. మండల పరిషత్ గురించి రాయండి?
34. విధాన సభ స్పీకర్ అధికారాలు వివరించండి.
35. గ్రామసభ గురించి నీకు ఏమి తెలియును?
36. జిల్లా పరిషత్ నిర్మాణం గురించి రాయండి?
37. ఆకర్షణీయ గ్రామ స్వభావాన్ని వివరించండి?
38. పంచాయితీ కార్యదర్శి విధులను వివరించండి?
39. ఎన్నికల సంఘం అధికారాలను వివరించండి?
40. ప్రాతినిధ్యం అనగానేమి? ప్రాదేశిక ప్రాతినిధ్య గురించి రాయండి?
41. భారత ఎన్నికల ప్రక్రియ గురించి రాయండి?
42. యఫ్.పి.టి.పి వ్యవస్థ యొక్క గుణదోషాలను రాయండి? (ప్రథమ ఆధిక్యతతో పదవి పద్ధతి)
43. ఎన్నికల సంస్కరణలపై ఒక వ్యాసం రాయండి?
44. నైష్పత్తిక ప్రాతినిధ్య వ్యవస్థ గురించి రాయండి?
45. రాజకీయ పార్టీ అనగానేమి? దాని విధులను వివరించండి?
46. భారతదేశంలో ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యతను అంచనా వేయండి?
47. మానవ హక్కులు అంటే ఏమిటో నిర్వచించి, భారతదేశంలో జాతీయ మానవ హక్కుల సంఘం నిర్మాణాన్ని వర్ణించండి?
48. సమాచార సంఘం అధికారాలను వివరించండి?
49. సమాచార హక్కు చట్టం గురించి వివరించండి?
50. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోదా గురించి శ్రీకృష్ణ కమిటీ సూచించిన ప్రతిపాదనలు ఏవి?

## IMPORTANT QUESTIONS 2 MARKS

1. లిఖిత పూర్వక రాజ్యాంగం.
2. పార్లమెంటరీ ప్రభుత్వం.
3. లౌకిక రాజ్యం.
4. దృఢ రాజ్యాంగం.
5. వయోజన ఓటు హక్కు.
6. ద్విసభా విధానం.
7. ప్రవేశిక.
8. ప్రాథమిక హక్కులు.
9. హెబియస్ కార్పస్.
10. గాంధేయ వాద సూత్రాలు.
11. ప్రాథమిక విధుల ప్రాముఖ్యత.
12. ఏవైనా మూడు ఉదారవాద సూత్రాలు.
13. మత స్వాతంత్ర్యపు హక్కు.
14. కేంద్ర కార్య నిర్వాహక శాఖ నిర్మాణం.
15. రాష్ట్రపతి పదవి ఎన్నికలు అర్హతలు.
16. భారత రాష్ట్రపతి ఎన్నిక.
17. 352 ప్రకరణ ( జాతీయ అత్యవసర పరిస్థితి)
18. 356 ప్రకరణ ( రాష్ట్రపతిపాలన).

19. ఉపరాష్ట్రపతి పదవి ఎన్నికకు అర్హతలు.
20. ప్రధానమంత్రి నియామకం.
21. కేంద్ర మంత్రిమండలి రకాలు.
22. సమిష్టి బాధ్యత.
23. పార్లమెంటు నిర్మాణం.
24. రాజ్యసభ సభ్యుల అర్హతలు.
25. లోక్‌సభ కోరం.
26. లోక్‌సభ స్పీకర్.
27. తాత్కాలిక స్పీకర్ (ప్రోటెం స్పీకర్).
28. ప్రశ్నా సమయం.
29. విప్.
30. అవిశ్వాసతీర్మాణం.
31. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలు.
32. న్యాయ సమీక్ష.
33. కోర్ట్ ఆఫ్ రికార్డ్.
34. ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం.
35. న్యాయశాఖ స్వతంత్ర ప్రతిపత్తి, న్యాయశాఖ క్రియాశీలత.
36. సుప్రీంకోర్టు పీఠం.
37. రిట్లు.
38. గవర్నర్ అర్హతలు.
39. గవర్నర్ ప్రత్యేక బాధ్యతలు.
40. రాష్ట్ర కార్యనిర్వాహక శాఖ.
41. ముఖ్యమంత్రి.
42. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం.
43. కేబినెట్ మంత్రులు.
44. విధానసభ సభ్యుడి అర్హతలు.
45. విధాన పరిషత్ సభ్యుల అర్హతలు.
46. కోరం.
47. విధాన పరిషత్ ఛైర్మన్.
48. కమిటీ రకాలు.
49. హైకోర్టు జడ్జీల అర్హతలు.
50. హైకోర్టు జడ్జీల నియామకం.
51. కేంద్ర జాబితా.
52. అవశిష్ట అధికారాలు.
53. నీతి ఆయోగ్.
54. జాతీయ అభివృద్ధి మండలి.
55. జాతీయ సమగ్రత మండలి.
56. పూంచీ కమీషన్.
57. గ్రామసభ.
58. జిల్లా పరిషత్.
59. యం.పి.డి.ఓ
60. మండలి పరిషత్.
61. జిల్లా మహాసభ.
62. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి.
63. పురపాలక మండలి.
64. కంటోన్మెంటు బోర్డులు.
65. పోర్ట్ ట్రస్టులు.
66. ఆకర్షణీయ గ్రామం.
67. ఆకర్షణీయ నగరం.
68. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు.
69. ప్రాదేశిక ప్రాతినిధ్యం.
70. వృత్తి ఆధారిత ప్రాతినిధ్యం.
71. ఎన్నికలలో అక్రమ పద్ధతులు.
72. ఎన్నికల సంస్కరణలు.
73. భారత ఎన్నికల సంఘం నిర్మాణం.
74. పార్టీ వ్యవస్థ రకాలు.
75. జాతీయ పార్టీలు.
76. ప్రాంతీయ పార్టీలు.
77. డి.యం.కె, ఎ.ఐ.డి.యం.కె.
78. బహుళ పార్టీ వ్యవస్థ.
79. బహుజన సమాజ్ పార్టీ.
80. పెద్దమనుషుల ఒప్పందం.
81. జె.వి.సి. కమిటీ.
82. శ్రీబాగ్ ఒడంబడిక.
83. ఫజల్ అలీ సంఘం.
84. ప్రజా సమాచార అధికారి.
85. సమాచారం అంటే ఏమిటి?
86. న్యాయశాఖ క్రియాశీలత.

# 1. భారత రాజ్యాంగం

**1. భారత రాజ్యాంగ లక్షణాలను వివరించండి?**

భారత రాజ్యాంగం జనవరి 26, 1950 నుంచి అమలు లోనికి వచ్చింది. ప్రపంచంలోని ఇతర రాజ్యాంగాలతో పోల్చినప్పుడు భారత రాజ్యాంగం అనేక ముఖ్య లక్షణాలను కలిగి ఉంది.

**1. సుదీర్ఘ లిఖిత రాజ్యాంగం:-** భారత రాజ్యాంగం లిఖిత రాజ్యాంగం. ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో కెల్ల అతి పెద్ద రాజ్యాంగం. ఇందులో 395 ప్రకరణలు, 22 భాగాలు, 12 షెడ్యూళ్ళు ఉన్నాయి. జాతీయ, అంతర్జాతీయ సమస్యలు దృష్టిలో వుంచుకుని భారత రాజ్యాంగ నిర్మాతలు పలు అంశాలను వివరంగా పేర్కొవడం వలన ఇది ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా రూపొందినది.

**2. దృఢ అదృఢ రాజ్యాంగాల కలయిక:-** భారత రాజ్యాంగ నిర్మాతలు దృఢ అదృఢ లక్షణాలు గల రాజ్యాంగాన్ని భారత ప్రజలకు అందించినారు. రాజ్యాంగంలోని 368 ప్రకరణ రాజ్యాంగ సవరణ విధానాన్ని సూచిస్తుంది.

ఎ) రాజ్యాంగంలోని కొన్ని అంశాలను సులభ పద్ధతిలో మార్పు చేస్తారు. ఉదా: నూతన రాష్ట్రాల ఏర్పాటు, భారత పౌరసత్వం, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి జీతభత్యాలు.

బి) రాజ్యాంగంలోని కొన్ని అంశాలను మార్చుటకు పార్లమెంటులో 2/3వ వంతు మెజారిటీ, సగానికి పైగా రాష్ట్రాల ఆమోదం ఆవసరం ఉదా: రాష్ట్రపతి ఎన్నిక, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల విభజన.

సి) రాజ్యాంగంలోని కొన్ని అంశాలను మార్చుటకు పార్లమెంటులో 2/3వ వంతు పార్లమెంటు సభ్యుల ఆమోదం అవసరం ఉదా: ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలలో మార్పు.

**3. గణతంత్ర ప్రభుత్వం:-** భారత రాజ్యాంగ నిర్మాతలు భారతదేశానికి గణతంత్ర ప్రభుత్వాన్ని సూచించారు. ఈ విధానంలో అన్ని ప్రభుత్వ పదవులు పౌరలకు అందుబాటులో ఉంటాయి. వంశపారంపర్య సూత్రానికి అవకాశం లేదు.

**4. పార్లమెంటరీ ప్రభుత్వం:-** భారత రాజ్యాంగం పార్లమెంటరీ తరహా ప్రభుత్వంను కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రవేశపెట్టినది. ఈ పద్ధతిలో నామమాత్రపు కార్యనిర్వహణ అధికారి, ప్రధానమంత్రి నాయకత్వం, మంత్రివర్గం, సమిష్టి బాధ్యత వంటివి అందించబడినవి. ఈ పద్ధతిలో అధికారాలు మంత్రుల మధ్య పంపిణీ అవుతాయి.

**5. ప్రాథమిక హక్కులు, బాధ్యతలు:-** రాజ్యాంగంలోని IIIవ భాగంలో 12 నుంచి 35 వరకు గల ప్రకరణలు పౌరుల ప్రాథమిక హక్కుల గురించి తెలియజేస్తాయి దీని ద్వారా పౌరులు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందతారు. రాజ్యాంగంలోని 4వ భాగం 5(A) ప్రకరణలో ప్రాథమిక విధులను చేర్చినారు. ఇవి పౌరుల బాధ్యతలను తెలియజేస్తాయి.

**6. అర్థ సమాఖ్య:-** భారతదేశంలో విచ్ఛినకర శక్తులను అరికట్టుటకు భారత రాజ్యాంగ నిర్మాతలు శక్తివంతమైన కేంద్ర ప్రభుత్వం బలహీనమైన రాష్ట్ర ప్రభుత్వంను ఏర్పాటు చేసినారు. KC వేర్ పండితుడు భారతదేశాన్ని అర్థ సమాఖ్యగా వర్ణించినాడు. ఉదా: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వుండటం, వాటి మధ్య అధికార విభజన, లిఖిత రాజ్యాంగం మొదలైనవి సమాఖ్య ప్రభుత్వ లక్షణాలు. ఏక పౌరసత్వం, ఒకే ఎన్నికల సంఘం మొదలైనవి ఏక కేంద్ర ప్రభుత్వ లక్షణాలు.

**7. ఏక పౌరసత్వం:-** భారత రాజ్యాంగం భారత పౌరులకు ఏక పౌరసత్వాన్ని ప్రసాదించినది. అమెరికా లాంటి దేశాలలో పౌరులు రెండు పౌరసత్వాలను కలిగి ఉంటారు. కాని భారతదేశంలో పౌరులు ఏ రాష్ట్రంలో జన్మించినప్పటికి భారత పౌరులుగా గుర్తించబడతారు.

**8. వయోజన ఓటు హక్కు:-** భారత పౌరులు తమ ప్రతినిధులను ఎన్నుకొనుటకు రాజ్యాంగం 18 సంవత్సరములు నిండిన పౌరులకు ఓటు హక్కు ప్రసాందించినది. దీని ప్రకారం కులం, మతం, తెగ, లింగం, వంటి తేడాలు లేకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి వుంటారు.

**9. లౌకిక రాజ్యం:-** భారత రాజ్యాంగం భారతదేశాన్ని లౌకిక రాజ్యంగ వర్ణించినది. అనగా భారత దేశంలో ఏ ఒక్క మతం అధికార మతంగా గుర్తించబడదు.

**10. స్వతంత్ర న్యాయశాఖ:-** భారత రాజ్యాంగ రక్షణకు స్వతంత్ర న్యాయశాఖ అవసరం. శాసనశాఖ, కార్యనిర్వాహణ శాఖ అధికార దుర్వినియోగం అరికట్టుటకు ప్రజల హక్కులను రక్షించుటకు స్వతంత్ర న్యాయశాఖ ముఖ్యం. భారత సుప్రీంకోర్టు ప్రపంచంలోనే శక్తివంతమైనదిగా ఆవిర్భవించినది.

**11. ఆదేశ సూత్రాలు:-** భారత రాజ్యాంగంలోని 4వ భాగంలో 36 నుంచి 51 వరకు గల ప్రకరణలు ఆదేశ సూత్రాల గురించి తెలియజేస్తాయి వీటిని ఐర్లాండు రాజ్యాంగం నుంచి స్వీకరించాము. ఇవి ప్రభుత్వానికి ఇవ్వబడిన ఆదేశాలు ఉదా: సమాన పనికి సమాన వేతనం, కుటీర పరిశ్రమలు స్థాపించడం.

**12. ద్విసభా విధానం:-** భారత రాజ్యాంగం కేంద్ర స్థాయిలో ద్విసభా విధానాన్ని ప్రవేశ పెట్టినది. పార్లమెంటులో లోక్‌సభ, రాజ్యసభ అను రెండు సభలు ఉంటాయి. లోక్‌సభ దేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తే రాజ్యసభ రాష్ట్ర ప్రయోజనాలను రక్షిస్తుంది.

**13. పంచాయితీ రాజ్, మున్సిపాలిటి చట్టాలు:-** భారత రజ్యాంగం 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయితీ రాజ్, మున్సిపాలిటీలకు రాజ్యాంగ గుర్తింపునిచ్చినది. ఇటువంటి ఏర్పాటు ప్రపంచంలోని ఏ ఇతర రాజ్యాంగాలలోను లేకపోవడం ఒక విశేషం.

**14. ప్రవేశిక లేదా పీఠిక:-** ప్రవేశిక భారత రాజ్యాంగ నిర్మాతల యొక్క ఆశయాలను తెలియజేస్తుంది. ఇది భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ ప్రకటించినది. దీని ద్వారా ప్రజలు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయంలను పొందుతారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి హిదయతుల్ల ప్రవేశికను రాజ్యాంగ ఆత్మగా వర్ణించినాడు.

## 2. భారత రాజ్యాంగ ఆధారాలను వివరించండి?

భారత రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో అనేక అంశాలను ప్రపంచ రాజ్యాంగాల నుంచి గ్రహించారు.

**1. బ్రిటన్:-** పార్లమెంటరీ తరహా ప్రభుత్వం, సమన్యాయపాలన, మంత్రివర్గం, ఒకే పౌరసత్వం, శాసన నిర్మాణ ప్రక్రియ మొదలగు అంశాలను బ్రిటన్ రాజ్యాంగం నుంచి గ్రహించారు.

**2. అమెరికా:-** రిపబ్లికన్ ప్రభుత్వం, ప్రాథమిక హక్కులు, స్వతంత్ర న్యాయశాఖ వంటి అంశాలను అమెరికా రాజ్యాంగం నుంచి స్వీకరించాము.

**3. ఐర్లాండు:-** ఆదేశ సూత్రాలను ఐర్లాండు రాజ్యాంగం నుంచి స్వీకరించాము.

**4. ఫ్రాన్స్:-** స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాలను ఫ్రాన్స్ రాజ్యాంగం నుంచి గ్రహించాము.

**5. జర్మని:-** పాక్షిక సమాఖ్య ప్రభుత్వం, అవశిష్ట అధికారాలు జర్మని రాజ్యాంగం నుంచి గ్రహించారు.

**6. భారత ప్రభుత్వచట్టం 1935:-** శక్తివంతమైన కేంద్ర ప్రభుత్వం, సమీకృత న్యాయశాఖ, మైనారిటీల ప్రయోజనాలు వంటి అంశాలను భారత ప్రభుత్వచట్టం 1935 నుంచి స్వీకరించాము.

**3. రాజ్యాంగం అంటే ఏమిటి? చారిత్రిక నేపథ్యాన్ని వివరించండి?**

**పరిచయం** - ఆదునిక కాలంలో ప్రతి దేశానికి ఒక రాజ్యాంగం వుంటుంది. తమ దేశ పాలనా వ్యవహారాలను నిర్వహించుకోవడానికి ప్రతి దేశం రాజ్యాంగం కలిగి ఉంటుంది. ప్రభుత్వం, ప్రజల మధ్యగల సంబంధాన్ని నియంత్రించి అత్యున్నత పత్రం రాజ్యాంగం అని నిర్వచించవచ్చు.

భారతదేశంలో బ్రిటీష్ కాలంలోనే రాజ్యాంగ రచన ప్రక్రియ మొదలైనది. 1600 సం॥లో ఏర్పాటైన ఈస్ట్ ఇండియా కంపెనీ మొగలు సామ్రాజ్యం అంతంలో భారతదేశంలో ఒక రాజకీయశక్తిగా ఎదిగింది. కంపెనీ వ్యాపారలలో అవినీతిని నివారించుటకు బ్రిటీష్ పార్లమెంటు భారతదేశంలో రెగ్యులేటింగ్ చట్టం 1773, పిట్స్ ఇండియా చట్టం, చార్టర్ చట్టం 1793, 1813, 1833, 1853 వంటి చట్టాలు చేసి అధికారం హస్తగతం చేసుకున్నాయి.

సిపాయి తిరుగుబాటు ఫలితంగా భారతదేశంలో కంపెనీ పాలన రద్దై బ్రిటిష్ రాణి ఆధీనంలోకి భారతదేశపాలన 1858 భారత ప్రభుత్వ చట్టం ద్వారా మారినది.

బ్రిటిష్ ప్రభుత్వం రూపొందించిన 1861, 1892, 1909 రూపొందించిన కౌన్సిళ్ళ చట్టాలు. భారతదేశంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వంకు వీలు కల్పించాయి. భారత ప్రభుత్వ చట్టం 1919 భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజనకు ద్వంద ప్రభుత్వం ఏర్పాటుకు వీలు కల్పించినది. భారత ప్రభుత్వ చట్టం 1935 భారతదేశంలో సమాఖ్య వ్యవస్థకు వీలు కల్పించినది. 1942లో క్రిప్స్ రాయబారం సిఫార్సుల మేరకు రాజ్యాంగ పరిషత్త ఏర్పాటు అయింది. 1946లో రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు జరిగాయి. రాజ్యాంగ పరిషత్ అధ్యక్షునిగా బాబురాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకున్నారు. 1947 ఆగష్టు 29న Dr. B.R. అంబేద్కర్ అధ్యక్షతన ముసాయిదా కమిటీని ఏర్పరచినారు.

1947 ఆగష్టు 15న భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందినది. రాజ్యాంగ పరిషత్ ముసాయిదను 1947 నవంబరు 26వ తేదీన ఆమోదించినది. రాజ్యాంగ రూపకల్పనకు 2సం॥రాల 11 నెలల 18 రోజుల సమయం పట్టినది. భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చింది.

**4. రాజ్యాంగంలోని ముఖ్య అంశాలను వివరించండి?**

ప్రజలు, ప్రభుత్వం మధ్య వున్న సంబంధాన్ని సూచించి నియమాల సముదాయాన్ని రాజ్యాంగం అంటారు. రాజ్యం, ప్రభుత్వం, హక్కులు, బాధ్యతలకు రాజ్యాంగం ప్రాతిపదిగా వుంటుంది.

***రాజ్యాంగం - ముఖ్య అంశాలు***

1. రాజ్యాంగం ప్రభుత్వం గురించి తెలియజేస్తుంది. ప్రభుత్వం శాసనశాఖ, కార్యనిర్వాహశాఖ, న్యాయశాఖ ఉంటాయి. శాసనశాఖ చట్టాలను రూపొందిస్తే కార్యనిర్వాహకశాఖ అమలుపరిస్తే న్యాయశాఖ న్యాయం అందజేస్తుంది.
2. రాజ్యాంగం ప్రజలు, ప్రభుత్వం మధ్యగల సంబంధాలను తెలియజేస్తుంది.
3. ప్రభుత్వం అనేది ప్రజల అవసరాలను తీర్చుటకు కృషి చేయాల్సి ఉంటుంది అని రాజ్యాంగం పేర్కొంటుంది.
4. రాజ్యాంగం అనేది సజీవ ప్రతిగా వుంటుంది, అది భూత, భవిష్యత్, వర్తమాన విషయాలను జతపరుస్తుంది. ఎటువంటి మార్పులను ఆమోదించేందుకు అనుగుణంగా రాజ్యాంగం రూపొందుతుంది.
5. దేశంలో ప్రజలు, ప్రభుత్వం మధ్య సమన్వయం చేకూర్చుటకు అవసరమైన ప్రాథమిక నియమాలను రాజ్యాంగం సూచిస్తుంది.

**5. భారత రాజ్యాంగం నిర్మాణం గురించి వివరించండి?**

భారతదేశంలో ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించుటకు రాజ్యాంగ పరిషను ఏర్పాటు చేయడం జరిగింది.1946లో రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికలు జరిగాయి. రాజ్యాంగ పరిషత్ సభ్యత్వ సంఖ్య 385, 292 స్థానలు బ్రిటిష్ ఇండియా ప్రాంతాలనుంచి 93 మంది స్వదేశీ సంస్థానాలకు కేటాయించినారు. రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడిగా బాబురాజేంద్రప్రసాద్ ఎన్నిక అయినాడు.

భారత రాజ్యాంగం ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా Dr. B.R. అబేద్కర్ నియమించినారు. రాజ్యాంగ సూత్రాల రూపకల్పనలో నెహ్రు, రాజేంద్ర ప్రసాద్, వల్లభాయి పటేల్ పేర్లను ప్రత్యేకంగా పేర్కొనాలి. ముసాయిదా రచనలో అంబేద్కర్‌కు సహాయ సహకారాలు అందించిన వారిలో అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, గోపాల స్వామి అయ్యంగారు, M. మున్షి, T.T. కృష్ణమాచారి వున్నారు. రాజ్యాంగ పరిషత్‌లో వివిధ అంశాల పరిశీలనకు 22 కమిటీలను ఏర్పాటు చేసినారు. అంతిమంగా రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26వ తేదీన ఆమోదించినది. 1950 జనవరి 26వ తేదీన అమలులోనికి వచ్చినది. భారత రాజ్యాంగం సంపూర్ణ ప్రజాస్వామ్యానికి సంకేతంగా నిలిచిందని చెప్పవచ్చును.

**6. భారత రాజ్యాంగం ఆత్మయే ప్రదేశిక వాఖ్యానించండి?**

ప్రదేశిక అనేది భారత రాజ్యాంమగ ముఖ్య లక్షణం. ప్రవేశిక భారత రాజ్యాంగ ఆశయాలు, ఆకాంక్షలు, ఉద్దేశ్యాలను తెలుపుతుంది. న్యాయమూర్తి హిదయతుల్లా ప్రవేశికను 42వ భారత రాజ్యాంగ ఆత్మగా వర్ణించాడు. 1976లో జరిగిన రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికలో సామ్యవాద, లౌకిక అనే పదాలను చేర్చినారు.

ప్రవేశిక భారతదేశ స్వభావాన్ని నిర్థేశిస్తుంది. ఇది భారత ప్రజల ఆకాంక్షలైన సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజస్వామ్య, గణతంత్ర రాజ్యస్థాపనకు వీలు కల్పిస్తుంది. ఇటువంటి రాజ్య స్థాపన ద్వారా పౌరులందరికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రసాదించేందుకు భారతదేశ ఐక్యత, సమగ్రతలను సాధించుటకు వీలుకలుగుతుంది.

**1. సార్వబౌమాధికారం:-** ప్రవేశిక భారతదేశాన్ని సర్వసత్తాక రాజ్యాంగ ప్రకటించినది. అనగా భారతదేశం అంతర్గత మరియు బాహ్యపరంగా సంపూర్ణ అధికారాలను కలిగి ఉంటుంది

**2. సామ్యవాదం:-** ఈ భావన ప్రకారం రాజ్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఏ రకమైన దోపిడికి అనుమతించదు.

**3. లౌకిక రాజ్యం:-** భారత పౌరులకు మత స్వాతంత్ర్య హక్కు సమానంగా ఇవ్వబడినది. పౌరుల మధ్య మతం ఆధారంగా ఎటువంటి విచక్షణ పాటించబడదు.

**4. ప్రజాస్వామ్యం:-** ప్రజాస్వామ్యంలో ప్రజలు సార్వబౌమ అధికారాన్ని కలిగి ఉంటారు. ఈ అధికారాన్ని ప్రజలు తమ ఓటుహక్కు ద్వారా వినయోగిస్తారు.

**5. గణతంత్రం:-** గణతంత్ర భావన అనేది పౌరుడికి అన్ని ప్రభుత్వ పరిమైన ఉద్యోగాలు, పదవులు అందుబాటులో ఉండటాన్ని సూచిస్తుంది. వంశపారంపర్య సూత్రానికి ఇది విరుద్ధమైనది.

**6. న్యాయం:-** ప్రజలందరికి సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో న్యాయం అందించడం భారత రాజ్యాంగ లక్షణం. పౌరులందరు సమానంగా గుర్తింపు పొంది ఒకే రకమైన అవకాశాలు పొందుతారు.

**7. స్వేచ్ఛ:-** స్వేచ్ఛ అనగా ఎటువంటి పరిమితులు, నిర్భంధాలు లేకుండా పరిపూర్ణ వ్యక్తి వికాసానికి అవసరమైన పరిస్థితులు కల్పించడం ప్రతి పౌరుడికి ఆలోచనలో, భావ ప్రకటనలో, ఆరాధనలో స్వేచ్ఛ ఉండి తీరాలి.

**8. సమానత్వం:-** సమానత్వం అనగా చట్టపరమైన, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ఎటువంటి వివక్షతలు చూపకపోవడం.

**9. సౌభ్రాతృత్వం:-** సౌభ్రాతృత్వం పౌరుల మధ్య సోదరభావానికి ప్రతీకగా ఉంటుంది. ఇది జాతి సమైక్యత సమగ్రతల పరిరక్షణకు దోహదపడుతుంది.

# 2. ప్రాథమిక హక్కులు - ఆదేశ సూత్రాలు

**1. రాజ్యాంగంలో పొందుపరిచిన వివిధ రకాల ఆదేశ సూత్రాలను వివరించండి?**

ఆదేశ సూత్రాలు భారత రాజ్యాంగ లక్షణాలలో ముఖ్యమైనది. రాజ్యాంగంలోని 4వ భాగంలో 36 నుంచి 51 వరకు వున్న అధికరణలు ఆదేశ సూత్రాల గురించి తెలియజేస్తాయి. ఇవి భారత ప్రభుత్వానికి ఇచ్చిన ఆదేశాలు. భారతీయులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛలకు, న్యాయాన్ని అందించడానికి ఆదేశ సూత్రాలు దోహదపడతాయి.

**<u>ఆదేశ సూత్రాల వర్గీకరణ</u>** - ఆదేశ సూత్రాలను 3 రకాలుగా వర్గీకరించారు. అవి

1. సామ్యవాద సూత్రాలు 2. ఉదారవాద సూత్రాలు 3. గాంధేయవాద సూత్రాలు

***<u>1. సామ్యవాద సూత్రాలు</u>***

సంక్షేమ రాజ్యా స్థాపనకు సామ్యవాద సూత్రాలను రాజ్యాంగంలో చేర్చారు. రాజ్యాంగంలోని 38, 39, 41, 42, 43, 47 ప్రకరణలు సామ్యవాద సూత్రాలను వివరిస్తాయి.

1. రాజ్యం ప్రజలందరికి న్యాయంతో కూడిన సామాజిక వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
2. 39వ ప్రకరణ ప్రకారం రాజ్యం క్రింద పేర్కొన్న చర్యలను అమలులో ఉంచాలి.
   1 . తగినంత ఉపాధి అవకాశాలు కల్పించడం
   2. అందరికి ఉపయోగపడునట్లు భౌతిక వనరులు, సంపదను పంపిణీ చేయడం.
   3. స్త్రీ, పురుషులకు సమాన వేతనం అందించడం.
   4. బాల కార్మికులకు రక్షణ కల్పించడం.
   5. జాతీయ సంపదను వికేంద్రీకరించడం.
   6. కార్మికుల ఆరోగ్యం, శక్తి దుర్వినియోగం కాకుండా చూడడం.
   7. బాల బాలికలు, యువకులు దోపిడికి గురికాకుండా చూడడం.
3. 41వ ప్రకరణ ప్రకారం నిరుద్యోగం ముసలితనం, అంగవైకల్యం వంటి ప్రమాదాల బారిన పడిన వారికి పని హక్కు, విద్య, ప్రభుత్వ సహాయం అందించాలి.
4. 42వ ప్రకరణ ప్రకారం కార్మికులకు న్యాయబద్ధమైన పనిని కల్పించడం, స్త్రీలకు ప్రసూతి వైద్య సౌకర్యాలను కల్పించడం.

3. 41వ ప్రకరణ ప్రకారం నిరుద్యోగం ముసలితనం, అంగవైకల్యం వంటి ప్రమాదాల బారిన పడిన వారికి పని హక్కు, విద్య, ప్రభుత్వ సహాయం అందించాలి.
4. 42వ ప్రకరణ ప్రకారం కార్మికులకు న్యాయబద్ధమైన పనిని కల్పించడం, స్త్రీలకు ప్రసూతి వైద్య సౌకర్యాలను కల్పించడం.

***<u>2. ఉదారవాద సూత్రాలు</u>***

రాజ్యాంగంలోని 44, 45, 48, 49,50, 51 ప్రకరణలలో ఉదారవాద సూత్రాలను పేర్కొన్నారు.

1. దేశంలో నివసించే పౌరులందరికి ఒకే విధమైన ఉమ్మడి పౌరసత్వాన్ని రాజ్యం రూపొందించాలి.
2. 14 సం॥లలోపు పిల్లలందరికి నిర్భంద విధ్యను అందించాలి.
3. వ్యవసాయం, పశుపోషణ ఆధునిక శాస్త్రీయ పద్ధతులలో నిర్వహించుటకు కృషి చేయాలి.
4. జాతీయ ప్రాధాన్యత ఉన్న చారిత్రిక చిహ్నాలు, ప్రదేశాలు, వస్తువులను రాజ్యం రక్షించాలి.
5. పర్యావరణాన్ని పరిరక్షించాలి. అడవులు, వన్యప్రాణులను కాపాడాలి.
6. 50వ ప్రకరణ ప్రకారం కార్యనిర్వహకశాఖ నుంచి న్యాయశాఖను వేరుపరచాలి.
7. అంతర్జాతీయ శాంతిని, న్యాయాన్ని కాపాడాలి. అంతర్జాతీయ వివాదాలను శాంతయుతంగా పరిష్కరించుకోవాలి.

***3. గాంధేయ వాద సూత్రాలు***

భారతదేశంలో ఆదర్శ పాలనను అందించడానికి గాంధేయవాద సూత్రాలు దోహదపడతాయి. వీటిని రాజ్యాంగంలోని 40,43, 46, 47 ప్రకరణలో ప్రస్తావించారు.

1. 40వ ప్రకరణ ప్రకారం పంచాయితీ రాజ్ సంస్థలను ఏర్పాటు చేయాలి.
2. గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తిగత మరియు సహకార ప్రాతిపదికపై కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయాలి.
3. షెడ్యూల్ కులాల తరగతులు, బలహీన వర్గాల ప్రజల ప్రగతికి రాజ్యం ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
4. ఆరోగ్యానికి హాని కలిగించే మత్తుపానీయాలు, మాదక ద్రవ్యాలను నిషేదించాలి.

**అదనపు సూత్రాలు**

1976లో జరిగిన 42వ రాజ్యాంగ సవరణ చట్టం 1978లో జరిగిన 44వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా అదనపు సూత్రాలను రాజ్యాంగంలో చేర్చినారు.

1. పిల్లల ఆరోగ్యం, ప్రగతికి తగిన అవకాశాలు కల్పించడం
2. పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడం
3. కార్మాగార నిర్వహణలో కార్మికులకు భాగాస్వామ్యం కల్పించడం.
4. పర్యావరణం, అడవులు, వన్యమృగాల రక్షణకు కృషి చేయడం.

**2. భారత రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక విధులను వివరించండి?**

భారత రాజ్యాంగ లక్షణాలలో ప్రాథమిక విధులు ముఖ్యమైనవి, వీటిన పూర్వపు రష్యా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. స్వరణ్ సింగ్ కమిటీ సూచనల మేరకు 1976లో జరిగిన 42వ రాజ్యాంగ సరవణ చట్టం ద్వారా 10 ప్రాథమిక విధులను రాజ్యాంగంలో చేర్చినారు. 2002లో జరిగిన 86వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా మరొక విధిని రాజ్యాంగంలో చేర్చినారు. 5(A) ప్రకరణ ప్రకారం 11 ప్రాథమిక విధులను పౌరడు నిర్వర్తించాలి.

1. భారత రాజ్యాంగం పట్ల రాజ్యాంగ ఆదర్శాల పట్ల, జాతీయ పతాకం, జాతీయ గీతం పట్ల విధేయత చూపడం.
2. స్వతంత్ర సాధనకై జరిగిన జాతీయ ఉద్యమ ఆశయాలను గౌరవించి అనుసరించడం.
3. భారతదేశ సార్వభౌమత్వం సమగ్రత, ఐక్యతలను పరిరక్షించుకోవడం.
4. దేశాన్ని రక్షించుకోవడం అవసరమైనప్పుడు జాతీయ సేవలో పాల్గొనడం.
5. మతం, బాష, ప్రాంతీయ వర్గ సంబంధమైన అసమానతలను రూపుమాపి భారత ప్రజలలో సోదర భావం పెంపొందించడం, మహిళల గౌరవానికి విరుద్ధమైన పద్ధతులను విడనాడడం.
6. సుసంపన్నమైన వారసత్వాన్ని సంస్కృతిని రక్షించుకోవడం.
7. అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులలో కూడిన సహజ వాతావరణాన్ని రక్షించడం, ప్రాణకోటి పట్ల దయచూపడం.
8. శాస్త్రీయ వైఖరి, మానవతా వాదం కలిగి ఉండడం
9. ప్రభుత్వ ఆస్తులను రక్షించడం, హింసను విడనాడడం.
10. జాతీ ఉన్నత స్థాయిలో ఎదగడానికి వ్యక్తిగతంగా, సామూహికంగా సామాజిక కార్యకలాపాలలో పాల్గోనడం.
11. 6 నుంచి 14సం॥ల లోపు వయసు వున్న బాలబాలికలకు తగిన విద్యా సౌకర్యాలు కల్పించడం.

పైన పేర్కొన్న 10 ప్రాథమిక విధిలు 1977 జనవరి 3 నుంచి 11వ విధి 2002 నుంచి అమలులోనికి వచ్చినది.

**3. పౌరనికి గల ఆరు స్వాతంత్ర్యాలను వివరించండి? (9వ అధికరణము)**

భారత పౌరులకు గల ప్రాథమిక హక్కులలో స్వేచ్ఛ హక్కు ఒకటి. రాజ్యాంగంలోని 19వ ప్రకరణ పౌరులకు 7 స్వేచ్ఛలను ప్రసాదించినది. 1978లో జరిగిన 44వ సవరణ చట్టం ద్వారా 19(f) లో చేయబడిన ఆస్తి హక్కును తొలగించడం జరిగింది. ప్రస్తుతం పౌరులకు ఆరు స్వేచ్ఛలు అందుబాటులో కలవు.

ఎ) వాక్ స్వాతంత్ర్యం భావ ప్రకటన స్వాతంత్ర్యం.

బి) శాంతియుతంగా సమావేశాలు నిర్వహించుకొనే స్వేచ్ఛ.

సి) సంఘాలు, యూనియన్లు ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛ.

డి) దేశమంతటా స్వేచ్ఛగా సంచరించే స్వేచ్ఛ.

ఇ) దేశంలో ఎక్కడయిన నివసించడానికి స్థిరనివాసం ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛ.

యఫ్) ఆస్తిని సంపాదించడానికి, ఆర్జించుటకు దానధర్మాలు విక్రయాలు చేసుకొనే స్వేచ్ఛ.

జి) ఏ వృత్తి అయిన వ్యాపారమైన చేసుకొనే స్వేచ్ఛ.

**4. రాజ్యాంగ పరిహార హక్కును వివరించండి?**

ప్రాథమిక హక్కులలో రాజ్యాంగ పరిహార హక్కు ముఖ్యమైనది. రాజ్యాగంలోని 32వ ప్రకరణ ఈ హక్కును వివరిస్తుంది దీనిని ప్రాథమిక హక్కుల రక్షణ కవచంగా పేర్కొనవచ్చు. పౌరుల ప్రాథమిక హక్కులకు ప్రభుత్వంగాని , ఏ ఇతర సంస్థగాని భంగం కలిగించినచో ఈ హక్కు ద్వారా పౌరులు న్యాయస్థానాల రక్షణ పొందవచ్చు. రాజ్యాంగంలోని 32, 226 ప్రకరణల ప్రకారం సుప్రీం కోర్టు, హైకోర్టులు హక్కుల రక్షణ కోసం హెబియస్ కార్పస్ ప్రొహిబిషన్, సెర్షియరి, కోవారెంటో, మాండమస్ వంటి రిట్లను జారీచేస్తాయి. డాక్టర్ బి.ఆర్ అబేద్కర్ ఈ హక్కును భారత రాజ్యాంగ ఆత్మగా వర్ణించినాడు.

**5. ఆదేశ సూత్రాల లక్షణాలను వివరించండి?**

ఆదేశ సూత్రాలు క్రింది లక్షణాలను కలిగి ఉంటాయి.

1. ఆదేశ సూత్రాలు దేశ పాలనకు ప్రధాన సూత్రాలు.
2. ఇవి భారతదేశంలోని ప్రభుత్వాలకు ఇచ్చిన ఆదేశాలు
3. వ్యక్తి కంటే సమాజ అభివృద్ధి వీటి లక్ష్యం.
4. వీటిని ప్రభుత్వాలు ఆర్థిక వనరుల లభ్యత మేరకు అమలు చేస్తాయి.
5. ఇవి ప్రజల సమ్మతిని కలిగి ఉంటాయి.
6. ఈ సూత్రాలను అమలు చేయకపోతే న్యాయ స్థానాలకు పోవుటకు వీలులేదు.
7. భారతదేశంలో రాజకీయ ఆర్థిక సమానత్వం సాధించడం వీటి ఆశయం.
8. ఇవి సంవర్థక స్వభావాన్ని కలిగి ఉంటాయి.

**6. ఆదేశ సూత్రాల అమలును పరిశీలించండి?**

1950 నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ఆదేశ సూత్రాలను అమలు పరుస్తున్నవి. వీటిని క్రింద వివరించబడినది.

1. జమిందారీ జాగీర్దారి వ్యవస్థల రద్దు.
2. భూసంస్కరణల చట్టాల అమలు.
3. 14 వాణిజ్య బ్యాంకుల జాతీయకరణ.
4. ఖాదీ, గ్రామీణ పరిశ్రమ బోర్డు ఏర్పాటు.
5. గ్రామ పంచాయితీ వ్యవస్థల ఏర్పాటు.
6. ఎన్నికలలోను, విధ్యాసంస్థలోను, షెడ్యూల్ కులాలు, తెగల వారికి సీట్లు కేటాయించడం.
7. గోవులు, దూడలు, పాడిపశువుల వధను నిషేదించడం.
8. దేశ వ్యాప్తంగా వైద్య ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు.
9. వృద్ధాప్య భృతిని కల్పించడం.
10. కనీస జీత భత్యాలను కల్పించడం
11. వన్యమృగాల సంరక్షణ చట్టాలు.

**7. ఆదేశ సూత్రాల ప్రాముఖ్యతను వివరించండి?**

భారత రాజ్యాంగ లక్షణాలలో ఆదేశ సూత్రాలు ముఖ్యమైనవి. ఈ సూత్రాలను అమలు పరుచు అధికారన్ని రాజ్యాంగం ప్రభుత్వాలకు అప్పగించినది Dr B.R. అబేద్కర్ ఈ సూత్రాలను రాజ్యాంగ లక్షణంగా వర్ణించాడు. అధికారానికి వచ్చే ఏ పార్టీ అయిన ఈ సూత్రాలను అమలు చేయవచ్చు. ఇవి శాసనశాఖకు, కార్యనిర్వాహక శాఖకు మార్గదర్శకాలుగా తోడ్పడతాయి అయితే ప్రభుత్వం తన వద్ద ఉన్న ఆర్థిక వనరుల లభ్యత మేరకు వాటిని అమలు చేయవలసి ఉంటుంది.

**8. ప్రాథమిక విధుల ప్రాముఖ్యతను వివరించండి?**

భారత ప్రజలలో బాధ్యతలను కల్పించుటకు రూపొందినవే ప్రాథమిక విధులు క్రింది అంశాల ఆధారంగా ప్రాథమిక విధులు ముఖ్యమైనవి.

1. ప్రాథమిక విధులు రాజ్యాంగ ఆశయాలు, రాజ్యాంగచట్టం, ప్రభుత్వంను గౌరవించడం అనే అంశాలకు సంబంధించినది.
2. ఇవి జాతి వ్యతిరేకం, సంఘ వ్యతిరేకం వంటి చర్యలకు విరుద్ధమైనవి.
3. ఇవి పౌరులలో క్రమశిక్షణ, జవాబుదారితనం పెంచుటకు దోహదపడుతాయి.
4. రాజ్యాంగ గొప్పదనాన్ని చాటుటకు న్యాయస్థానాలకు ప్రాథమిక విధులు సహాయపడుతున్నాయి.

**9. ప్రాథమిక హక్కులకు మరియు ఆదేశ సూత్రాలకు మధ్య గల తేడాలను వివరించండి?**

| ప్రాథమిక హక్కులు | ఆదేశ సూత్రాలు |
|---|---|
| 1) ప్రాథమిక హక్కులను అమెరికా రాజ్యాంగం నుంచి గ్రహించారు. | 1) ఆదేశ సూత్రాలను ఐర్లాండు రాజ్యాంగం నుంచి గ్రహించారు. |
| 2) ప్రాథమిక హక్కులు రాజ్యాంగంలోని 3వ భాగంలో 12 నుంచి 35 వరకు గల ప్రకరణలో పేర్కొన్నారు. | 2) ఆదేశ సూత్రాలను రాజ్యాంగంలోని 4వ భాగంలో 36 నుంచి 51 వరకు గల ప్రకరణలో పేర్కొన్నారు. |
| 3) ప్రాథమిక హక్కులు చట్టబద్ధమైనవి. | 3) ఆదేశ సూత్రాలు సామాజికమైనవి. |
| 4) ప్రాథమిక హక్కులకు రాజ్యాంగం హామీ ఇస్తుంది. | 4) ఆదేశ సూత్రాలకు రాజ్యాంగం హామీ ఇవ్వదు. |
| 5) ప్రాథమిక హక్కులు ఆజ్ఞాపూర్వకమైనవి. | 5) ఆదేశ సూత్రాలు ఆజ్ఞాపూర్వకమైనవి కాదు. |
| 6) ప్రత్యేక చట్టం లేకుండానే ప్రాథమిక హక్కులను అమలు పరచవచ్చు. | 6) కొన్ని ప్రత్యేక చట్టాల ద్వారానే ఆదేశ సూత్రాలను అమలు చేయాలి. |
| 7) ప్రాథమిక హక్కులు పౌరులకు ఉద్దేశించినవి. | 7) ఆదేశ సూత్రాలు మొత్తం సమాజానికి ఉద్దేశించినవి |
| 8) ప్రాథమిక హక్కులు సంరక్షక స్వభావాన్ని కలిగి ఉంటాయి ఇవి రాజ్య పరిధిని పరిమితం చేస్తాయి | 8) ఆదేశ సూత్రాలు సంవర్ధకమైనవి ఇవి రాజ్య పరిధిని విశాలం చేస్తాయి |
| 9) ప్రాథమిక హక్కులు రాజకీయ ప్రజాస్వామ్యాన్ని రూపొందిస్తాయి | 9) ఆదేశ సూత్రాలు సాంఘీక ఆర్థిక ప్రజాస్వామ్య సాధనకు తోడ్పడతాయి. |

**10. ప్రాథమిక హక్కుల రకాలను వివరించండి?**

భారత రాజ్యాంగం IIIవ భాగంలో 12 నుంచి 35 వరకు గల ప్రకరణలలో ప్రాథమిక హక్కులను పొందుపరచినారు, వీటిని అమెరికా రాజ్యాంగం నుంచి స్వకరించడం జరిగింది. అవి

1. సమానత్వపు హక్కు
2. స్వేచ్ఛ హక్కు
3. పీడనను నిరోదించే హక్కు
4. మత స్వాతంత్ర్యపు హక్కు
5. విద్యాసాంస్కృతిక హక్కు
6. ఆస్తి హక్కు
7. రాజ్యాంగ పరిహార హక్కు

పైన పేర్కొనబడిన హక్కులలో ఆస్తిహక్కు 1978లో జరిగిన 44 వ రాజ్యాంగ సవరణ ద్వారా రద్దు చేసి చట్టబద్ధ హక్కుగా మార్చినారు. ప్రస్తుతం పౌరులకు 6 ప్రాథమిక హక్కులు మాత్రమే ఉన్నాయి.

**1. సమానత్వపు హక్కు:-** ప్రాథమిక హక్కులలో సమానత్వపు హక్కు మొదటిది 14 నుంచి 18 ప్రకరణలలో సమానత్వపు హక్కును వివరించారు 14వ ప్రకరణ ప్రకారం భారతదేశంలో నివసించే ప్రజలందరికి చట్టం ముందు సమానత్వాన్ని అలాగే చట్టం ద్వారా సమానమైన రక్షణ కల్పించినది. 15వ అధికరణం ప్రకారం పౌరుల మధ్య కులం, తెగ, లింగం, జన్మస్థల సంబంధమైన తేడాలను పాటించరాదని ప్రకటించినది. 16వ ప్రకరణ ప్రకారం పౌరలందరికి ఉద్యోగ విషయాలలో సమాన అవకాశాలు కల్పించినది. 17వ ప్రకరణ అంటరానితనం పాటించడం నేరంగా పేర్కొనింది. 18వ ప్రకరణ ప్రకారం పౌరులు సైనిక, విద్య సంబంధ బిరుదులు తప్ప ఇతర బిరుదులు స్వీకరించరాదు. భారత రాష్ట్రపతి అనుమతి లేకుండా విదేశీయులు ప్రకటించిన బిరుదులు స్వీకరించరాదు.

**2. స్వేచ్ఛ హక్కు(19 నుంచి 22 ప్రకరణలు):-** భారత రాజ్యాంగంలోని 19వ అధికరణం భారత పౌరులకు 7 రకాల స్వేచ్ఛలను ప్రసాదించినది. అవి.

1. వాక్ భావప్రకటన స్వేచ్ఛ
2. శాంతియుతంగా సమావేశాలు ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛ
3. సంఘాలు, యూనియన్లు ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛ
4. దేశమంతటా స్వేచ్ఛగా సంచరించే స్వేచ్ఛ
5. దేశంలో ఎక్కడయిన స్థిరనివాసం ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛ
6. ఏ వృత్తిని అయినా, వ్యాపారం అయినా చేసుకొనే స్వేచ్ఛ

20వ ప్రకరణ ప్రకారం తప్పు చేయనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించకూడదు, అలాగే ఏ ఒక్క వ్యక్తిని ఒక నేరానికి ఒకసారి కంటే ఎక్కువసార్లు శిక్షించరాదు. 21వ ప్రకరణ ప్రకారం వ్యక్తి జీవితానికి స్వేచ్ఛకు భంగం కలిగించేటట్లు ప్రవర్తించ కూడదని తెలియజేస్తుంది. క్రింది పేర్కొన్న హక్కులు 21వ ప్రకరణలో ఉంటాయి.

1. గౌరవ ప్రదంగా జీవించే హక్కు
2. ఆరోగ్యాన్ని కాపాడుకునే హక్కు
3. ఉచిత న్యాయసలహా పొందే హక్కు
4. సమాచార హక్కు

22వ ప్రకరణ ప్రకారం ఏ ఒక్క వ్యక్తిని కారణం లేకుండా నిర్బంధించకూడదు అందుకు గల కారణాలు తెలుయజేస్తూ న్యాయ సహయం పొందుటకు వీలు కల్పించాలి.

**3. పీడనను నిరోదించే హక్కు:-** వ్యక్తుల ఆత్మగౌరవాన్ని రక్షించుటకు భారత రాజ్యాంగం ఈ హక్కును ప్రసాదించినది. మనుషుల క్రయ, విక్రయాలు జరగడం బలవంతంగా వెట్టిచాకిరి పనులు చేయించుకోవడం వంటివి నిషేదించినారు. 24వ ప్రకరణ ప్రకారం 14సం॥లోపు పిల్లలను కర్మాగారాలు, గనులు వంటి ప్రమాదకర పనులలో నియమించకూడదు.

**4. మత స్వాతంత్రపు హక్కు:-** భారతదేశాన్ని లౌకిక రాజ్యంగా తీర్చిదిద్దుటకు ఈ హక్కు ప్రసాదించినారు. 25వ ప్రకరణ ప్రకారం ప్రతి వ్యక్తి తనకు ఇష్టమైన మతాన్ని ఆచరించుటకు, ప్రచారం చేసుకొనుటకు హక్కు ఉంది. 26వ ప్రకరణ ప్రకారం మతపరమైన సంస్థలను ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంది మతం ఆధారంగా ఏ వ్యక్తి పైన పన్ను విధించడానికి వసూలు చేయడానికి వీలులేదు. రాజ్యం నుంచి ఆర్థిక సహాయాన్ని పొందే విధ్యా సంస్థలలో మతపరమైన భోదనలను నిషేదించారు

**5. సాంస్కృతిక విధ్యా హక్కు:-** భారత పౌరులకు సాంస్కృతిక విద్యాపరమైన అవకాశాలను ఈ హక్కు ద్వారా రాజ్యాంగం ప్రసాదించినది. 29వ ప్రకరణ ప్రకారం ప్రతి పౌరుడు సొంత భాష, సంస్కృతులను రక్షించికోవచ్చును. 30వ ప్రకరణ ప్రకారం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందే విధ్యాసంస్థలలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష పరమైన అంశాల ఆధారంగా ప్రవేశాలు నిరాకరించరాదు.

**6. ఆస్తి హక్కు:-** భారత రాజ్యాంగం 19 (f) అధికరణ ప్రకారం పౌరులు తమకు చట్టం పరిధిలో ఆస్తి సంపాదించడానికి, కలిగి ఉండటానికి, క్రయ విక్రయాలు జరపడానికి సంపూర్ణ సేచ్ఛ ఉంది. 31వ ప్రకరణ ప్రకారం వ్యక్తుల ఆస్తులకు రాజ్యంతో సహా ఎవరు భంగం కలిగించకూడదు అయితే 1978లో జరిగిన 44వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుండి తొలగించి చట్టబద్ధ హక్కుగా మార్చినారు.

**7. రాజ్యాగ పరిహార హక్కు:-** ప్రాథమిక హక్కులలో రాజ్యాంగ పరిహార హక్కులు ముఖ్యమైనది. రాజ్యాంగంలోని 32వ ప్రకరణ ఈ హక్కు గురించి తెలియజేస్తుంది. ఈ హక్కును ప్రాథమిక హక్కు రక్షణగా పేర్కొనవచ్చు. ప్రాథమిక హక్కులకు ప్రభుత్వంగాని, ఇతరులుగాని భంగం కలిగిస్తే పౌరులు న్యాయస్థానాల ద్వారా రక్షణ పొందవచ్చు. రాజ్యాంగంలోనిన 32, 226 ప్రకరణల ప్రకారం సుప్రీంకోర్టు, హైకోర్టులు ఈ హక్కుల రక్షణ కొరకు రిట్లను జారీ చేస్తాయి. డాక్టర్ బి.ఆర్ అబేద్కర్ ఈ హక్కులను భారత రాజ్యాంగానికి ఆత్మవంటిదని వర్ణించాడు.

# 3. కేంద్ర కార్యనిర్వాహక శాఖ

**1. భారత రాష్ట్రపతి అధికారలను వివరించండి?**

రాజ్యాంగంలోని 52వ ప్రకరణ ప్రకారం రాష్ట్రపతి పదవి ఏర్పాటు చేసారు. రాష్ట్రపతి రాజ్యాంగద్ద అధిపతి. ఈయన భారతదేశ ప్రథమ పౌరుడు ఈయన తన అధికారాలను స్వయంగా కాని లేదా తన అధికారుల ద్వారా కాని చెలాయిస్తారు. రాష్ట్రపతి అధికారాలను రెండు రకాలుగా విభజించవచ్చు.

1. సాదారణ అధికారాలు    2. అత్యవసర అధికారాలు

**1. సాదారణ అధికారాలు:-** రాష్ట్రపతి నామమాత్రపు కార్యనిర్వాహణ అధికారి. ప్రధాన మంత్రి, మంత్రి మండలి సలహా మేరకు ఈయన తన అధికారాలు చెలాయిస్తాడు. అవి

**1. కార్యనిర్వాహక అధికారాలు:-** 53వ ప్రకరణ ప్రకారం రాష్ట్రపతి కార్యానిర్వాహక అధికారాలు కలిగి ఉంటాడు. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి క్రింద పేర్కొన్న అధికారులను నియమిస్తాడు.

1. భారత ప్రధాన మంత్రి
2. కేంద్రమండలి సభ్యులు
3. భారత అటార్ని జనరల్
4. భారత కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
5. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు
6. రాష్ట్రాల గవర్నర్లు
7. కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు
8. ప్రధాన ఎన్నికల కమీషనర్లు
9. UPSC చైర్మన్ సభ్యులు
10. ఆర్థిక సంఘం చైర్మన్ సభ్యులు
11. SC కమీషన్ చైర్మన్ సభ్యులు
12. ST కమీషన్ చైర్మన్ సభ్యులు
13. వెకబడిన కులాల సంఘం చైర్మన్ సభ్యులు
14. అల్పసంఖ్యాక వర్గాల చైర్మన్ సభ్యులు మొ॥

**2. శాసన అధికారాలు:-** రాష్ట్రపతి పార్లమెంట్‌లో ఒక భాగం ఆయన పార్లమెంట్‌ను సమావేశపరుచుటకు, వాయిదా వేయుటకు, లోక్‌సభను రద్దు చేయుటకు అధికారం కలిగి ఉంటాడు.

1. పార్లమెంట్ సమావేశాలను ప్రారంభిస్తాడు
2. లోక్‌సభకు ఇద్దరిని, రాజ్యసభకు 12 మంది సభ్యులను నియమిస్తాడు
3. ఏదైన బిల్లు విషయంలో రెండు సభల మధ్య ప్రతిష్టంబన ఏర్పడితే ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తాడు
4. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడు ఆర్డినెన్స్ చేస్తాడు
5. పార్లమెంట్ ఆమోదించిన బిల్లులను ఆమోదిస్తాడు లేదా పున:పరిశీలనకు తిప్పి పంపుతాడు
6. ఆర్థిక బిల్లులను నూతన రాష్ట్రాల ఏర్పాటు వంటి బిల్లు రాష్ట్రపతి అనుమతితో పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలి
7. UPSC ఆర్థిక సంఘం సమర్పించిన నివేదికలను పార్లమెంట్‌లో ప్రవేశ పెడతాడు.

**3. ఆర్థిక అధికారాలు:-** ఆర్థిక బిల్లులను కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను రాష్ట్రపతి ముందు అనుమతితో పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలి అనుకోని ఉపద్రవాలు సంబవించినప్పుడు అగంతుక నిధి నుంచి అత్యవసర ఖర్చులను మంజూరు చేస్తాడు. ఆదాయ పన్నులలో రాష్ట్రాల వాటాను నిర్ణయిస్తాడు. ఆర్థిక సంఘం, C&AG నివేదికను పార్లమెంట్‌లో ప్రవేశ పెడతాడు.

**4. న్యాయ అధికారాలు:-** రాష్ట్రపతి క్రింద న్యాయ అధికారాలు కలిగి ఉంటాడు

1. సుప్రీం కోర్టు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను, ఇతర న్యాయమూర్తులను నియమిస్తాడు
2. చట్టపరమైన విషయంలో సుప్రీంకోర్టు సలహా కోరుతాడు
3. న్యాయస్థానాలు విధించిన శిక్షల విషయంలో క్షమాభిక్ష, నిలుపుదల వాయిదా, శిక్ష తగ్గించడం, మార్చడం వంటి అధికారాలు కలిగి ఉంటాడు.
4. మరణశిక్ష విషయంలో క్షమాభిక్ష ప్రసాదించే అధికారం రాష్ట్రపతికి మాత్రమే ఉంది.

**5. సైనిక అధికారాలు:-** భారత రాష్ట్రపతి భారత సైనిక దళాల సర్వసైన్యాధిపతి ఆయన పదాతి మిలట్రీ, నావిక, వాయు సేనాధిపతులను నియమిస్తాడు. యుద్ధం ప్రకటించడం శాంతి ఒడంబడికలు చేసుకోవడం వంటి అధికారాలు కలిగి ఉంటాడు.

**6. దౌత్య అధికారాలు:-** విదేశాలలో భారత రాయబారులను, ఇరత దౌత్య సిబ్బందిని రాష్ట్రపతి నియమిస్తాడు, భారతదేశంలో నియమించబడిన విదేశీ రాయబారుల నియమాక పత్రాలను స్వీకరిస్తాడు. అంతర్జాతీయ నివేదికలపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తాడు. అంతర్జాతీయ ఒప్పందాలు, ఒడంబడికలు రాష్ట్రపతి పేరు మీదనే జరుగుతాయి.

**2. భారత రాష్ట్రపతి అత్యవసర అధికారాలు ఏవి?**

భారత రాష్ట్రపతి రాజ్యాధినేత రాజ్యాంగం ప్రకారం ఆయన నామమాత్రపు కార్యనిర్వాహణ అధికారి దేశ పరిపాలన ఆయన పేరున జరుగుతుంది. రాజ్యాంగం 3 రకాల అత్యవసర అధికారాలను రాష్ట్రపతికి కల్పించినది.

1. జాతీయ అత్యవసర పరిస్థితి
2. రాజ్యాంగ అత్యవసర పరిస్థితి లేదా రాష్ట్రపతి పాలన
3. ఆర్థిక అత్యవసర పరిస్థితి

**1. జాతీయ అత్యవసర పరిస్థితి 352 ప్రకరణ:-** యుద్ధం, విదేశీ దండయాత్రలు, తిరుగుబాట్లు వంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు 352 ప్రకరణ ప్రకారం రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని విధిస్తాడు. ప్రధాన మంత్రి, మంత్రిమండలి రాత పూర్వక సలహా మేరకు రాష్ట్రపతి ఈ అధికారాన్ని చెలాయిస్తాడు. జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటనను పార్లమెంట్ 2/3 వంతు సభ్యుల మద్దతుతో నెల రోజుల లోపు ఆమోదించాలి. ఈ పరిస్థితులలో అన్ని అధికారాలు కేంద్రం చలాయిస్తుంది మన దేశంలో ఇప్పటి వరకు 4 సార్లు అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

1. చైనా దురక్రమణ 1962
2. భారత్ పాకిస్తాన్ యుద్ధం 1965
3. బాంగ్లాదేశ్ విమోచన సందర్భంగా భారత్ పాకిస్తాన్ యుద్ధం 1971
4. పార్లమెంట్‌ను స్తంబింపజేయాలనే ప్రతిపక్షాల పిలుపు మేరకు 1975

మొదటి మూడు బాహ్యాపరమైన అత్యవసర పరిస్థితికి, చివరిది అంతర్గత అత్యవసర పరిస్థితికి సంబంధించినది.

**2. రాజ్యాంగపరమైన అత్యవసర పరిస్థితి లేదా రాష్ట్రపతి పాలన 356 ప్రకరణ:-** భారత రాజ్యాంగంలోని 356 ప్రకరణ ప్రకారం రాష్ట్రపతి రాజ్యాంగ పరమైన అత్యవసర పరిస్థితిని విధిస్తాడు. ఒక రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని రాష్ట్రపతి ప్రకటిస్తాడు దీనిని రాష్ట్రపతి పాలన అంటారు. ఈ సమయంలో రాష్ట్రానికి సంబంధించిన అన్ని వధులు రాష్ట్రపతి స్వయంగా కాని లేదా గవర్నర్ ద్వారా గాని చెలాయించవచ్చు. రాష్ట్రపతి పాలన ప్రకటనను పార్లమెంట్ 2 నెలలలోపు ఆమోదించాలి ఈ రకమైన అత్యవసర పరిస్థితి అన్ని రాష్ట్రాలలో 124 సార్లకు పైగా విధించడం జరిగింది.

**3. ఆర్థిక అత్యవసర పరిస్థితి 360 ప్రకరణ:-** భారతదేశ మొత్తానికి లేదా ఎదో ఒక ప్రాంతానిక ఆర్థిక పరపతికి ముప్పు వాటిల్లినదని రాష్ట్రపతి భావిస్తే 360 ప్రకరణ ప్రకారం ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తాడు. ఈ ప్రకటనను పార్లమెంట్ 2 నెలలలోపు ఆమోదించాలి. ఈ పరిస్థితిలో రాష్ట్రపతి ప్రభుత్వ సిబ్బంది, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలను తగ్గించవచ్చు భారతదేశంలో ఇప్పటివరకు ఆర్థిక అత్యవసర పరిస్థితిని విధించలేదు.

**3. భారత ప్రధానమంత్రి అధికారాలను వివరించండి?**

భారత ప్రధానమంత్రి కేంద్ర ప్రభుత్వంలో ముఖ్య కార్యనిర్వాహణ అధికారి. ఈయన ప్రభుత్వ అధినేత రాజ్యాంగంలోని 74(1) ప్రకరణ ప్రకారం రాష్ట్రపతికి సహాయపడుటకు ప్రధానమంత్రి, మంత్రిమండలి ఉంటుందని పేర్కొంటుంది. 75(1) ప్రకరణ భారత ప్రధాని నియామకం గురించి వివరిస్తుంది.

ప్రధానమంత్ర అధికారాలు

భారత ప్రధాని క్రింది పేర్కొన్న అధికారాలను చెలాయిస్తాడు.

**1. కేంద్ర కేబినెట్ నాయకుడు:-** ప్రధానమంత్రి కేంద్ర కేబినెట్ నాయకుడు. తన పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులలో కొంతమందిని మంత్రులుగా నియమించుకుంటాడు. మంత్రులకు శాఖలను కేటాయించడం, మంత్రివర్గంలో మార్పులు చేయడంలో పూర్తి అధికారం కలిగి ఉంటాడు. మంత్రులు వ్యక్తిగతంగా, సమిష్టగా ప్రధానమంత్రికి విధేయులుగా ఉంటారు. కేబినెట్ సమావేశాలకు ప్రధాని అధ్యక్షత వహిస్తాడు సమావేశపు అజెండాను నిర్ణయిస్తాడు.

**2. కేంద్ర ప్రభుత్వ నాయకుడు:-** ప్రధానమంత్రి కేంద్ర ప్రభుత్వ నాయకుడిగా వ్యవహరిస్తాడు. కేంద్ర ప్రభుత్వ పనితీరును ప్రభావితం చేస్తాడు కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలపై పూర్తి పట్టు సాధిస్తాడు. కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు, మంత్రులు ప్రధానమంత్రి అభిప్రాయాలకు అనుగుణంగా నడుచుకుంటారు.

**3. పార్లమెంటు నాయకుడు:-** ప్రధానమంత్రి పార్లమెంటు నాయకుడిగా వ్యవహరిస్తాడు ఉభయ సభలు సాఫిగా నడిచేటట్లు తగిన సహకారాన్ని అందిస్తాడు కేబినెట్ నిర్ణయాలను పార్లమెంట్‌కు తెలియజేస్తాడు. దేశీయ, అంతర్జాతీయ విషయాలను ప్రభుత్వ విధానాలను దేశంలోని సమస్యలను చట్ట సభలలో తెలియజేస్తాడు.

**4. రాష్ట్రపతి - మంత్రిమండలి మధ్య వారధి:-** ప్రధానమంత్రి మంత్రిమండలికి రాష్ట్రపతి మధ్య వారధిగా వ్యవహరిస్తాడు మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రపతికి తెలియజేస్తాడు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని రాష్ట్రపతికి ప్రధాని అందచేయాల్సి ఉంటుంది ప్రధాని ఆమోదం లేనిదే మంత్రులు రాష్ట్రపతిని కలవలేరు.

**5. మెజార్టీ పార్టీ నాయకుడు:-** ప్రధానమంత్రి మెజార్టీ పార్టీ నాయకుడుగా వ్యవహరిస్తాడు తన పార్టీ సమావేశాలలొ పాల్గొని వారికి వివిధ అంశాలపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తాడు ఆయన పార్టీకి, ప్రభుత్వానికి వారధిగా వుంటాడు.

**6. జాతి నాయకుడు:-** ప్రధానమంత్రి జాతి నాయకుడిగా వ్యవహరిస్తాడు ఆయన అభిప్రాయాలను జాతి అభిప్రాయాలుగా భావించడం జరుగుతుంది. పార్లమెంటు లోపల బయట ఆయన చేసే ప్రకటనలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది.

**7. విదేశాంగ విధాన రూపకర్త:-** ప్రధానమంత్రి భారతదేశ విదేశాంగ విధానాన్ని రూపొందించడంలోను, ఇతర దేశాలతో సంబంధాలను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాడు. దేశ గౌరవ ప్రతిష్టలను నిలబెట్టడంలో ముఖ్య బాధ్యత వహిస్తాడు ముఖ్యమైన అంతర్జాతీయ వేదికలపై దేశానికి ప్రాతినధ్యం వహిస్తాడు.

**8. నీతి ఆయోగ్ అధ్యక్షుడు:-** ప్రధానమంత్రి నీతి ఆయోగ్ అధ్యక్షుడు నీతి ఆయోగ్ అనగా విధాన కమిటీ అని అర్థం ప్రణాళిక సంఘం స్థానంలో జనవరి 1 2015న దీనిని ఏర్పాటు చేసినారు. దేశ ఆర్థిక ప్రణాళికలలో రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం దీనిలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు సభ్యులుగా ఉంటారు.

**4. భారత ఉపరాష్ట్రపతి అధికారాలను వివరించండి?**

భారత రాజ్యాంగంలోని 63 నుంచి 71 వరకు గల ప్రకరణలు ఉపరాష్ట్రపతి గురించి తెలియజేస్తుంది. ఉపరాష్ట్రపతి రెండు రకాల అధికారాలను చెలాయిస్తాడు

1. రాజ్యసభకు పదవిరీత్యా అధ్యక్షుడు 2. రాష్ట్రపతిగా వ్యవహరించడం

**1. రాజ్యసభకు పదవిరీత్యా అధ్యక్షుడు:-** ఉపరాష్ట్రపతి రాజ్యసభకు పదవిరీత్యా అధ్యక్షుడు ఈయన రాజ్యసభ సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు. సమావేశాలకు హుందాగా నిర్వహిస్తాడు వివిధ బిల్లులపై తన అభిప్రాయాలను సభ్యులు వెల్లడించుటకు అనుమతి ఇస్తాడు. వివిధ బిల్లులపై ఓటింగ్ జరిపి ఫలితాలను వెల్లడిస్తాడు సభ అమోదించిన బిల్లుపై సంతకం చేసి లోక్‌సభకు పంపిస్తాడు లోక్‌సభ స్పీకర్‌తో సమానమైన అధికారాలను చెలాయిస్తాడు.

**2. రాష్ట్రపతిగా వ్యవహరించడం:-** రాష్ట్రపతి అనారోగ్యం వలన గాని, తొలగించడం, రాజీనామా, మరణం వలన రాష్ట్రపతి పదవిలో ఖాళీ ఏర్పడితే ఉపరాష్ట్రపతి తాత్కాలికంగా రాష్ట్రపతిగా వ్యవహరిస్తాడు. ఆ సమయంలో రాష్ట్రపతికి కల్పించబడే అన్ని సదుపాయాలు ఉపరాష్ట్రపతికి లభిస్తాయి.

**5. కేంద్ర మంత్రి మండలి నిర్మాణం అధికారాలు వివరించండి?**

కేంద్ర మంత్రి మండలి పరిపాలనలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రధానమంత్రి సలహాపై రాష్ట్రపతి మంత్రులను నియమిస్తాడు రాజ్యాంగంలోని 74, 75 ప్రకరణలు మంత్రిమండలి నిర్మాణం, అధికారాలను వివరిస్తుంది. కేంద్ర మంత్రి మండలిలో వ్యక్తిగతంగా, సమిష్టిగా లోక్‌సభకు బాధ్యత వహిస్తుంది. కేంద్ర మంత్రి మండలిలో 3 రకాల మంత్రులు ఉంటారు

1. కేబినెట్ మంత్రులు 2. స్టేట్ మంత్రులు 3. డిప్యూటి మంత్రులు

**1. కెబినెట్ మంత్రులు:-** కేంద్ర ప్రభుత్వంలో హోం, ఆర్థిక, రక్షణ, పౌరవిమానయానం, గనులు వంటి ముఖ్యమైన శాఖలకు కేబినెట్ మంత్రులు అధిపతులు వీరు కేబినెట్ సమావేశాలలో కీలకపాత్ర పోషిస్తారు. జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలలో నిర్ణయం తీసుకోవడంలో ప్రధానమంత్రికి సహాయకులుగా ఉంటారు.

**2. స్టేట్ మంత్రులు:-** కేంద్ర ప్రభుత్వంలో స్వతంత్ర హోదా కలిగిన స్టేట్ మంత్రులు ప్రధానమంత్రికి బాధ్యత వహిస్తారు. కొన్ని ముఖ్యమైన శాఖలను వీరు నిర్వహిస్తారు వీరు తమ శాఖలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటారు.

**3. డిప్యూటి మంత్రులు:-** స్వతంత్ర హోదా లేని మంత్రులను డిప్యూటి మంత్రులు అంటారు వీరు కేబినెట్ మంత్రులకు సహాయంగా ఉంటారు. వీరికి స్వతంత్ర నిర్ణయాలు తీసుకొనే అధికారం ఉండదు.

***<u>అధికారాలు</u>***

1. దేశానికి సంబంధించిన విధానాలను ప్రభుత్వ విధానాలను కేంద్ర కేబినెట్ రూపొందిస్తుంది.
2. రాష్ట్రపతికి విధి నిర్వహణలో సలహాలు ఇస్తుంది
3. పార్లమెంట్ సమావేశాలు జరగని సమయంలో రాష్ట్రపతి ద్వారా ఆర్డినెన్స్‌లను జారీ చేస్తుంది.
4. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను రూపొందించి పార్లమెంట్‌లో ప్రవేశ పెడుతుంది.
5. భూకంపం, వరదలు, తుఫానులు మొదలైన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తగిన చర్యలు తీసుకుంటుంది.
6. పార్లమెంట్‌లో బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదం పొందడానికి కృషి చేస్తుంది.

**6. రాష్ట్రపతి మహాభియోగ తీర్మానం లేదా ప్రక్రియ గురించి రాయండి?**

రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తించినప్పుడు రాష్ట్రపతిని మహాభియోగ ప్రక్రియ ద్వారా తొలగించవచ్చును ఇది పార్లమెంటు అనుసరించే న్యాయ ప్రక్రియ ఇందులో 4 దశలు ఉంటాయి.

**1. మొదటిదశ:-** రాష్ట్రపతిని పదవి నుండి తొలగించమని కోరుతూ 1/4వ వంతు మంది సభ్యులు తమ సంతకాలతో 14 రోజుల లోపల లోక్‌సభకు సమర్పించాలి. ఈ తీర్మానాన్ని లోక్‌సభలో 2/3వ వంతు సభ్యులు ఆమోదించాలి.

**2. రెండవ దశ:-** మొదటి సభ ఆమోదించిన తీర్మానాన్ని రెండవ సభకు పంపడం జరుగుతుంది.

**3. మూడవ దశ:-** ఈ దశలో ఈ తీర్మానాన్ని రెండవ సభ స్వయంగా కాని లేదా దర్యాప్తు సంఘాన్ని ఏర్పాటు చేయడం ద్వారా విచారిస్తుంది.

**4. నాల్గవ దశ:-** రాష్ట్రపతి పై వచ్చిన ఆరోపణలు వాస్తవమని తెలిస్తే రెండవ సభలో 2/3వ వంతు సభ్యులు ఆమోదిస్తే రాష్ట్రపతి పదవి నుంచి తొలగించబడతాడు.

**7. భారత రాష్ట్రపతి ఏవిధంగా ఎన్నిక అవుతాడు?**

భారత రాష్ట్రపతి పరోక్ష పద్ధతిలో రహస్య బ్యాలెట్ విధానంలో ఎన్నికల గణం ద్వారా ఎన్నిక అవుతాడు. ఈ ఎన్నికల గణంలో పార్లమెంటు ఉభయ సభలకు ఎన్నికైన సభ్యులు (MP) రాష్ట్ర విధాన సభలకు ఎన్నికైన సభ్యులు ( MLA) ఉంటారు నిర్ణీత ఓట్లు వచ్చిన అభ్యర్థిని రాష్ట్రపతి పదవికి ఎన్నిక చెస్తారు.

# 4. కేంద్ర శాసన నిర్మాణశాఖ

**1. పార్లమెంట్ లేదా కేంద్ర శాసన నిర్మాణ శాఖ అధికారాలను వివరించండి?**

భారతదేశ పాలనలో పార్లమెంటు ముఖ్య స్థానాన్ని పొందినది. ఇది ప్రజల ఆశయాలకు అనుగుణంగా శాసనాలను రూపొందిస్తుంది ఇది క్రింది అధికారాలను కలిగి ఉంటుంది.

**1. శాసన నిర్మాణ అధికారాలు:-** దేశ పరిపాలనకు అవసరమైన చట్టాలను రూపొందించడం పార్లమెంట్ యొక్క ముఖ్యవిధి. ఇది కేంద్ర జాబితా, ఉమ్మడి జాబితా అవశిష్ట అంశాలపై చట్టాలను రూపొందిస్తుంది అదే విధంగా జాతీయ అత్యవసర కాలంలో, రాష్ట్రపతి పాలన విధించినప్పుడు, కొన్ని రాష్ట్రాలు కోరినప్పుడు రాష్ట్ర జాబితాలోని అంశాలపై కూడా చట్టాలను రూపొందిస్తుంది. ఏదైన బిల్లును ఆమోదంచే విషయంలో రెండు సభల మధ్య ప్రతిష్టంబన ఏర్పడితే ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు దీనికి స్పీకర్ అధ్యక్షత వహిస్తాడు.

**2. కార్యనిర్వహక అధికారాలు:-** పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో కార్యనిర్వాహక శాఖ పార్లమెంటుకు బాధ్యత వహిస్తుంది. ప్రధానమంత్రి, మంత్రివర్గ సభ్యులు తమ చర్యలకు వ్యక్తిగతంగా, సమిష్టిగా పార్లమెంటుకు బాధ్యత వహించాలి. ప్రశ్నలు అనుబంధ ప్రశ్నలు, విశ్వాస తీర్మానం, అవిశ్వాస తీర్మానం వంటి ప్రక్రియల ద్వారా కార్యనిర్వాహక శాఖను పార్లమెంటు అదుపులో వుంచుతుంది.

**3. ఆర్థిక అధికారాలు:-** ఆర్థిక విషయంలో పార్లమెంట్‌కు ఎక్కువ అధికారాలను కలిగి ఉంటుంది. పార్లమెంట్ అనుమతి లేనిదే కొత్త పన్నులు విధించుటకు, పాత పన్నులు మార్చుటకు వీలుకాదు. ప్రభుత్వ బడ్జెట్‌ను ఆమోదించుటకు పార్లమెంట్‌కు అధికారం కలదు.

**4. రాజ్యాంగ సంబంధ అధికారాలు:-** భారత రాజ్యాంగం కొన్ని రాజ్యాంగ సంబంధ అధికారాలను కలిగి ఉంది. రాజ్యాంగంలోని 368వ ప్రకరణ ప్రకారం రాజ్యాంగాన్ని మార్చుటకు పార్లమెంటుకు అధికారం ఉంది.

**5. ఎన్నికల అధికారాలు:-** భారత పార్లమెంటు రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ఎన్నికలో పాల్గొంటుంది. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్ గాను, మరొకరిని డప్యూటి స్పీకరుగాను ఎన్నుకుంటారు. అలాగే రాజ్యసభ సభ్యులు తమలో ఒకరిని డిప్యూటి చైర్మన్‌గా ఎన్నుకుంటారు.

**5. చర్చ సంబంధ అధికారాలు:-** దేశ సమస్యలపై చర్చలు జరిపే విషయంలో పార్లమెంట్ అత్యున్నత వేదికగా వ్యవహరిస్తుంది. సమకాలిన జాతీయ అంతర్జాతీయ అంశాలను చర్చించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను తీసుకుంటుంది.

**6. ఇతర అధికారాలు:-** భారత పార్లమెంటు క్రింది అంశాలపై కూడ అధికారం కలిగి ఉంది.

1. రాష్ట్రాల సరిహద్దుల మార్పు
2. రాష్ట్రాల పేర్లు మార్పు
3. విధాన పరిషత్ ఏర్పాటు లేదా రద్దు

**2. లోక్‌సభ స్పీకర్ అధికారాలను వివరించండి?**

భారత రాజ్యాంగంలోని 93 నుంచి 97 వరకు గల ప్రకరణలు స్పీకర్ గురించి తెలియజేస్తాయి. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గాను మరొకరిని డిప్యూటి స్పీకర్‌గాను ఎన్నుకుంటారు. స్పీకర్ క్రింద పేర్కొన్న అధికారాలను కలిగి ఉంటాడు.

1. లోక్‌సభ సమావేశాలకు స్పీకర్ అధ్యక్షత వహిస్తాడు సమావేశాలను హుందాగా నిర్వహిస్తాడు.

2. బిల్లులపై సభ్యులు తమ అభిప్రాయాలను తెలుపుటకు తగిన సమయం కేటాయిస్తాడు బిల్లులపై ఓటింగ్ జరిపి ఫలితాలను ప్రకటిస్తాడు.3. లోక్‌సభ ఆమోదించిన బిల్లులను రాజ్యసభకు పంపుతాడు.

4. లోక్‌సభ ప్రతినిధిగా వ్యవహరిస్తాడు.

5. లోక్‌సభ సభ్యుల హక్కులు, సౌకర్యాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటాడు.

6. ఒక బిల్లు ఆర్థిక బిల్లా లేదా సాదారణ బిల్లా అని నిర్ణయిస్తాడు.

7. వివిధ సభా సంఘాలను ఏర్పరచి వాటికి చైర్మన్లను, సభ్యులను నియమిస్తాడు.

8. రాష్ట్రపతి ప్రసంగంపై సభ్యులు అభిప్రాయాలను తెలుపుటకు అవకాశం ఇస్తాడు.

9. లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన సభ్యుల వద్ద నుంచి ధృవీకరణ పత్రాలను స్వీకరిస్తాడు.

10. లోక్‌సభలో పత్రికా విలేకరులకు, సందర్శకులకు సీట్లు కేటాయిస్తాడు.

11. ఏదైన ఒక బిల్లు ఓటింగ్ విషయంలో ప్రతిష్టంబన ఏర్పడితే తన నిర్ణయక ఓటు వేస్తాడు.

12. డిప్యూటి స్పీకర్ పదవికి ఎన్నిక నిర్వహిస్తాడు.

13. లోక్‌సభ సమావేశాలను వాయిదా వేయుటకు సమావేశాల కోరం నిర్ణయించుటకు స్పీకర్‌కు అధికారం కలదు.

**3. లోక్‌సభ నిర్మాణం గురించి వివరించండి?**

లోక్‌సభ దిగువసభ ఇది ప్రజల సభ ఈ సభలోని సభ్యులను ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. రాజ్యాంగంలోని 81వ ప్రకరణ లోక్‌సభ నిర్మాణం గురించి తెలియజేస్తుంది. లోక్‌సభలో ప్రస్తుత సభ్యుల సంఖ్య 552. 530 మంది రాష్ట్రాల నుంచి , 20 మంది కేంద్రపాలిత ప్రాంతల నుంచి ఎన్నుకోబడతారు. ఆంగ్లోఇండియన్లను ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తాడు.

**<u>లోక్‌సభ అర్హతలు -</u>** 1. భారత పౌరుడై ఉండాలి

2. 25 సం॥ల వయస్సు నిండి ఉండాలి

3. లాభసాటి పదవిలో ఉండరాదు.

4 పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

1. లోక్‌సభ కాలపరిమితి 5 సంవత్సరములు

2. లోక్‌సభ సభ్యులను ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు.

3. లోక్‌సభ సమావేశాలు సాధారణంగా సం॥నికి 3 సార్లు జరుగుతాయి.

4. లోక్‌సభ సమావేశాలు నిర్వహించుటకు సభలో ఉండవలసిన కనీస సభ్యుల సంఖ్యను కోరం అంటారు అనగా మొత్తం సభ్యులలో 1/10 వంతు.

5. లోక్‌సభ సమావేశాలకు స్పీకర్ అధ్యక్షత వహిస్తాడు.

**4. రాజ్యసభ నిర్మాణం సభ్యుల అర్హతలను వివరించండి?**

రాజ్యాంగంలోని 80వ ప్రకరణ రాజ్యసభ నిర్మాణం సభ్యుల ఎన్నిక గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువ సభ అంటారు దీని మొత్తం సభ్యుల సంఖ్య 250 ప్రస్తుతం రాజ్యసభలో 245 మంది సభ్యులు కలరు. 229 మందిని రాష్ట్రాల నుంచి ముగ్గురిని డిల్లీ నుంచి ఒకరిని పాండిచ్చేరి నుంచి ఎన్నుకుంటారు. భారత ఉపరాష్ట్రపతి పదవిరీత్యా రాజ్యసభ చైర్మన్ గా వ్యవహరిస్తాడు.

**ఎన్నిక-** రాజ్యసభ సభ్యులను రాష్ట్రాల శాసన సభ సభ్యులు (MLAs) ఎన్నుకుంటారు.

**అర్హత -** 1. భారత పౌరుడై ఉండాలి

2. 30 సం॥లు నిండి ఉండాలి

3. లాభసాటి పదవిలో ఉండరాదు

4. పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

రాజ్యసభ శాశ్వత సభ సభ్యుల పదవీ కాలం 6 సం॥లు. ప్రతి 2 స॥లకు 1/3 వంతు సభ్యులు పదవి విరమణ చేస్తారు. రాజ్యసభ సమావేశాలు జరుపుటకు హాజరు కావలసిన కనీస సభ్యుల సంఖ్య 1/6 వ వంతు. రాజ్యసభ సమావేశాలు నిర్వహించుటకు చైర్మన్, డిప్యూటి చైర్మన్ ఉంటారు.

**5. ప్రభుత్వ ఖాతాల సంఘం లేదా పబ్లిక్ అకౌంట్స్ కమిటి గురించి వివరించండి?**

ప్రభుత్వ ఖాతాల సంఘం 1921లో ఏర్పాటు అయినది ఇందులో 22 మంది సభ్యలు ఉంటారు వీరిలో 15 మంది లోక్‌సభ నుంచి 7 మంది రాజ్యసభ నుంచి ఎన్నిక అవుతారు. వీరి పదవీ కాలం 1 సంవత్సరం.

**ఈ సంఘం క్రింది విధులను నిర్వహిస్తుంది**

1. భారత కంట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ సమర్పించిన వార్షిక నివేదికలను పరిశీలిస్తుంది.
2. ప్రభుత్వ ఖర్చును న్యాయపరమైన దృష్టిలో చూసి వాటిలోని అభ్యంతరాలను పరిశీలిస్తుంది.
3. లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ గణాంకాలను పరిశీలిస్తుంది.
4. ప్రభుత్వ నిధులు సక్రమంగా పంపిణీ చేయబడినదా లేదా అని పరిశీలిస్తుంది.
5. కంట్రోలర్ మరియ ఆడిటర్ జనరల్ నిర్వహించిన గణాంకాలను తనిఖీ చేస్తుంది.

**6. అంచనాల సంఘం లేదా ఎస్టిమేట్  కమిటి గురించి వివరించించండి?**

అంచనాల సంఘం 1950 నుండి పనిచేస్తుంది. ఈ సంఘంలో 30 మంది లోక్‌సభ సభ్యులు ఉంటారు. దీని పదవీ కాలం 1 సంవత్సరం స్పీకర్ ఈ సంఘానికి అధ్యక్షుడిని నియమిస్తాడు.

విధులు- అంచనాల సంఘం క్రింద పేర్కొన్న విధులను నిర్వహిస్తుంది

1. కేంద్ర ప్రభుత్వం పని తీరును పెంచుకొనేందుకు, ఖర్చును తగ్గించుకొనుటకు పొదుపును పాటించేందుకు తగిన సూచనలను చేస్తుంది.
2. ప్రభుత్వ నిధులు అంచనాకు తగినట్టు పంపిణీ చేసినార లేదా అనే విషయాన్ని పరిశీలిస్తుంది.
3. స్పీకర్ అంపగించిన ఇతర విషయాలను పరిశీలిస్తుంది.
4. ప్రభుత్వ నిధుల సక్రమ వినియోగం గురించి పరీక్షిస్తుంది.

**7. బిల్లుల రకాలను విరవరించండి?**

పార్లమెంటులో ప్రవేశపెట్టు బిల్లులు రెండు రకములు

1. పబ్లిక్ బిల్లులు          2. ప్రైవేట్ బిల్లులు

మంత్రుల చేత ప్రవేశపెట్టు బిల్లులను పబ్లిక్ బిల్లులు అంటారు.

మంత్రులు కాని సభ్యులు ప్రవేశపెట్టు బిల్లులను ప్రెవేట్ బిల్లులు అంటారు.

బిల్లుల స్వభావం ఆధారంగా బిల్లులను 4 రకాలుగా విభజించవచ్చును.

1. సాదారణ బిల్లులు:- ఆర్థికేతర విషయాలకు సంబంధించిన బిల్లులు
2. ద్రవ్య బిల్లులు:- పన్నులు ప్రభుత్వ ఖర్చులు వంటి అంశాలకు సంబంధించిన బిల్లులు
3. ఆర్థిక బిల్లులు:- ప్రభుత్వ రెవిన్యూకు సంబంధించిన బిల్లులు.
4. రాజ్యాంగ సవరణ బిల్లులు:- రాజ్యాంగంలోని వివిధ అంశాల సవరణకు ఉద్దేశించిన బిల్లులు.

# 5. కేంద్ర న్యాయశాఖ

## 1. సుప్రీంకోర్టు అధికారాలను వివరించండి?

భారత సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం ప్రజల హక్కులను కాపాడడం, భారత సమాఖ్య వ్యవస్థను రక్షించడం, రాజ్యాంగాన్ని పరిరక్షించడం వంటి బాధ్యతలను సుప్రీంకోర్టు నెరవేరుస్తుంది. రజ్యాంగంలోని 5వ భాగంలో 124 నుంచి 147 ప్రకరణలు సుప్రీంకోర్టు నిర్మాణం అధికారాల గురించి వివరిస్తాయి. సుప్రీంకోర్టు ఈ క్రింది అధికారాలను కలిగి ఉంది.

**1. ప్రారంభ అధికార పరిధి:-** వివాదాలను ముందుగా విని నిర్ణయించే అధికారాన్ని ప్రారంభ అధికార పరిధి అంటారు. కొన్ని రకాల వివాదాలను క్రింది కోర్టులకు కాకుండ నేరుగా సుప్రీంకోర్టు ప్రారంభ అధికార పరిధిలోనికి వస్తాయి.

1. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఏర్పడే వివాదాలు
2. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు మరికొన్ని రాష్ట్రాల మధ్య ఏర్పడే వివాదాలు.
3. రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య ఏర్పడే వివాదాలు.

4. ప్రాథమిక హక్కుల రక్షణ సమాఖ్య విధానానికి సంబంధించిన వివాదాలను పరిష్కరించే అధికారం సుప్రీంకోర్టుకు మాత్రమే ఉంది.

ఇతర కోర్టులు ఈ వివాదాలలో జోక్యం చేసుకోవు దీనినే ప్రారంభ అధికార పరిధి అంటారు.

**2. అప్పీళ్ళ విచారణ పరిధి:-** భారతదేశంలో సుప్రీంకోర్టు అప్పీళ్ళ ఉన్నత న్యాయస్థానంగా వ్యవహరిస్తుంది. క్రింది కోర్టుల తీర్పులకు వ్యతిరేకంగా వచ్చిన అప్పీళ్ళను విచారించడానికి సుప్రీంకోర్టుకు వున్న అధికాన్ని అప్పీళ్ళ విచారణ పరిధి అంటారు. సుప్రీంకోర్టుకు గల ఈ విచారణ పరిధిని 4 భాగాలుగా విభజించవచ్చును.

1. రాజ్యాంగ అంశాలతో ముడిపడిన వివాదాలు
2. సివిల్ అంశాలకు సంబంధించిన వివాదాలు
3. క్రిమినల్ అంశాలకు సంబంధించిన వివాదాలు
4. ప్రత్యేక అనుమతి పొందిన అభ్యర్థనలు

**3. సలహా రూపక అధికార పరిధి:-** రాజ్యాంగంలోని 143వ ప్రకరణ ప్రకారం సుప్రీంకోర్టు సలహా పూర్వక పరిధిని కలిగి ఉంది. ఏదైన చట్ట సంబంధ విషయంలో లేదా ప్రజా ప్రాముఖ్యం ఉన్న అంశాలపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరవచ్చు. ఈ సలహాను రాష్ట్రపతి కచ్చితంగా పాటించాలన్న నియమం లేదు.

**4. కోర్ట్ ఆఫ్ రికార్డ్:-** రాజ్యాంగంలోని 141వ ప్రకరణ ప్రకారం సుప్రీంకోర్టు రికార్డులను భద్రపరిచే కోర్టుగా వ్యవహరిస్తుంది. తాను వివిధ వివాదాలలో ఇచ్చిన తీర్పులను, వ్యాఖ్యానాలను, ఇతర సమాచారమంతటిని రికార్డుల రూపంలో భద్రపరుస్తుంది అని క్రింది కోర్టులకు మార్గదర్శకంగా ఉంటాయి సుప్రీంకోర్టు తీర్పులను న్యాయమూర్తులు న్యాయవాదులతో సహా ప్రతి ఒక్కరు గౌరవించి ఆదరించవలసి ఉంటుంది.

**5. రిట్లు జారీచేయు అధికారం:-** రిట్ అనగా రాతపూర్వకంగా ఆదేశం అని అర్థం రాజ్యాంగంలో 32వ ప్రకరణ ప్రకారం పౌరుల ప్రాథమిక హక్కులను అమలు పరుచుటకు రిట్లను జారీ చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఇచ్చినది దీని ప్రకారం సుప్రీంకోర్టు హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, సెర్షియరి, కోవారెంటో వంటి రిట్లను జారీ చేస్తుంది.

**6. ఇతర అధికారాలు:-** సుప్రీంకోర్టు క్రింది తెలిపిన ఇతర అధికారాలను కూడ కలిగి ఉంటుంది.

1. భారత పౌరుల ప్రాథమిక హక్కుల సంరక్షకుడిగా వ్యవహరిస్తుంది
2. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుంది

**6. ఇతర అధికారాలు:-** సుప్రీంకోర్టు క్రింది తెలిపిన ఇతర అధికారాలను కూడ కలిగి ఉంటుంది.

1. భారత పౌరుల ప్రాథమిక హక్కుల సంరక్షకుడిగా వ్యవహరిస్తుంది
2. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుంది
3. దేశంలోని న్యాయస్థానాలలో రికార్డుల నిర్వహణ, ప్రాక్టీస్‌కు సంబంధించిన నియమ నిబంధనలను రూపొందిస్తుంది.
4. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తాత్కలికంగా ఆ పదవిని చేపట్టవచ్చు
5. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన వివరాలను విచారిస్తుంది.

**2. భారత ఆటార్నీ జనరల్ అధికారాలు ఏమి?**

రాజ్యాంగంలోని 76వ ప్రకరణ భారత ఆటార్మీ జనరల్ గురించి తెలియజేస్తుంది. మన కేంద్ర ప్రభుత్వంలో అత్యున్నత న్యాయాధికారి ఈయన రాష్ట్రపతి చేత నియమించబడి ఆయన సంతృత్తి పొందినంతకాలం పదవిలో ఉంటాడు ఆటార్నీజనరల్‌గా నియమించబడు వ్యక్తి భారత పౌరడై ఉండాలి. హైకోర్టు న్యాయమూర్తిగా 5 సంవత్సరములు లేదా హైకోర్టు న్యాయవాదిగా 10 సంవత్సరాలుగా పని చేసి ఉండాలి అసమర్దత లేదా అనుచిత ప్రవర్తన వంటి అభియోగాలతో ఆయనను పదవి నుంచి తొలగిస్తారు.

**<u>అధికారాలు -</u>** భారత రాజ్యాంగం ప్రకారం అటార్నీ జనరల్ క్రింది అధిరాలు కలిగి ఉంటాడు.

1. రాష్ట్రపతి తన పరిశీలనకు పంపిన చట్టపరమైన అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇస్తాడు.
2. రాష్ట్రపతి తనకు అప్పగించిన న్యాయసంబంధ విధులను నిర్వహిస్తాడు.
3. భారత రాజ్యాంగం తనపై ఉంచిన విధులను నిర్వహిస్తాడు.
4. కేంద్ర ప్రభుత్వం తరుపున న్యాయస్థానాలలో హాజరు అవుతాడు.

**3. ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం అనగానేమి?**

ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం అనే భావన 1960లో అమెరికాలో ఆవిర్భవించినది. ప్రజాప్రయోజనాల వ్యాజ్యం అనగా చట్టసంబంధమైన హక్కులను నష్టపోయిన లేదా అన్యాయానికి గురి అయిన వ్యక్తి స్వయంగా న్యాయస్థానాలకు వెళ్లలేకపోతే సామాజిక చైతన్యం కలిగిన వ్యక్తుల సహాయంతో కోర్టుల ద్వారా న్యాయాన్ని కోరవచ్చు. ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం భారతదేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి తరువాతి కాలంలో ప్రారంభమైనది. ఆర్థికంగా సామాజికంగా అణగారిన వర్గాలకు న్యాయవ్యవస్థను అందుబాటులోనికి తేవడం ఈ వ్యాజ్యం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ ఏర్పాటు ద్వారా ఆశక్తుడు అసమర్థుడు అయిన బాధితుడు లేదా బాధితుల తరుపున ఏ వ్యక్తి లేదా సంస్థ అయిన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం ద్వారా కోర్టులను ఆశ్రయించవచ్చు అయితే పిల్ ద్వారా కోర్టుకు వెళ్ళుతున్న వ్యక్తి నిజాయితీగా వ్యవహరిస్తున్నాడని తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని కోర్టు నిర్ధారించుకోవాలి. రాజ్యాంగంలోని 32వ ప్రకరణ సూచించిన తన బాధను కోర్టుకు వినిపించే హక్కు దీని ద్వారా తీర్చుకోవచ్చు.

**4. సుప్రీంకోర్టు నిర్మాణం గురించి వివరించండి?**

రాజ్యాంగంలోని 24వ ప్రకరణ సుప్రీంకోర్టు నిర్మాణం గురించి వివరిస్తుంది 1950 జనవరి 28న పార్లమెంటు భవన్‌లోనికి ప్రిన్సెస్ చాంబర్‌లో సుప్రీంకోర్టు ప్రారంభించబడినది. సుప్రీంకోర్టు మొట్టమొదటి ప్రధాన న్యాయమూర్తి హరిలాల్ కానియా పార్లమెంటులో ఒక ప్రధాన న్యాయమూర్తి పార్లమెంటు నిర్ణయించే సంఖ్యలో ఇరత న్యాయమూర్తులు ఉంటారు. రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి 7 గురు ఇతర నాయమూర్తులు ఉండేవారు. ప్రస్తుతం ఒక ప్రధాన న్యాయమూర్తి 30 మంది ఇతర న్యాయమూర్తులు ఉన్నారు. కొన్ని సందర్భాలలో తాత్కలికంగా న్యాయమూర్తులను నియమించుకోవచ్చును.

**5. న్యాయ సమీక్షను వివరించండి?**

సుప్రీంకోర్టుకు గల అధికారలలో న్యాయ సమీక్ష ముఖ్యమైనది. రాజ్యాంగ గొప్పతనాన్ని నిలబెట్టడం న్యాయ సమీక్ష ముఖ్య ఉద్దేశం భారతదేశ సమాఖ్య లక్షణాలను దృష్టిలో ఉంచుకొని అమెరికా రాజ్యాంగం నుండి న్యాయ సమీక్ష భావనను స్వీకరించాము.

**అర్థం -** శాసనశాఖ రూపొందించిన చట్టాలు, కార్యనిర్వాహక శాఖ నిర్ణయాలు రాజ్యాంగ బద్ధంగా ఉన్నాయా లేదా అని పరిశీలిస్తూ ఒక వేళ అవి రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే చెల్లుబాటు కావు అని న్యాయస్థానం ప్రకటిస్తే దీనిని న్యాయ సమీక్ష అధికారం అంటారు. క్రింది అంశాలలో సుప్రీంకోర్టు న్యాయ సమీక్ష అధికారం కలిగి ఉంది.

1. పౌరుల ప్రాథమిక హక్కులను భంగం కలిగించినప్పుడు.
2. రాజ్యంగ సవరణకు సంబంధించిన అంశాలు
3. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య అధికారాల పంపిణి.
4. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసే చట్టాలు.

**విమర్శ -** న్యాయ సమీక్ష అధికారంపై క్రింది విమర్శలు కలవు

1. న్యాయ సమీక్ష అధికారం పార్లమెంటు యొక్క ఉన్నతిని తగ్గిస్తుంది.
2. న్యాయ సమీక్ష శాసన, న్యాయ శాఖల మధ్య ఘర్షణ వాతావరణాన్ని కలిగిస్తుంది.
3. చట్టాన్ని వ్యాఖ్యానించడంలో తీవ్రమైన వ్యాఖ్యల విధానాన్ని సుప్రీంకోర్టును అనుసరిస్తుంది. ఫలితంగా చట్ట విషయంలో అనిశ్చిత ఏర్పడుతుంది.

న్యాయ సమీక్షపై విమర్శలు ఉన్నప్పటికి ప్రజల హక్కులను కాపాడుటకు, రాజ్యాంగాన్ని రక్షించుటకు ఇది అవసరం.

**6. న్యాయశాఖ క్రియాశీలత అనగా నేమి? దీనిలోని లోపాలను ప్రయోజనాలను వివరించండి?**

సాదారణ భాషలో క్రియాశీలత అనగా చురుకుగా ఉండడం. న్యాయశాఖ క్రియాశీలత అనగా శాసన శాఖ కార్యనిర్వాహక శాఖల అధికార పరిధిలో న్యాయశాఖ జోక్యం చేసుకోవడం. శాసనశాఖ కార్యనిర్వాహకశాఖ చేసే పనులకు పోటీగా న్యాయశాఖ చేపట్టే విధానాలే న్యాయశాఖ క్రియాశీలత అంటారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి భావాలను ప్రోత్సహించడం న్యాయశాఖ క్రియాశీలత మొక్క ముఖ్య ఉద్దేశ్యం. ప్రజా ఆరోగ్యం, బాలకార్మిక వ్యవస్థ, పర్యావరణం, అవినీతి వంటి అంశాలపై దాఖలు అయ్యే ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు న్యాయశాఖ క్రియాశీలతను పెంచుతాయి.

**ప్రయోజనాలు -**

1. న్యాయశాఖ క్రియాశీలత కార్యనిర్వాహక శాఖ యొక్క బాధ్యతను పెంచుతుంది.
2. ఎన్నికలు మరింత స్వేచ్ఛగా జరగడానికి ఇది తోడ్పడుతుంది.
3. ఎన్నికలలో కోర్టు ఆదేశాలను అనుసరించి అభ్యర్థులు తమ ఆస్తులు, ఆదాయం, నేర చరిత్ర వంటి అంశాలను ప్రకటిస్తున్నారు.

**లోపాలు -**

1. ప్రభుత్వంలోని శాసన, కార్యనిర్వాహక, న్యాయ శాఖల మధ్య సంబంధాలను ఈ భావన దెబ్బతీసింది. అని కొందరు భావించారు.
3. న్యాయశాఖ క్రియాశీలత ప్రజాస్వామ్య సూత్రాన్ని నష్టపరిచింది.

**7. న్యాయశాఖ స్వతంత్ర ప్రతిపత్తి గురించి వివరించండి?**

రాజ్యాంగాన్ని పరిరక్షించడం, వ్యక్తుల హక్కులను రక్షించడం న్యాయశాఖ ప్రధానవిధి. ఈ బాధ్యతను నెరవేర్చుటకు రాజకీయ ఒత్తిళ్ళకు అవకాశం లేని స్వతంత్ర న్యాయశాఖ అవసరం. భారతదేశంలో న్యాయశాఖ స్వతంత్రను నిలబెట్టడానికి మన రాజ్యాంగం క్రింది చర్యలను చేపట్టినది.

1. న్యాయమూర్తుల నియమకంలో శాసన నిర్మాణశాఖ పాల్గొనదు.
2. న్యాయమూర్తులు నిర్ణీత పదవీకాలం కలిగి ఉంటారు. పదవీ విరమణ వయస్సు వచ్చేంతవరకు వారు పదవిలో కొనసాగవచ్చు. రాజ్యాంగం నిర్థేశించిన పద్ధతి ప్రకారమే వారిని పదవి నుంచి తొలగించాలి.
3. న్యాయమూర్తుల జీతభత్యాల చెల్లింపునకు శాసన నిర్మాణ శాఖ అనుమతి అవసరం లేదు.
4. న్యాయశాఖ శాసన, కార్యనిర్వాహక శాఖలకు అనుబంధ శాఖ కాదు. రాజ్యాంగం ప్రకారం ఈ శాఖకు స్వతంత్ర గుర్తింపు ఉంది.
5. భారతదేశంలో న్యాయశాఖ అధికార పరిధి విస్తృతమైనది. న్యాయశాఖ నిర్ణయానికి అందురు బద్ధులే.

# 6. రాష్ట్ర కార్యనిర్వాహకశాఖ

**1. రాష్ట్ర గవర్నర్ అధికారాలు, విధులను వివరించండి?**

గవర్నర్ రాజ్యాంగం ఏర్పాటు చేసిన రాష్ట్ర అధినేత, రాజ్యాంగం ప్రతినిధి. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ క్రింది అధికారాలను కలిగి ఉంటాడు.

**1. కార్యనిర్వాహణ అధికారాలు:-** రాజ్యాంగంలోని 154వ ప్రకరణ రాష్ట్ర కార్యనిర్వాణ అధికారాలను గవర్నర్‌కు అప్పగించినది. ఈ అధికారాలను ఆయన స్వయంగా కాని లేదా తన ఆధీన అధికారుల ద్వారా చేయిస్తాడు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయడానికి క్రింద పేర్కొన్న అధికారులను నియమిస్తాడు.

1. గవర్నర్ ముఖ్యమంత్రిని నియమిస్తాడు ముఖ్యమంత్రి సలహా మేరకు ఇతర మంత్రులను నియమిస్తాడు.
2. మంత్రులకు శాఖలను కేటాయించడం, శాఖలు మార్చడం, మంత్రులను తొలగించడం వంటి విధులను ముఖ్యమంత్రి సలహాను అనుసరించి నిర్వహిస్తాడు.
3. విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులను నియమిస్తాడు.
4. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి, అడ్వకేట్ జనరల్‌ను నియమిస్తాడు.
5. రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ చైర్మన్‌ను, ఇతర సభ్యులను నియమిస్తాడు.
6. రాష్ట్ర మహిళా కమీషన్, మైనారిటీ కమీషన్, వెనుకబడిన వర్గాల కమీషన్, షెడ్యూల్ కులాల, తెగల కమీషన్ చైర్మన్‌లను, సభ్యులను నియమిస్తాడు.

**2. శాసన అధికారాలు:-** శాసన నిర్మాణానికి సంబంధించిన క్రింది విధులను గవర్నర్ నిర్వహిస్తాడు.

1. ఎన్నికల తరువాత విధాన సభ మొదటి సమావేశాన్ని ప్రారంభిస్తాడు.
2. విధాన సభ మొదటి సమావేశంలో ప్రారంభిస్తాడు.
3. విధాన సభ సమావేశాలను ప్రారంభించడం, వాయిదా వేసే అధికారం గవర్నర్‌కు కలదు.
4. శాసన సభ ఆమోదించిన బిల్లులను ఆమోదిస్తాడు.
5. శాసన సభ సమావేశాలు లేని సమయంలో అత్యవసర ఆజ్ఞాలను జారీ చేస్తాడు.
6. శాసన సభలో పార్టీ మెజారిటీ కోల్పోయిన సందర్భంలో విధాన సభను రద్దు చేస్తాడు.
7. విధాన పరిషత్‌కు 1/6వ వంతు సభ్యులను నియమిస్తాడు.
8. విధాన సభకు ఆంగ్లో ఇండియన్లకు చెందిన ఒకరిని గవర్నర్ నియమిస్తాడు.
9. విదేశీ ప్రభుత్వ నేతలు రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు మంత్రిమండలి బలనిరూపణ సమయంలో గవర్నర్ ప్రత్యేక శాసన సభ సమావేశాలను జరుపవచ్చు

**3. న్యాయాధికారాలు:-** గవర్నర్ కొన్ని న్యాయ సంబంధమైన అధికారాలు నిర్వర్థిస్తాడు.

1. రాష్ట్రపతి కోరినచో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియామకంలో సలహా ఇస్తాడు.
2. రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను నియమిస్తాడు.
3. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సలహాపై జల్లా జడ్జీల నియామకం, పదోన్నతి వంటి విషయాలలో అధికారం చెలాయిస్తాడు
4. రాష్ట్ర పబ్లిక్ కమీషన్ సూచనలపై రాష్ట్రంలోని ఆధీన న్యాయస్థానంలోని న్యాయ సిబ్బందిన నియమిస్తాడు.
5. రాష్ట్ర హైకోర్టు విధించిన శిక్షను తగ్గించడానికి క్షమాబిక్ష పెట్టడానికి లేదా శిక్షను పూర్తిగా రద్దు చేయడానికి గవర్నర్‌కు అధికారం కలదు.

**4. ఆర్థిక అధికారాలు-**

1. ప్రతి ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌ను విధానసభలో ప్రవేశపెట్టె విధంగా చూస్తాడు.

2. ద్రవ్య బిల్లులను గవర్నర్ అనుమతితో శాసన సభలో ప్రవేశ పెట్టాలి.

3. రాష్ట్ర ప్రభుత్వం ఆగంతుక నిధిని నిర్వహించడం, అనుకోని వ్యయాన్ని ఆ నిధి నుంచి ఖర్చుచేయడానికి గవర్నర్‌కు అధికారం కలదు.

4. రాష్ట్రంలోని పంచాయితీలు, మున్సిపాలిటిలు ఆర్థిక పరిస్థితిని సమీక్షించడానికి ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఆర్థిక సంఘంను నియమిస్తాడు.

5. వివిధ కమీటిలు సమర్పించిన ఆర్థిక నివేదికలను శాసన సభకు సమర్పిస్తాడు.

**5. ఇతర అధికారాలు:-** రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్, ఆడిటర్ జనరల్ పంపించిన నివేదికలను గవర్నర్ స్వీకరించి శాసనసభకు సమర్పిస్తాడు.

**6. వివేచనాధికారాలు:-** రాజ్యాంగంలోని 163(1)వ అధికరణ ప్రకారం గవర్నర్ కొన్న వివేచనాధికారాలు కలిగి ఉంటాడు.

1. ఏ పార్టీ మెజార్టీ లేని సందర్భంలో కొత్త ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం.

2. మెజార్టీ సభ్యుల మద్ధతు కోల్పోయినప్పుడు మంత్రి మండలిని రద్దు చయడం.

3. రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం విఫలం అయిప్పుడు రాష్ట్రపతి పాలను విధించాల్సిందిగా రాష్ట్రపతిని కోరడం.

4. విధాన సభ ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపడం.

5. సాధారణ బిల్లులను పున:పరిశీలన కోసం విధాన సభకు పంపడం.

6. శాసన పరిపాలనా సంబంధమైన విషయాలపై సమాచారం అందించాల్సిందిగా ముఖ్యమంత్రిని కోరడం.

ఈ అధికారాలు ఆయన మంత్రిమండలి సలహాలతో నిమిత్తం లేకుండా చెలాయిస్తాడు.

**3. ముఖ్యమంత్రి అధికారాలు వివరించండి?**

భారత రాజ్యాంగం ప్రకారం ముఖ్యమంత్రి నిజమైన కార్యనిర్వాహణ అధికారి. రాజ్యాంగంలోని163,164 అధికరణాలు ముఖ్యమంత్రి పదవి గురించి తెలియజేస్తాయి. ముఖ్యమంత్రి క్రింది పేర్కొన్న అధికారాలను చెలాయిస్తాడు.

**ముఖ్యమంత్రి అధికారాలు**

**1. మంత్రిమండలి ఏర్పాటు:-** మంత్రివర్గంను ఏర్పాటు చేయడం ముఖ్యమంత్రి ప్రధాన విధి. మంత్రివర్గంను ఏర్పాటు చేయడంలో ముఖ్యమంత్రి పూర్తి స్వేచ్ఛను కలిగి ఉంటాడు. తనకు నచ్చిన వారికి మంత్రులుగా ఎంపిక చేసుకొని వారికి శాఖలును కేటాయిస్తాడు.

**2. మంత్రిమండలి నాయకుడు:-** ముఖ్యమంత్రి మంత్రిమండలి నాయకుడు కేబినెట్ నాయకుడిగా ఉంటూ సమావేశాలలో చర్చించవలసిన అంశాలను నిర్ణయిస్తాడు. మంత్రిమండలి విధానాలను ప్రభావితం చేస్తాడు.

**3. గవర్నర్ - మంత్రిమండలి మధ్య వారధి:-** ముఖ్యమంత్రి గవర్నర్, మంత్రిమండలి మధ్య వారధిగా వ్యవహరిస్తాడు. మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాలు గవర్నర్‌కు తెలియజేస్తాడు. అలాగే మంత్రుల చర్యలకు సంబంధించిన సమాచారం గవర్నర్‌కు పంపుతాడు. ముఖ్యమంత్రి అనుమతి లేనిదే మంత్రులు గవర్నర్‌ను కలసి సంప్రదించకూడదు.

**4. విధానసభ నాయకుడు:-** ముఖ్యమంత్రి విధానసభ నాయకుడుగా వ్యవహరిస్తాడు. సభా వ్యవహారాలను సంక్రమంగా నడుపుటకు సభాధ్యక్షునికి పూర్తి సహకారం అందిస్తాడు. ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను విధానసభకు తెలియజేస్తాడు. ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తె ప్రశ్నలకు సమాదానం ఇస్తాడు.

**5. రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి:-** రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తాడు. ప్రభుత్వ విధానాలను అధికారికంగా ప్రకటిస్తాడు ముఖ్యమంత్రి ప్రకటనలకు ఎంతో ప్రభావం, చట్టబద్ధత ఉంటాయి.

**6. అధికార పార్టీ నాయకుడు:-** ముఖ్యమంత్రి అధికారపార్టీ నాయకుడిగా వ్యవహరిస్తాడు. అధికార పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుటకు ప్రభుత్వం చేపట్టిన చర్యలను పార్టీ సభ్యులకు వివరిస్తాడు. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య చక్కటి సమన్వయం సాధిస్తాడు.

**7. ప్రజల నాయకుడు:-** ముఖ్యమంత్రి ప్రజల నాయకుడు తురచుగా వివిధ ప్రాంతాలలో పర్యటించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తాడు. ప్రభుత్వం చేపంటిన వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తాడు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు బాధిత ప్రజలకు తక్షణ సహాయం అందిస్తాడు.

**8. గవర్నకు ముఖ్య సలహాదారుడు:-** విధి నిర్వహణలో గవర్నర్‌కు ముఖ్య సలహాదారుడిగా వ్యవహారిస్తాడు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని అంశాలపై గవర్నర్‌కు ముఖ్యమంత్రి సలహా ఇస్తాడు. మంత్రుల నియమాకం, శాఖల కేటాయింపు, మంత్రుల రాజీనామా ఆమోదించడం వంటి విషయాలలో ముఖ్యమంత్రి సలహాను గవర్నర్ తప్పక పాటించాలి.

**9. ప్రతిపక్ష పార్టీతో సంబంధాలు:-** ప్రతిపక్ష పార్టీ సభ్యులతో ముఖ్యమంత్రి మంచి సంబంధాలు కొనసాగించాలి. రాష్ట్రంలో ప్రధాన  సమస్యలను, అఖిలపక్ష సమావేశాలను ఏర్పాటు చేయడం వంటి చర్యల ద్వారా ప్రతిపక్షాలను విశ్వాసంలోనికి తీసుకోవాలి.

**10. రాజ్యాంగ సంబంధ విధులు:-** ముఖ్యమంత్రి పదవి రాజ్యాంగం నుంచి ఏర్పడతాయి. ముఖ్యమంత్రి తన అధికారాలను చెలాయించడంలో రాజ్యాంగ సూత్రాలకు కట్టుబడి రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలి.

**4. రాష్ట్ర మంత్రి మండలి అధికారాలను వివరించండి?**

రాష్ట్ర పరిపాలనలో మంత్రిమండలి గవర్నర్‌కు సలహాలు ఇచ్చి సహాయం చేయాలి. రాష్ట్ర మంత్రి మండలి అధికారాలను క్రింది విధంగా వివరించవచ్చు.

**1. విధానాల రూపకల్పన:-** రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన విధినాలను మంత్రిమండలి రూపొందిస్తుంది. ముఖ్యమంత్రి నాయకత్వాన మంత్రిమండలి సమావేశమై రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలను చర్చిస్తారు. ప్రభుత్వ విధానాల అమలుకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటారు.

**2. చట్టాలను రూపొందించడం:-** రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన చట్టాలను రూపొందిస్తుంది. మంత్రిమండలి ఆమోదం పొందిన తరువాత బిల్లును విధానసభలో ప్రవేశ పెట్టి ఆమోదం పొందుటకు కృషి చేస్తారు. గవర్నర్ ఆమోదంతో బిల్లు చట్టంగా మారుతుంది. అమలులో ఉన్న చట్టాలను మార్చడం, కాలం చెల్లిన చట్టాలను తొలగించండం, కొత్త చట్టాలను రూపొందించడం మంత్రిమండలి ముఖ్యవిధి.

**3. సుపరిపాలను అందించడం:-** మంత్రిమండలి వాస్తవ కార్యనిర్వాహక అధిపతి రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా మంత్రులు రాష్ట్ర పాలన సాగించాలి. సుపరిపాలనను అధించడానికి వివిధ అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను చేపట్టి అవి సక్రమంగా అమలైయ్యేందుకు చర్యలు తీసుకుంటుంది.

**4. నియామక అధికారాలు:-** రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని పదవుల నియామకంలో మంత్రిమండలి కీలక పాత్ర పోషిస్తుంది. ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ జనరల్, డైరెక్ట్ జరనరల్ పోలీస్, ముఖ్య కార్యదర్శులు, డిపాట్‌మెంట్ అధిపతులు మొదలగువారిని మంత్రిమండలి నియమిస్తుంది.

**5. ఆర్థిక అధికారాలు:-** రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలపై మంత్రిమండలి నియంత్రణ కలిగి ఉంటుంది. ప్రతి సంవత్సరం బడ్జెట్‌ను తయారు చేసి విధానసభకు సమర్పిస్తుంది. ప్రభుత్వం రాబడి వ్యయం, పెట్టుబడులు వంటి అంశాలపై నియంత్రణ కలిగి ఉంటారు.

**6. ఇరత విధులు:-** రాష్ట్ర మంత్రిమండలి రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయం, నీటిపారుదల, పరిశ్రమలు, రవాణా, విద్య, ప్రణాళికలు వంటి రంగాలలో అనేక పథకాలను అమలు చేస్తుంది. శాసనసభ సమావేశాలు లేని సమయంలో గవర్నర్ పేరుతో అత్యవసర ఆజ్ఞాలను జారీ చేస్తుంది.

**4. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి వివరించండి?**

రాష్ట్ర మంత్రిమండలి మూడంచెల వ్యవస్థ అందులో

1. కేబినెట్ మంత్రులు 2. స్టేట్ మంత్రులు 3. డిప్యూటి మంత్రులు ఉంటారు.

**1. కేబినెట్ మంత్రులు:-** రాష్ట్ర ప్రభుత్వంలోని హోం, ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయం, విద్య వంటి ప్రధాన శాఖలకు అధిపతులను కేబినెట్ మంత్రులు ఉంటారు. వీరు తమ శాఖలకు సంబంధించిన నిర్ణయాలను తీసుకొని అమలు చేయడంలో స్వతంత్రంగా వ్యవహరిస్తారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో మంత్రులు తరుచుగా సమావేశమై ప్రభుత్వ విధానాలను నిర్ణయిస్తారు.

**2. స్టేట్ మంత్రులు:-** తక్కువ ప్రాధాన్యత గల శాఖలకు వీరు మంత్రులుగా ఉంటారు. వీరు నేరుగా ముఖ్యమంత్రికి బాధ్యత వహిస్తారు.

**3. డిప్యూటి మంత్రులు:-** డిప్యూటి మంత్రులను కేబినెట్ మంత్రులుగా అనుబంధంగా నియమిస్తారు. వీరు కేబినెట్ మంత్రులు అప్పగించిన విధులను మాత్రమే నిర్వహిస్తారు. కేబినెట్ మంత్రి పని భారాన్ని తగ్గించడానికి వీరు సహాయపడతారు. వీరిని సహాయ మంత్రులు అని కూడా అంటారు.

**5. రాష్ట్రపతి మరిము గవర్నర్ మధ్యగల తేడాలను వివరించండి?**

| రాష్ట్రపతి | గవర్నర్ |
|---|---|
| 1) రాష్ట్రపతి ఎన్నుకోబడే వ్యక్తి | 1) గవర్నర్ నియమించే వ్యక్తి |
| 2) రాష్ట్రపతి పదవీకాలం 5 సంవత్సరాలు | 2) గవర్నర్ రాష్ట్రపతి సంతృప్తి మేరకు పదవిలో ఉంటాడు. |
| 3) రాష్ట్రపతిని మహాభియోగ తీర్మాణం ద్వారా తొలగిస్తారు. | 3) గవర్నర్‌ను సులభంగా తొలగించవచ్చు. |
| 4) రాష్ట్రపతికి సైనిక, దౌత్య సంబంధ అధికారాలు ఉంటాయి. | 4) గవర్నర్‌కు సైనిక, దౌత్య సంబంధ అధికారాలు ఉండవు. |
| 5) రాష్ట్రపతి క్షమాబిక్ష అధికారాలు సంపూర్ణమయినవి. మరణ శిక్షను రద్దు చేసే అధికారం కలదు. | 5) గవర్నర్ క్షమాబిక్ష అధికారాలు పరిమితమైనవి. |
| 6) రాష్ట్రపతికి 3రకాల అత్యవసర అధికారాలు ఉంటాయి. | 6) గవర్నర్‌కు ఎటువంటి అత్యవసర అధికారాలు ఉండవు. |
| 7) UPSC చెర్మన్ సభ్యులను తొలగించే అధికారం రాష్ట్రపతికి గలదు. | 7) రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ సభ్యులను తొలగించే అధికారం గవర్నర్‌కు లేదు. |
| 8) ఏబిల్లును రాష్ట్రపతి నిలుపుదల చేసే అవసరం లేదు. | 8) కొన్ని బిల్లులను గవర్నర్ రాష్ట్రపతి అనుమతి కోసం నిలుపుదల చేస్తాడు. |
| 9) రాష్ట్రపతి మంత్రిమండలి సలహాపై ఏ ఆర్డినెన్స్‌నైనా జారీ చేయవచ్చు. | 9) కొన్ని ఆర్డినెన్సులను జారీ చేయాలంటే రాష్ట్రపతి అనుమతి అవసరం. |

# 7. రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ

**1. విధాన సభ నిర్మాణం, అధికారాలు, విధులను వివరించండి?**

రాష్ట్ర శాసన నిర్మాణ శాఖలో విధాన సభను దిగువసభ అంటారు. సభ సభ్యులను MLA అంటారు. విధానసభలో సభ్యుల సంఖ్య 500 మించకుండా 60కి తగ్గకుండా ఉండాలి. విధాన సభ సభ్యుల సంఖ్య ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది.

**నిర్మాణం -** ప్రతి రాష్ట్రంలోని విధాన సభ సభ్యులు వయోజనులైన ఓటర్లచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడుతారు. విధానసభలో ఒక ఆగ్లోఇండియన్‌ను గవర్నర్ నియమిస్తాడు. విధానసభ సభ్యుల సంఖ్య ఆరాష్ట్ర జనాభా ఆధారంగా ఉంటుంది ఉత్తరప్రదేశ్ అత్యధికంగా 404 మంది శాసన సభ్యులను, సిక్కిం లాంటి చిన్న రాష్ట్రాలలో తక్కువగా 32 మంది సభ్యులను కలిగి ఉంది. విధాన సభలో కొన్ని స్థానాలను SC,ST ప్రతినిధులకు కేటాయించడం జరిగింది.

విధానసభ సభ్యుల అర్హతలు- విధానసభ సభ్యునిగా పోటీ చేయు వ్యక్తి క్రింది అర్హతలు కలిగి ఉండాలి.

1. భారతీయ పౌరుడై ఉండాలి.
2. 25 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి.
3. పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు కలిగి ఉండాలి.

విధాన సభ సభ్యునిగా ఎన్నికైన వ్యక్తి గవర్నర్ సమక్షంలో పదవీ ప్రమాణ స్వీకారం చేస్తాడు. విధానసభ కాలపరిమితి 5 సం॥లు విధానసభ కార్యక్రమాల నిర్వహణకు ఒకరు స్పీకరుగాను మరొకరిని డిప్యూటి స్పీకర్‌ను ఎన్నుకుంటారు. విధానసభ సమావేశాలు సంవత్సరానికి మూడు సార్లు జరుగుతుంది. అవి

1. బడ్జెట్ సమావేశాలు
2. వర్షాకాల సమావేశాలు
3. శీతాకాల సమావేశాలు

విధానసభకు హాజరు కావలసిన కనీస సభ్యుల సంఖ్యను కోరం అంటారు. ఇది 1/10వ వంతు.

విధానసభ అధికారాలు - విధానసభ క్రింది అధికారాలు కలిగి ఉంటుంది.

**1. శాసన అధికారాలు:-** విధానసభ ప్రధాన విధి శాసనాల రూపకల్పన. విధానసభకు రాష్ట్రజాబితా, ఉమ్మడి జాబితాలోని అంశాలపై చట్టాలను రూపొందించవచ్చు. విధానసభ సమావేశాలు లేని సమయంలో గవర్నర్ జారీ చేసిన ఆర్డినెన్సులను ఆమోదిస్తుంది. ఆర్థిక బిల్లులను విధానసభలోనే ప్రవేశపెట్టాలి. శాసనసభ ఆమోదించిన బిల్లును గవర్నర్ ఆమోదం కోసం పంపుతారు. విధానసభ ఆమోదించిన బిల్లులను విధాన పరిషత్ తిరస్కరిస్తే బిల్లు ఆమోదం కోసం ఉభయసభల సంయుక్త సమావేశంలో అవకాశం లేదు. ఈ సందర్భంలో విధానసభ నిర్ణయం చెలామణి అవుతుంది.

**2. కార్యనిర్వాహక అధికారాలు:-** మంత్రిమండలిని నియంత్రించే అధికారం విధానసభకు కలదు. ముఖ్యమంత్రి మంత్రిమండలి వ్యక్తిగతంగా, సమిష్టిగా విధానసభకు బాధ్యత వహిస్తారు విశ్వాసం ఉన్నతంతవరకే రాష్ట్రమంత్రి మండలి అధికారంలో ఉంటుంది. అవిశ్వాస తీర్మానం, ప్రశ్నలు, అనుబంధ ప్రశ్నలు వంటి సాధనాల ద్వారా విధాన సభ మంత్రిమండలిని నియంత్రిస్తుంది.

**3. ఆర్థిక అధికారాలు:-** విధానసభ కొన్ని ఆర్థిక అధికారాలను కలిగి ఉంటుంది. ఆర్థికబిల్లులను బడ్జెట్‌ను విధానసభలోనే ప్రవేశపెట్టాలి. విధానసభ ఆమోదించిన ఆర్థిక బిల్లులను విధాన పరిషత్ 14 రోజుల లోపు ఆమోదించాలి. ఒకవేళ ఆమోదించకుంటే విధాన పరిషత్ ఆమోదించినట్లు భావించి ఆ బిల్లులను గవర్నర్ ఆమోదం కోసం పంపబడుతుంది.

**4. ఎన్నిక అధికారాలు:-** విధానసభ సభ్యులు రాష్ట్రపతి ఎన్నికలోను రాజ్యసభ సభ్యుల ఎన్నికలోను పాల్గొంటారు. విధాన పరిషత్‌కు 1/6వ వంతు సభ్యులను ఎన్నుకుంటారు విధానసభ కార్యక్రమాల నిర్వహణకు తమలో ఒకరిని చైర్మన్‌గాను, వేరొకరిని డిప్యూటి చైర్మన్‌గా ఎన్నుకుంటారు.

**2. విధాన పరిషత్ నిర్మాణం అధికారాలు వివరించండి?**

విధాన పరిషత్ రాష్ట్ర శాసన నిర్మాణశాఖలో ఎగువసభ దీని సభ్యులను MLC అంటారు. ప్రస్తుతం భారతదేశంలో ఏడు రాష్ట్రాలలో విధాన పరిషత్‌లు ఉన్నాయి. విధాన పరిషత్ సభ్యుల సంఖ్య 40 మందికి తగ్గకుండా విధానసభ సభ్యులలో 1/3వ వంతుకు మించకుండా ఉండాలి.

**<u>నిర్మాణం -</u>** విధాన పరిషత్ సభ్యులు పరోక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకోబడుతారు, వారు 5 విధానాలుగా ఎన్నుకోబడతారు.

1. మొత్తం సభ్యులలో 1/3వ వంతు సభ్యులు స్థానిక సంస్థలైన పురపాలక సంఘాలు, జిల్లా పరిషత్ మొదలగు సంస్థల ప్రతినిధులు ఎన్నుకుంటారు.
2. 1/3వ వంతు సభ్యులను విధానసభ సభ్యులు ఎన్నుకుంటారు.
3. 1/12వ వంతు సభ్యులను పట్టభద్రులు ఎన్నుకుంటారు.
4. 1/12వ వంతు సభ్యులను ఉపాధ్యాయులు ఎన్నుకుంటారు.
5. 1/6వ వంతు సభ్యులను సాహిత్యం, కళలు, సేవలకు సంబంధించిన ప్రత్యేక పరిజ్ఞానం కలవారిని గవర్నర్ నియమిస్తాడు.

**<u>అర్హతలు -</u>** విధాన పరిషత్ సభ్యునిగా పోటిచేయు వ్యక్తికి క్రింది అర్హతలు ఉండాలి.

1. భారత పౌరుడై ఉండాలి.
2. 30సం॥ వయస్సు నిండి ఉండాలి.
3. పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలు కలిగి ఉండాలి.

విధాన పరిషత్ శాశ్వత సభ మొత్తం సభ్యులలో 1/3వ వంతు సభ్యులు ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి పదవీ విరమణ చేస్తారు. సభ్యుడి కాలపరిమితి 6సం॥లు విధాన పరిషత్ సమావేశాలను నిర్వహించుటకు చైర్మన్, డిప్యూటి చైర్మన్ ఉంటారు.

**<u>విధాన పరిషత్ అధికారాలు -</u>** విధాన పరిషత్ క్రింద తెలిపిన అధికారాలు కలిగి ఉంది.

**1. శాసన నిర్మాణ అధికారాలు:-** విధానసభతో పోల్చినప్పుడు విధాన పరిషత్‌కు తక్కున అధికారాలు ఉన్నాయి. సాధారణ బిల్లులను ఏ సభలో అయిన ప్రవేశ పెట్టవచ్చు. ఉభయసభల ఆమోదంతో బిల్లులను గవర్నర్‌కు పంపబడుతుంది. విధానసభ ఆమోదించించిన బిల్లులను తిరస్కరించుటకు, పున:పరిశీలనకు పంపుటకు విధాన పరిషత్‌కు అధికారం కలదు. బిల్లు ఆమోదం విషయంలో రెండు సభల మధ్య ఏకాభిప్రాయం లేకపోతే విధానసభ నిర్ణయం అంతిమం.

**2. కార్యనిర్వాహక అధికారాలు:-** విధానసభతో పోల్చినప్పుడు విధాన పరిషత్‌కు తక్కువ అధికారాలు ఉన్నాయి. విధాన పరిషత్ మంత్రిమండలి భవిష్యత్తును నిర్ధారించలేదు. అయినప్పటికి ప్రశ్నలు, అనుబంధ ప్రశ్నలు సావధాన తీర్మానం ద్వారా మంత్రిమండలిని ప్రభావితం చేస్తుంది.

**3. ఆర్థిక అధికారాలు:-** ఆర్థిక అధికారాలలో కూడా విధాన పరిషత్‌కు పరిమిత అధికారాలు ఉన్నాయి. ఆర్థిక బిల్లులను విధాన సభలోనే ప్రవేశ పెట్టాలి ఆర్థిక బిల్లులను విధాన పరిషత్ 14 రోజులలో ఆమోదించాలి. వీటిని తిరస్కరించే అధాకారం విధాన పరిషత్‌కు లేదు ఒకవేళ 14 రోజులలో ఆమోదించకపోతే ఉభయసభల ఆమోదం పొందినట్లుగా భావించి గవర్నర్ ఆమోదం కోసం పంపబడుతుంది.

**4. ఎన్నికల అధికారాలు:-** విధాన పరిషత్ సమావేశాలను నిర్వహించుటకు తమలో ఒకరిని చైర్మన్‌గాను, వేరొకరిని డిప్యూటి చైర్మన్‌గాను ఎన్నుకుంటుంది.

**3. విధానసభ స్పీకర్ అధికారాలను వివరించండి?**

విధానసభ స్పీకర్ అధికారాలు లోక్‌సభ స్పీకర్ అధాకారాలను పోలి ఉంటాయి. వీటిని క్రింది విధముగా వివరించవచ్చు.

1. విధానసభ సమావేశాలకు స్పీకర్ అధ్యక్షత వహిస్తాడు. సభా కార్యక్రమాలను అత్యంత సమర్ధవంతంగా నిర్వహిస్తాడు.
2. సభలో వివిధ అంశాలపై చర్చించుటకు తగిన సమయం కేటాయిస్తాడు.
3. సభలో నియమ నిబంధనల గూర్చి వివరిస్తాడు.
4. వివిధ బిల్లులపై ఒటింగ్ జరిపి ఫలితాలను ప్రకటిస్తాడు.
5. ఏదైన ఒక బిల్లు ఆమోదం విషయంలో ప్రతిష్టంబన ఏర్పడితే తన నిర్ణయిక ఓటును వినిమోగిస్తాడు.
6. కోరం లేని సందర్భంలో సభను వాయిదా వేస్తాడు.
7. సభలో సభ్యుల గౌరవానికి భంగం కలిగించే వాఖ్యలను రికార్డుల నుండి తొలగిస్తాడు.
8. సభలో సభ్యులు ప్రసంగించేందుకు అవకాశం ఇస్తాడు.
9. సభ్యుల రాజీనామాలను ఆమోదించుటకు, తిరస్కరించుటకు స్పీకర్‌కు అధికారం కలదు.
10. శాసనసభ కమిటీలకు చైర్మన్‌లను నియమించి వాటి పనితీరును పర్యవేక్షిస్తాడు.
11. సభలో ప్రవేశ పెట్టిన బిల్లు సాదారణ బిల్లా లేక ఆర్థిక బిల్లా అని నిర్ణయించడంలో అంతిమ అధికారం కలిగి ఉంటాడు.

**4. అంచనాల కమిటీ గురించి వ్రాయండి?**

అంచనాల కమిటీలో 20 మంది సభ్యులు ఉంటారు. వీరిలో విధానసభ నుంచి 15 మంది, విధాన పరిషత్ నుంచి 5 మంది సభ్యులు ఉంటారు. వీరి పదవీకాలం 1 సం॥, దీని విధులు లోక్‌సభ అంచనాల కమిటీ విధులను పోలి ఉంటాయి.

**<u>విధులు -</u>**

1. ప్రభుత్వ వ్యయాన్ని నియత్రించడం.
2. ప్రభుత్వ అంచనాల విషయంలో పరిపాలన సామర్థ్యం పెంపునకు తగిన సూచనలు చేయడం.
3. ప్రభుత్వ పాలన సామర్థ్యాన్ని, ఆదాను పెంపొందించుటకు విధానాలను సూచించడం.
4. విధానసభకు అంచనాలు సమర్పించే పద్ధతిపై సలహా ఇవ్వడం.

**5. ప్రభుత్వ ఖాతాల కమిటీ గురించి వివరించండి? ( రాష్ట్రం)**

ప్రభుత్వ ఖాతాల కమిటీలో 20 మంది సభ్యులు ఉంటారు. ఇందులో విధానసభ సభ్యులు 15 మంది విధాన పరిషత్ సభ్యులు 5 మంది ఉంటారు. వీరి పదవీకాలం 1 సంవత్సరం.

ప్రభ్యుత ఖాతాల కమిటీ క్రింది విధులను నిర్వహిస్తుంది.

1. ఈ కమిటీ ప్రభుత్వ ఖాతాలను పరిశీలిస్తుంది బడ్జెట్ ద్వారా కేటాయించిన నిధులు సక్రమంగా వినియోగించినది లేనిది నిర్థారిస్తుంది.
2. కంట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ సమర్పించిన నివేదికలను తనిఖీ చేస్తుంది.
3. ప్రభుత్వ ఖాతాల నిర్వహణలో ఏదైన లోపాలు ఉంటే వాటిని విధానసభ దృష్టికి తెస్తుంది.
4. ప్రభుత్వ ఖాతాలు, ఆదాయ వ్యయాలు, లాభనష్టాలకు సంబంధించిన అంశాలను పరిశీలిస్తుంది.

# 8. రాష్ట్ర న్యాయశాఖ

**1. హైకోర్టు అధికారాలను, విధులను వివరించండి?**

భారత రాజ్యాంగం ప్రతి రాష్ట్రానికి ఒక హైకోర్టును ఏర్పాటు చేసినది. 1956లో చేసిన 7వ రాజ్యాంగ సవరణ అనుసరించి 2 లేదా 3 రాష్ట్రాలకు కేంద్రపాలిత ప్రాంతాలకు ఉమ్మడి హైకోర్టును ఏర్పాటు చేయుటకు పార్లమెంటుకు అధికారం కలదు. రాజ్యాంగంలోని 6వ భాగం 214 నుంచి 231 వరకు గల అధికరణాలు రాష్ట్ర హైకోర్టు నిర్మాణం, అర్హతలు, అధికారాల గురించి తెలియజేస్తాయి.

నిర్మాణం - ప్రతి హైకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి కొందరు ఇతర న్యాయమూర్తులు ఉంటారు. వీరిని రాష్ట్రపతి నియమిస్తాడు.

**అర్హతలు -** హైకోర్టు న్యాయమూర్తులు క్రింది అర్హతలు కలిగి ఉండాలి.

1. భారత పౌరడై ఉండాలి.
2. కేంద్ర, రాష్ట్ర న్యాయ సర్వీసులలో 10సంవత్సరాలు న్యాయమూర్తిగా లేదా రెండు అంతకన్న ఎక్కువ హైకోర్టులలో 10 సంవత్సరాలు న్యాయవాదిగా అనుభం ఉండాలి.

**హైకోర్టు అధికారాలు -** హైకోర్టు క్రింది అధికారాలను కలిగి ఉండాలి.

**1. ప్రారంభ అధికార పరిధి:-** భారతదేశంలో ప్రతి హైకోర్టు క్రింద విషయాలలో ప్రారంభ అధికారం కలిగి ఉండి వీటిలో వివాహం, వీలునామా, విడాకులు, కంపెనీ చట్టం, కోర్టు దిక్కరణ, రెవెన్యూ వివాదాలు మొదలైనవి ఉన్నాయి. ప్రాథమిక హక్కుల రక్షణ కొరకు హైకోర్టు రిట్లను జారీచేసే అధికారం కలిగి ఉంది. పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర శాసన సభ్యులు ఎన్నికల వివాదాలు కూడా హైకోర్టు పరిధిలోనే పరిష్కరించబడతాయి.

**2. అప్పీల విచారణ పరిధి:-** క్రింది కోర్టు తీర్పులపై వచ్చే అప్పీళ్ళను హైకోర్టు విచారణకు స్వీకరిస్తుంది.

**1. సివిల్ విచారణ పరిధి:-** హైకోర్టుకు వచ్చే సివిల్ వివాదాలు మొదటి అప్పీలు లేదా రెండవ అప్పీలుగా ఉంటాయి. ఎదైన వివాదం విలువ 2,50,0000/-లు లేదా అంచనాకు మించి ఉంటే అటువంటి వివాదాలపై క్రింది కోర్టులు ఇచ్చిన తీర్పులపై వచ్చే అప్పీళ్ళను విచారణకు స్వీకరిస్తుంది. క్రింది కోర్టు తీర్పులపై జిల్లా కోర్టు విభేదిస్తేఅటువంటి వివాదాలను హైకోర్టు రెండవ అప్పీలుగా స్వీకరిస్తుంది.

**2. క్రిమినల్ కేసులు:-** జిల్లా సెషన్స్‌కోర్టు 7 సంIIలు పైబడి శిక్ష విధించిన కేసులలో అప్పీళ్ళను హైకోర్టు విచారణకు స్వీకరిస్తుంది అలాగే మరణశిక్ష విధించిన సెషన్స్‌కోర్టు తీర్పులన్ని హైకోర్టు ఆమోదం కోసం నివేదించబడతాయి. అలాగే రాజ్యాంగ వ్యాఖ్యానాలకు సంబంధించిన అంశాలపై హైకోర్టు విచారణకు స్వీకరిస్తుంది.

**3. కోర్ట్ ఆఫ్ రికార్డ్:-** రాష్ట్ర హైకోర్టు కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా వ్యవహరిస్తుంది. హైకోర్టు ఇచ్చిన తీర్పులు, నిర్ణయాలు రికార్డుల రూపంలో భద్రపరుస్తుంది. ఇవి క్రింది కోర్టులకు మార్గదర్శకాలుగా ఉంటాయి. వాటిని ఇతర న్యాయస్థానాలు ప్రశ్నించకూడదు వ్యక్తులు గాని, సంస్థలు కాని కోర్టు దిక్కారానికి పాల్పడితే వారిని విచారించి శిక్షస్తుంది.

**4. న్యాయ సమీక్ష:-** హైకోర్టు న్యాయసమీక్ష అధికారం కలిగి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే చట్టాలు రాజ్యాంగ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని ప్రకటించే అధికారం హైకోర్టుకు ఉంటుంది. పౌరుల ప్రాథమిక హక్కులలో సహా రాజ్యాంగ సంబంధమైన వివిధ అంశాలపై హైకోర్టు న్యాయసమీక్ష అధికారం కలిగి ఉంది.

**5. సర్టిఫికేషన్ అధికారం:-** హైకోర్టు ఇచ్చిన తీర్పులపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు. అటువంటి అప్పీళ్ళను సర్టిఫై చేసే అధికారం హైకోర్టుకు ఉంది.

**6. సలహా పూర్వక అధికారాలు:-** న్యాయ సంబంధ విషయాలలో హైకోర్టు గవర్నర్‌కు సలహా ఇస్తుంది. జిల్లా న్యాయమూర్తుల నియామకం, పదోన్నతి, బదిలీలు మొదలగు అంశాలలో సలహా ఇస్తుంది. జిల్లా న్యాయస్థానలలో ఏర్పడే ఖాళీల భర్తీ విషయంలో సర్వీసు కమీషన్‌కు సలహా ఇస్తుంది. న్యాయ ప్రాధాన్యత గల అంశాలపై క్రింది కోర్టులకు సలహా ఇస్తుంది.

**3. పరిపాలన సంబంధమైన విధులు:-** హైకోర్టు క్రింది పరిపాలన విధులను నిర్వహిస్తుంది.

1. హైకోర్టు రాష్ట్రంలోని అన్ని న్యాయస్థానాల ట్రిబునల్స్‌పై పర్యవేక్షన అధికారం కలిగి ఉంటుంది.
2. దిగువ కోర్టులు సమర్ధవంతంగా పనిచేయుటకు నియమ నిబంధనలు రూపొందిస్తుంది.
3. కొన్ని ప్రత్యేక సందర్భంలో కేసులను ఒక కోర్టు నుండి వేరొక కోర్టుకు బదిలీ చేస్తుంది.
4. దిగువ న్యాయస్థానాల రికార్డులను, పత్రాలను తనఖీ చేసే అధికారం హైకోర్టుకు కలదు.
5. హైకోర్టు తన పరిధిలోని ఉద్యోగుల జీతభత్యాలను, సర్వీసు నిబంధనలను రూపొందిచే అధికారం కలిగి ఉంటుంది.
6. రాజ్యాంగ సంబంధ వివాదాలను విచారణ కొనసాగించుటకు లేదా నిలిపి వేయుటకు అధికారం కలిగి ఉంటుంది.

**4. ఇతర విధులు:-**

1. హైకోర్ట ఏ జిల్లాలో ఉంటుందో ఆ జిల్లా కోర్టుగా కూడ వ్యవహరిస్తుంది.
2. గవర్నర్ పదవి ఖాళీ ఏర్పాడితే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తాత్కాలిక గవర్నర్‌గా వ్యవహరిస్తాడు.
3. హైకోర్టు కూడ ప్రజా ప్రయోజన వ్యాఖ్యాలను అనుమతిస్తుంది.

**2. జిల్లా న్యాయ వవస్థపై ఒక వ్యాసం రాయండి?**

ప్రతి రాష్ట్రంలో దిగువన సబార్డినేట్ కోర్టుల వ్యవస్థ ఉంటుంది. రాజ్యాంగంలోని IVవ భాగంలో 233 నుంచి 237 వరకు గల ప్రకరణలు సబార్డినేట్ కోర్టుల గురించి పేర్కొన్నాయి.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సలహాపై గవర్నర్ జిల్లా జడ్జీలను నియమిస్తాడు ఇతడు జిల్లాలో అత్యున్నత న్యాయాధికారి సివిల్ మరియు క్రిమినల్ అంశాలలో ప్రారంభ అధికార పరిధి, అప్పీళ్ళ విచారణ పరిధి కలిగి ఉంటాడు.

రాష్ట్రంలో రెండు రకాల సబార్డినేట్ కోర్టులు ఉంటాయి. అవి

1. సివిల్ కోర్టులు 2. క్రిమినల్ కోర్టులు

**1. సివిల్ కోర్టులు:-** సివిల్ సంబంధమైన వివాహం, విడాకులు, వారసత్వం, వ్యాపారం మొదలగు సివిల్ కేసులను సివిల్ కోర్టులు విచారణకు స్వీకరిస్తాయి. జిల్లా జడ్జి జిల్లా సివిల్‌కోర్టుకు అధిపతిగా వ్యవహరిస్తాడ. జిల్లా సివిల్ కోర్టుకు దిగువన సీనియర్ సివిల్ జడ్జి కోర్టులు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు ఉంటాయి. సబార్డినేట్ కోర్టులలో దిగువ పేర్కొన్న న్యాయాధికారాలు ఉంటారు.

| | | |
|---|---|---|
| 1. ప్రిన్సిపల్ జిల్లా జడ్జి | - | 10 లక్షలు అంతకు మించి ఆస్తి విలువ కలిగిన వివాదాలు |
| 2. కుటుంబ కోర్టు జడ్జి | - | జిల్లా జడ్జి కేడర్ కలిగిన న్యాయధికారులు |
| 3. SC, ST చట్టం కోర్టు జడ్జి | - | జిల్లా మొత్తానికి ఒక న్యాయస్థానం |
| 4. సీనియర్ సివిల్ కోర్టు జడ్జి | - | 1 లక్ష నుంచి 10 లక్షలలోపు ఆస్తి విలువ వివాదాలు |
| 5. జూనియర్ సివిల్ కోర్టు జడ్జి | - | 1 లక్ష లోపు ఆస్తి విలువ గల వివాదాలు |

జిల్లాలో క్రింది స్థాయిలో న్యాయ పంచాయితీలు, గ్రామ కచేరీలు, అదాలత్ పంచాయితీలు ఉంటాయి.

**2. క్రిమినల్ కోర్టులు:-** జిల్లా సెషన్స్ కోర్టు అత్యున్నత క్రిమినల్ కోర్టు ఇది జిల్లా స్థాయిలో అత్యున్నత న్యాయస్థానం. ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రోసీజర్ కోడ్‌లోని అంశాల ఆధారంగా సెషన్స్ జడ్జి తీరునిస్థాడు. జిల్లా స్థాయిలో క్రింది పేర్కొన్న న్యాయమూర్తులు క్రిమినల్ కేసులను విచారిస్తారు.

1. జిల్లా సెషన్స్ జడ్జి
2. సీనియర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి
3. జూనియర్ సివిల్ జడ్జి
4. సెషన్స్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్

ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి జిల్లా సెషన్స్ జడ్జిగా వ్యవహరిస్తాడు. హత్యకేసులు, మోటారు చోరీ కేసులను విచారించి జీవిత ఖైదు లేదా మరణశిక్ష విధిస్తాడు.

సీనియర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, ఐదు నుంచి ఏడు సం॥ల వరుకు జైలు శిక్ష విధించవచ్చు.

జూనియర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, 3 సం॥లోపు జైలు శిక్ష విధించవచ్చు.

సెషన్స్ జ్యుడీసియల్ మెజిస్ట్రేట్ ప్రతి పట్టణంలో ఏర్పాటు చేస్తారు. ఇవి చిల్లర కేసులను విచారించి 500/- లోపు జరిమానా, ఆరు నెలలు జైలు శిక్ష విధించవచ్చు.

**3. హైకోర్టు నిర్మాణం వివరించండి?**

ప్రతి హైకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, కొందరు ఇతర న్యాయమూర్తులు ఉంటారు. వీరు రాష్ట్రపతి చేత నియమించబడుతారు. న్యాయమూర్తులు విధులు నిర్వహించలేని పరిస్థితులలో రాష్ట్రపతి తాత్కాలిక న్యాయమూర్తులను నియమించవచ్చు. రాజ్యాంగం హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యపై స్పష్టత ఇవ్వలేదు. హైకోర్టుల పనిభారాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రపతి హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను నిర్ణయిస్తాడు.

**4. రాష్ట్ర అడ్వకేట్ జనరల్ అధికారుల విధులను చర్చించండి?**

రాజ్యాంగం ప్రకారం ప్రతి రాష్ట్రంలో ఒక అడ్వకేట్ జనరల్ పదవి ఏర్పాటు అయిది ఈ పదవి భారత అటార్నీ జనరల్ పదవిని పోలి ఉంటుంది. ఇతడు రాష్ట్రంలో ఉన్నత న్యాయ అధికారిగా వ్యవహరిస్తాడు.

రాజ్యాంగంలోని 65వ ప్రకరణ ప్రకారం రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను గవర్నర్ నియమిస్తాడు.

**<u>అర్హతలు</u>**

1. అడ్వకేట్ జనరల్‌గా నియమించబడు వ్యక్తి భారత పౌరడై ఉండాలి.
2. ఏదైన న్యాయ వ్యవస్థలో ముఖ్య పదవిలో 10 సంవత్సరల అనుభవం కలిగి ఉండాలి. లేదా ఏదైన హైకోర్టులో 10 సంవత్సరములు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
3. హైకోర్టు న్యాయమూర్తిగా నియమిమచబడుటకు కావలసిన అర్హతలు కలిగి ఉండాలి.

గవర్నర్ సంతృప్తిగా ఉన్నంతకాలం అడ్వకేట్ జనరల్ పదవిలో ఉంటాడు.

**<u>అధికారాలు</u>**

1. గవర్నర్ కోరిక మేరకు న్యాయపరమైన అంశాలపై ప్రభుత్వానికి సలహా ఇస్తాడు.
2. న్యాయ సంబంధమైణ ఇతర విధులను నిర్వహిస్తాడు.
3. రాజ్యాంగం నిర్ధేశించిన విధులను నిర్వహిస్తాడు.
4. తన బాధ్యతల నిర్వహణలో అడ్వకేట్ జనరల్ ఏ న్యాయస్థానంలోనైనా రాష్ట్ర ప్రభుత్వం తరుపున హాజరు అవుతాడు.
5. రాష్ట్ర శాసనసభా కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడే హక్కు కలిగి ఉంటాడు.
6. రాష్ట్ర శాసనసభ స్థాయి సంఘాల సమావేశానికి హాజరు అవుతాడు.

# ౨. కేంద్ర - రాష్ట్ర సంబంధాలు

**1. భారతదేశంలో కేంద్ర - రాష్ట్ర సంబంధాలను వివరించండి?**

భారతదేశంలో సమాఖ్య విధానం కలిగి ఉండటం వలన కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలను విభజించనారు. రాజ్యాంగంలోని 11, 12వ భాగంలో కేంద్ర, రాష్ట్రల మధ్య గల అధికారాల విభజన గురించి పేర్కొన్నారు.

భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర సంబంధాలను 3 భాగాలుగా చర్చించవచ్చు.

1. శాసన సంబంధాలు 2. పరిపాలన సంబంధాలు 3. ఆర్థిక సంబంధాలు

**1. శాసన సంబంధాలు:-** రాజ్యాంగంలోని 11వ భాగంలోని 245 నుంచి 255 ప్రకరణలు కేంద్ర, రాష్ట్రాల మధ్య గల శాసన సంబంధాలను తెలియజేస్తాయి. కేంద్ర రాష్ట్ర సంబంధాలను ప్రాదేశిక పరిధి విషయ పరిధి ప్రాతిపదికగా విభజించవచ్చు.

**(a)ప్రాదేశిక పరిధి:-**

1. పార్లమెంటు భారతదేశ మొత్తానికి లేదా కొంత ప్రాంతానికి కొన్ని చట్టాలను చేయవచ్చు.
2. కేంద్ర పాలిత ప్రాంతలకు కూడ పార్లమెంటు చట్టాలను చేస్తుంది.
3. కేంద్ర జాబితాలోని ఏ అంశం పైన అయినా చట్టాలను చేయు అధికారం పార్లమెంటుకు కలదు.
4. ఉమ్మడి జాబితాలోని అంశాలపై చట్టం చేయు అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభకు కలదు.
5. రాష్ట్ర జాబితాలోని అంశాలపై చట్టం చేయు అధికారం రాష్ట్ర శాసనసభకు కలదు.
6. మూడు జాబితాలలో లేని ఏ అంశంపైన అయినా చట్టం చేయు అధికారం పార్లమెంటు కలదు.
7. కొన్ని ప్రత్యేక సందర్భాలలో రాష్ట్ర జాబితాలోని అంశాలపై చట్టం చేయు అధికారం పార్లమెంటుకు కలదు. ఉదా: జాతీయ ప్రాధాన్యత గల అంశాలు, జాతీయ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు రాష్ట్రాల స్వయంగా కోరినప్పుడు అంతర్జాతీయ ఒప్పందాలు అమలు చేయునప్పుడు.

**(b)విషయ పరిధి:-** భారత రాజ్యాంగం కేంద్ర రాష్ట్ర సంబంధాలను 4 రకాలుగా విభజించినది. అవి కేంద్ర జాబితా 2. రాష్ట్ర జాబితా 3. ఉమ్మడి జాబితా 4. అవశిష్ట అంశాలు

**1. కేంద్ర జాబితా:-** కేంద్ర జాబితాపై చట్టాలు చేయు అధికారం పార్లమెంటుకు మాత్రమే కలదు. ఇందులో ప్రస్తుతం 100 అంశాలు కలవు ఉదా: యుద్ధం, శాంతి, కరెన్సీ, నౌకాయానం, విమానయానం, రైల్వేలు మొదలగునవి.

**2. రాష్ట్ర జాబితా:-** సాధారణ పరిస్థితులలో రాష్ట్ర జాబితాపై చట్టాలు చేయు అధికారం రాష్ట్ర శాసనసభకు కలదు. ఇందులో 62 అంశాలు ఉన్నాయి. ఉదా: శాంతిభద్రతలు, పోలిసులు, వ్యవసాయం, నీటిపారుదల, ప్రజా ఆరోగ్యం మొదలగునవి.

**3. ఉమ్మడి జాబితా:-** ఈ జాబితాలోని అంశాలపై చట్టాలు చేయు అధికారం పార్లమెంటు మరియు శాసనసభకు అధికారం కలదు. ఇందులో 52 అంశాలు కలవు ఉదా: అడవులు, జనాభా నియంత్రణ, విద్య, వివాహం, విడాకులు మొదలగునవి.

**2. పరిపాలన సంబంధాలు:-** భారత రాజ్యాంగంలోని 256 నుంచి 263 వరకు గల అధికణాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాలనా సంబంధాల గురించి తెలియజేస్తాయి.

**సాధారణ పరిస్థితులు** - క్రింది విషయాలలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన ఆదేశాలు జారీ చేయవచ్చును.

1. కేంద్ర చట్టాలకు అనుగుణంగా రాష్ట్రాలు తమ చట్టాలకు అమలు చేయాలి.

2. కేంద్ర ప్రభుత్వ చట్టాలకు రాష్ట్ర కార్యనిర్వాహక అధికారాలు అవరోధం కలిగించకూడదు.

3. సైనిక దళాలకు అవసరమైన కమ్యూనికేషన్లు వంటిని నిర్వహించడం.

4. రాష్ట్రాల పరిధిలో ఉండే రైల్వేల పరిరక్షణ.

5. హిందీ భాష అభివృద్ధికి ఆదేశాలు జారీ చేయడం.

6. షెడ్యూల్ కులాలు, తెగల అభివృద్ధికి రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయడం.

7. హైకోర్టు న్యాయమూర్తులు, పబ్లిక్ సర్వీసు కమీషన్ సభ్యులు కేంద్రంచే నియమించబడు రాష్ట్రంలో బాధ్యతలను నిర్వహించడం.

8. రాష్ట్రాల మధ్య వచ్చే నదీజలాల వినియోగం, సరిహద్దు వివాదాల పరిష్కారానికి పార్లమెంటు చట్టాలు చేయవచ్చు.

9. రాష్ట్రాల మధ్య వచ్చే సమస్యల పరిష్కారానికి అంతర్ రాష్ట్ర మండలిని రాష్ట్రపతి ఏర్పాటు చేస్తాడు.

10. ఏదైన రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం విఫలం అయినప్పుడు ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధిస్తుంది.

11. రాష్ట్రంలో పనిచేసే అఖిల భారత సర్వీసు ఉద్యోగుల నియమాకాలు, క్రమబద్ధీకరణ సర్వీసు నిబంధనలను కేంద్రం రూపొందిస్తుంది.

12. రాష్ట్రాలలో శాంతి భద్రతలు విఫలం అయినప్పుడు కేంద్రం తన బుణాలను రాష్ట్రాలకు పంపిస్తుంది.

13. రాష్ట్రాలలో ఎన్నికలను నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ బద్ధ ఎన్నికల కమీషన్‌ను కేంద్రం నియమిస్తుంది.

**అత్యవసర పరిస్థితులు -** జాతీయ అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కేంద్రం ఆధీనంలో పనిచేస్తాయి. రాష్ట్రపతి పాలన అమలులో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వ అధికారాలను కేంద్రం తరుపున గవర్నర్ చెలాయిస్తాడు. ఆర్థిక అత్యవసర పరిస్థితులలో కేంద్రం రాష్ట్రాలకు ఆర్థిక విషయాలలో కొన్ని షరతులు పాటించమని ఆదేశించవచ్చు.

**3. ఆర్థిక సంబంధాలు:-** భారత రాజ్యాంగంలోని 12వ భాగంలో 265 నుంచి 293 వరకు గల అధికరణాలు ఆర్థిక సంబంధాల గురించి వివరిస్తాయి.

**1. కేంద్రం విధించే పన్నులు మరియు సుంకాలు:-** కొన్ని రకాల పన్నులను కేంద్రం మాత్రమే విధిస్తుంది. ఉదా: దిగుమతి సుంకాలు, పొగాకు, జనపనారపై సుంకం, కార్పోరేషన్ పన్ను, రైల్వేలు, తంతితపాల.

**2. రాష్ట్రం విధించి ఉపయోగించే పన్నులు:-** కొన్ని రకాల పన్నులను రాష్ట్రం విధించి వసూలు చేస్తాయి. ఉదా: భూమిశిస్తు, విద్యుత్ వినియోగం, అమ్మకం పన్ను, మద్యపానంపై పన్ను.

**3. కేంద్రం విధించి రాష్ట్రాలు ఉపయోగించే పన్నులు:-** కొన్ని పన్నులను కేంద్రం విధిస్తుంది. రాష్ట్రాలు ఉపయోగించుకుంటాయి. చెక్కులు, ప్రామిసరీనోటులు, కంపెనీ వాటాల బదలాయింపు టాయ్‌లెట్ సంబంధ వస్తువులపై ఎక్సైజ్ డ్యూటీలు మొదలైనవి.

**4. కేంద్రం విధించి సేకరించి, రాష్ట్రాలకు పంపణీ చేసే పన్నులు:-** క్రింది పన్నులను కేంద్రం విధించి సేకరించి రాష్ట్రాలకు పంపిణీ చేస్తుంది. రైల్వే చార్జీలు, వస్తువుల రవాణా ద్వారా వచ్చే ఆదాయంపై పన్ను, వ్యవసాయేతర ఆస్తిపై ఎస్టేట్ సుంకం.

**5. కేంద్రం విధించి మరియు వసూలు చేసి కేంద్ర, రాష్ట్రాల మధ్య పంపిణీ చేసే పన్నులు:-** ఈ పన్నులను కేంద్రం విధించి వసూలు చేసి రాష్ట్రాలతో కలసి పంచుకుంటుంది. ఉదా: వ్యవసాయేతర ఆదాయంపై పన్ను.

**6. రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే నిధులు మరియు అప్పులు:-** వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం కేంద్రం రాష్ట్రాలకు సహాయ నిధులు అందజేస్తుంది. ఉదా: SC, ST తెగల సంక్షేమం కోసం, జనుము, ఆధాతిర ఎగుమతి సుంకాలు, వరదలు, భూకంపాలు, కరువు కాటకాలు వంటి ప్రకృతి ఉపద్రవాలు సంబవించినప్పుడు కేంద్రం రాష్ట్రాలకు సహాయక నిధులు అందిస్తుంది.

**7. ఋణం:-** రాజ్యాంగానికి లోబడి కేంద్రం రాష్ట్రాలకు ముందస్తుగా అప్పులు ఇస్తుంది.

**8. అత్యవసర పరిస్థితులలో:-** ఆర్థిక అత్యవసర పరిస్థితులలో రాష్ట్రపతి రాష్ట్రాలకు ఆర్థిక విషయాలకు సంబంధించి ఆదేశాలు జారీచేయవచ్చు. రాష్ట్రపతి రాష్ట్రాలకు ఇచ్చే సహాయక నిధులను రద్దు చేయవచ్చు.

**2. ఆర్థిక సంఘం నిర్మాణం, అధికారాలు వివరించండి?**

భారత రాజ్యాంగంలోని 280 ప్రకరణ ఆర్థిక సంఘం నిర్మాణం, అధికారాలను వివరిస్తుంది. ఇందులో ఒక అధ్యక్షుడు నలుగురు సభ్యులు ఉంటారు, వీరి పదవీకాలం 5సం॥లు. ఈ సంఘం కేంద్ర - రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీ గురించి రాష్ట్రపతికి సిఫార్సులు చేస్తుంది.

ఈ సంఘం అధ్యక్షుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలలో అనుభవం కలిగి ఉండాలి. మిగిలిన సభ్యులు క్రింది రంగాల నుంచి నియమించబడుతారు.

1. హైకోర్టు న్యాయమూర్తి లేదా న్యాయమూర్తి నియామకానికి అర్హతగల వ్యక్తి అయి ఉండాలి.
2. ఆర్థిక లావాదేవీలు, ఖాతాలలో అనుభవం కలిగి ఉండాలి.
3. విత్త విషయాలలో నిష్ణాతుడై ఉండాలి.
4. ఆర్థిక శాస్త్రంలో నిపుణులై ఉండాలి.

**అధికారాలు - విధులు :** ఆర్థిక సంఘం క్రింది విధులను నిర్వహించవసి ఉంటుంది.

1. కేంద్ర పన్నులను రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం పంపణీ చేయాలో సిఫార్సులు చేస్తుంది.
2. భారత సంఘటిత నిధి నుండి రాష్ట్రాలకు సహాయ నిధులను ఏ విధంగా పంపిణీ చేయాలో సూచిస్తుంది.
3. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో చేసుకున్న ఒప్పందాలు కొనసాగించాలా లేదా అని సిఫార్సులు చేస్తుంది.
4. దేశ ఆర్థిక పటిష్టతకు సంబంధించి రాష్ట్రపతి కోరినప్పుడు తగిన సూచనలు చేస్తుంది.
5. ఆర్థిక స్థిరత్వం కోసం ప్రముఖ నేతలతో చర్చలు జరుపుతుంది, సూచనలను ఆహ్వానిస్తుంది.
6. రాష్ట్రంలోని పంచాయితీలకు, మున్సిపాలిటీలకు ఆర్థిక వనరులు అందజేయడం, భారత సంఘటిత నిధికి వనరులు ఏ విధంగా పంచాలో చర్యలు సూచిస్తుంది.

ఆర్థిక సంఘం తన నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది, దీని సిఫార్సులు 5 సం॥ల కాలం అమలులో ఉంటాయి.

**3. సర్కారియా కమీషన్ సిఫార్సులను వివరించండి?**

భారతదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబధాలను అధ్యయనం చేయడానికి సుప్రీంకోర్టు జడ్జి అయిన R.S. సర్కారియా అధ్యక్షతన ముగ్గురు సభ్యులతో కూడిన కమీషన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించినది. కమీషన్ తన నివేదికను 1987న కేంద్ర ప్రభుత్వంకు సమర్పించినది సర్కారియా కమీషన్ కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలను మెరుగుపరచుటకు 247 సఫార్సులు చేసింది. వాటిలో ముఖ్యమైన సఫార్సులు.

1. 263 ప్రకరణ ప్రకారం అంతర్ రాష్ట్ర మండలిని శాశ్వత ప్రాతిపదికపై ఏర్పాటు చేసి దానిని అంతర్ ప్రభుత్వ మండలిగా పరిగణించాలి.
2. రాష్ట్రపతి పాలనను తక్కువగా ఉపయోగించాలి, అరుదైన పరిస్థితులలో మాత్రమే దానిని వినియోగించాలి.
3. అఖిల భారత సర్వీసులను మరికొన్నింటిని ఏర్పర్చాలి.

4. రాష్ట్రాల నుంచి వచ్చే బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ఉంచుకొన్నప్పుడు అందుకు గల కారణాలను రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలి.
5. జాతీయ అభివృద్ధి మండలిని జాతియ ఆర్థికాభివృద్ధి మండలిగా మార్చాలి.
6. ఉమ్మడి జాబితాలోని అంశాలపై చట్టాలను చేసినప్పుడు కేంద్రం రాష్ట్రాలను సంప్రదించాలి.
7. రాష్ట్రాల గవర్నర్‌ను నియమించేటప్పుడు రాష్ట్రాల ముఖ్యమంత్రులను సంప్రదించాలి.
8. కార్పోరేషన్ పన్నుల ద్వారా వచ్చే రాబడులలో కొంత భాగాన్ని రాష్ట్రాలకు ఇవ్వాలి.
9. శాసనసభలో మెజారిటీ ఉన్నంత వరకు గవర్నర్ మంత్రిమండలిని తొలగించరాదు.
10. సరైన కారణాలు ఉంటే తప్ప రాష్ట్ర గవర్నర్‌ను పదవీకాలం కంటే ముందే తొలగించరాదు.
11. ఆదాయపు పన్నుపై సర్‌చార్జీలను కేంద్రం విధించరాదు.
12. ఆకాశవాణి, దూరదర్శన్ నిర్వహణను వికేంద్రీకరించాలి.
13. పార్లమెంటు డిమాండు చేసే వరకు రాష్ట్రమంత్రుల మీద విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయరాదు.
14. రాష్ట్రాలను సంప్రదించి కేంద్రం తన బలగాలను మోహరించవచ్చు.
15. జోనల్ మండలాలను కొత్తగా ఏర్పాటు చేయాలి.

# 10. స్థానిక ప్రభుత్వాలు

**1. భారతదేశంలో వివిధ రకాల పట్టణ స్థానిక ప్రభుత్వాలను వివరించండి?**

భారతదేశంలో పట్టణ స్థానిక ప్రభుత్వాలు 9 రకాలు అవి

1. నగర పాలక సంస్థలు
2. పురపాలక సంస్థలు
3. నగర పంచాయితీలు
4. నోటిఫైడ్ ఏరియా కమిటీలు
5. టౌన్ ఏరియా కమిటీలు
6. కంటోన్మెంట్ బోర్డులు
7. టౌన్ షిప్పులు
8. పోర్ట్ ట్రస్టులు
9. ప్రత్యేక ప్రయోజన సంస్థలు

**1. నగర పాలక సంస్థలు:-** పట్టణ స్థానిక ప్రభుత్వాలో నగర పాలక సంస్థలు చాలా ముఖ్యమైనవి. వీటిని పెద్ద నగరాలలో ఏర్పాటు చేస్తారు. ప్రతి నగరపాలక సంస్థలో 4 ప్రధాన రంగాలు ఉంటాయి.

1. నగర పాలక మండలి 2. మేయర్ 3. కమీషనర్ 4. స్థాయి సంఘాలు

**1. నగర పాలక మండలి:-** నగర పాలక సంస్థ శాసన సంబంధమైన అంగమే నగర పాలక మందలి ఆ సంస్థ పరిధిలోని ఒటర్లు సంస్థ ప్రతినిధులను ఎన్నుకుంటారు. వీరిని కార్పోరేటర్లు అంటారు. సంస్థ సమావేశాలకు మేయర్ అధ్యక్షత వహిస్తాడు. ఆ ప్రాంత శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, కమీషనర్ గౌరవ సభ్యులుగా ఉంటారు.

**2. మేయర్:-** నగర పాలక సంస్థకు రాజకీయ అధిపతియే మేయర్ అతనిని ఆ సంస్థ పరిధిలోని ఓటర్లు ఎన్నుకుంటారు. ఇతని పదవీకాలం 5 సంవత్సరాలు నగర పాలక మండలి సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు.

**3. స్థాయి సంఘాలు:-** నగర పాలక సంస్థకు సలహా సంఘాలుగా స్థాయి సంఘాలు వ్యవహరిస్తాయి. నగర పాలక సంస్థకు చెందిన బడ్జెట్‌ను పరిశీలిస్తాయి ఈ సంఘాలు ప్రజాపనులు, విద్యా, ఆరోగ్యం, పన్నులు మొదలైన అంశాలు పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటాయి.

**4. కమీషనర్:-** నగర పాలక సంస్థ పరిపాలన అధిపతి కమీషనర్ ఈయన IAS క్యాడర్‌కు చెంది రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడుతాడు. నగర పాలక సంస్థకు సంబంధించిన సిబ్బంది ఆస్తుల కార్యక్రమాలపై నియంత్రణ కలిగి ఉంటాడు. సంస్థ ఆమోదించిన తీర్మానాలను అమలు పరుస్తాడు. బడ్జెట్‌ను రూపొందించడం, రికార్డులు భద్రపరచడం, సంస్థ ఆర్థిక వ్యవహారాలను నిర్వహించడం వంటి విధులను నిర్వహిస్తాడు.

**<u>నగర పాలక సంస్థ విధులు -</u>** నగర పాలక సంస్థ రెండు రకాల విధులను నిర్వహిస్తుంది.

1. ఆవశ్యక విధులు 2. వివేచనాత్మక విధులు

1. రహదార్లు, కాలిబాటల నిర్మాణం, నిర్వహణ
2. వీధి దీపాలను అమర్చడం
3. ఇళ్ళకు నెంబర్లను కేటాయించడం
4. అంటువ్యాదుల నిర్మూలన
5. జనన, మరణ వివరాల నమోదు
6. మార్కెట్ ప్రదేశాలను నిర్వహించడం
7. బాల, శిశు సంరక్షణ కేంద్రాల నిర్వహణ
8. పార్కులు, తోటలు , విశ్రాంతి గృహాల నిర్మాణం
9. నగర పాలక పాంత్రాన్ని సుందరంగ తీర్చిదిద్దటం

**2. పురపాలక సంస్థలు:-** నగర పాలక సంస్థకు దిగువన గల పట్టణ స్థానిక సంస్థ పురపాలక సంస్థలు. ప్రతి పురపాలక సంస్థలో 4 అంగాలు ఉంటాయి.

1. పురపాలక మండలి 2. పురపాలక చైర్మన్ 3. మున్సిపల్ కమీషనర్ 4. స్థాయి సంఘాలు

**1. పురపాలక మండలి:-** పురపాలక సంస్థ చర్చావేదిక పురపాలక మండలి. ఇందులో 1. ఎన్నికల సభ్యులు 2. అనుబంధ సభ్యులు 3. గౌరవ సభ్యులు ఉంటారు. సంస్థ పరిధిలోని ఓటర్లు మండలి సభ్యులను ఎన్నుకుంటారు వీరిని కౌన్సిలర్లు అంటారు. పురపాలక సంస్థకు చెందిన వ్యవహారాలను పురపాలక మండలి పరిశీలిస్తుంది.

**2. మున్సిపల్ చైర్మన్:-** పురపాలక సంస్థ ప్రథమ పౌరుడు మున్సిపల్ చైర్మన్ అతనిని ఆ సంస్థ పరిధిలోని ఓటర్లు ఎన్నుకుంటారు. స్థాయి సంఘాలకు, పురపాలక మండల్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు. మండలి నిర్ణయాలలో అతడు కీలక పాత్ర వహిస్తాడు.

**3. మున్సిపల్ కమీషనర్:-** పురపాలక సంస్థ పరిపాలన అధిపతి మున్సిపల్ కమీషనర్ ఇతడు రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడుతాడు. మండలి తీర్మానాలను అమలు పరుస్తాడు పన్నులు వసూలు చేయడం, రికార్డులు నిర్వహించడం, బడ్జెట్‌ను రూపొందించడం, సంస్థ సిబ్బంది ఆస్తులు కార్యకలాపాలపై నియంత్రణ కలిగి ఉడటం వంటి విధులను నిర్వహిస్తాడు.

**4. స్థాయి సంఘాలు:-** ప్రతి పురపాలక సంస్థలో కొన్ని స్థాయి సంఘాలు ఉంటాయి. అవి విత్తం, పన్నులు, ఆరోగ్యం, విద్య, మహిళా సంక్షేమం మొదలగు వాటికి చైర్మన్ అధ్యక్షత వహిస్తాడు.

**<u>విధులు -</u>** పురపాలక సంస్థ ఆవశ్యక వివేచనాత్మక అను రెండు రకాల విధులను నిర్వహిస్తాయి.

1. జనన, మరణ రిజిష్టర్లు నిర్వహించడం
2. ప్రాథమిక, మాధ్యమిక, సెకండరీ పాఠశాలను నిర్వహించడం.
3. నీటి సౌకర్యాలు, వీధి దీపాలను అమర్చడం.
4. రహదారులు, భవనాలను నిర్మించడం.
5. పురపాలక సంస్థ ఆస్తులను సంరక్షించడం.
6. పార్కులు, విశ్రాంతి గృహాలు, గ్రంథాలయాలను నిర్వహించడం.
7. మహిళా, శిశు సంరక్షణ కేంద్రాలను నిర్వహించడం మొదలగునవి.

**3. నగర పంచాయితీ:-** అతి చిన్న పట్టణ ప్రాంతలలో ఏర్పాటయ్యే స్థానిక సంస్థలను నగర పంచాయితీ అంటారు. నగర పంచాయితీ సభ్యుల సంఖ్యను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. పంచాయితీ సభ్యులను ఆ ప్రాంత ప్రజలు ఎన్నుకుంటారు. పంచాయితీలో ఆ ప్రాంత శాసన సభ్యులు, విధాన మండలి సభ్యులు గౌరవ సభ్యులుగా ఉంటారు. నగర పంచాయితీకి ఒక అధ్యక్షుడు, ఒక ఉపాధ్యక్షుడు ఉంటారు. పట్టణ స్థానిక సంస్థల నిర్వహించే విధునే నగర పంచాయితీ నిర్వహిస్తుంది. ఆ ప్రాంత అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను అమలు పరుస్తుంది.

**4. నోటిఫైడ్ ఏరియా కమిటీ:-** రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటన ద్వారా త్వరగా అభివృద్ధి చెందే పట్టణ ప్రాంతాలలో నోటిఫైడ్ ఏరియా కమిటీ ఏర్పాటు అవుతుంది. దీనిలో ఒక చైర్మన్ కొంతమంది సభ్యులు ఉంటారు. దీని విధులు పురపాలక సంస్థను పోలి ఉంటాయి.

**5. టౌన్ ఏరియా కమిటీ:-** చిన్న పట్టణాల అవసరాలను తీర్చడానికి టౌన్ ఏరియా కమిటీలు ఏర్పాటు అవుతాయి ఇవి పరిమితమైన విధులను మాత్రమే నిర్వహిస్తుంది. వీధి దీపాలు అమర్చడం డ్రైనేజి సౌకర్యాల కల్పన వంటి విధులను నిర్వహిస్తుంది.

**6. కంటోన్మెంట్ బోర్డులు:-** కంటోన్మెంట్ ప్రాంతాలలో నివచించే పౌరులు, సైనిక సిబ్బంది ప్రయోజనాలను పెంపొందించడానికి కంటోన్మెంట్ బోర్డులను ఏర్పాటు చేసినారు. ప్రస్తుతం దేశంలో 62 కంటోన్మెంట్ బోర్డులు పనిచేస్తున్నాయి. ఇందులో ఎన్నికైన సభ్యులు, నామినేట్ సభ్యులు, పదవిరిత్యా సభ్యులు ఉంటారు. ప్రతి బోర్డులో జనరల్ ఆఫీసర్ ఆఫ్ కమాండర్ ఉంటాడు.

**7. టౌన్‌షిప్‌లు:-** టౌన్‌షిప్‌లు ప్రభుత్వరంగ సంస్థలలో ఏర్పాటు అవుతాయి. ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేసే సిబ్బందికి సదుపాయాలను కల్పించడానికి కృషి చేస్తాయి. ప్రతి టౌన్‌షిప్‌కు ఒక పరిపాలనా అధికారి ఉంటాడు. ఇతడు కేంద్ర ప్రభుత్వంచే నియమించబడుతాడు.

**8. పోర్ట్ ట్రస్టులు:-** సముద్ర తీరంలో ఓడరేవులు ఉన్న ప్రాంతాలలో పోర్ట్‌ట్రస్టులు ఏర్పాటు అవుతాయి. నౌకాశ్రయాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం, అక్కడ పనిచేసే సిబ్బంది వ్యవహారాలను పర్యవేక్షించడం వంటి విధులను నిర్వహిస్తుంది.

**9. ప్రత్యేక ప్రయోజిత సంస్థలు:-** పట్టణ ప్రాంతాలలో ప్రజల సమస్యలను పరిష్కరించుటకు ప్రత్యేక ప్రయోజిత సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం ఒక చట్టం ద్వారా ఏర్పాటు చేస్తుంది. ఇది ప్రజల ప్రత్యేక అవసరాలకు తీర్చడానికి కృషి చేస్తాయి. ఉదా:- 1. రాష్ట్ర గృహ నిర్మాణ బోర్డు 2. నీటి సరఫరా బోర్డు 3. విద్యుత్ ఉత్పత్తి మొ॥వి.

**2. భారత రాజ్యాంగం (73వ సవరణ చట్టం) గురించి వివరించండి?**

భారతదేశంలో పంచాయితీ రాజ్ సంస్థలను సమర్థవంతంగా తీర్చిదిద్దుటకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించుటకు రాజ్యాంగ 73 సవరణ చట్టం 1992 పార్లమెంటు ఆమోదించినది. దీంతో పాటుగా 11వ షెడ్యూల్ ను రాజ్యాంగంలో చేర్చడం జరిగింది.

**రాజ్యాంగ 73వ సవరణ చట్టం 1992 లోని ముఖ్యాంశాలు**

1. ఈ చట్టం కొత్తగా జిల్లా, గ్రామసభ, పంచాయితీ అనే పదాలను చేర్చింది.
2. ప్రతి గ్రామానికి ఒక గ్రామసభను ఏర్పాటు చేసింది.
3. ప్రతి రాష్ట్ర ప్రభుత్వం మూడంచెల పంచాయితీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి ఉదా:- గ్రామ, మాధ్యమిక, జిల్లా స్థాయి.
4. ప్రతి రాష్ట్ర శాసనసభ పంచాయితీల నిర్మాణానికి చట్టాలను రూపొందించాలి. పంచాయితీలకు ప్రత్యక్ష ఎన్నికలు జరిపించాలి.
5. పంచాయితీలలో షెడ్యూల్ కులాలు, తెగలు, మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం జరిగింది.
6. పంచాయితీల కాలపరిమితి 5 సం॥లు.
7. ఈ చట్టం స్థానిక సంస్థలకు ఆర్థిక సంఘం ఏర్పాటు చేసింది.
8. పంచాయితీల ఖాతాలు, వ్యయాలపై తనిఖీలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కలదు.
9. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపుటకు ఎన్నికల సంఘం ఏర్పాటు అవుతుంది.

10. కేంద్రపాలిత ప్రాంతలలో పంచాయితీల నిర్వహణకు రాష్ట్రపతి సూచనల మేరకు వ్యవహారించవలసి ఉంటుంది.

11. స్థానిక సంస్థల ఎన్నికల వివాదాల పరిష్కారానికి ప్రత్యేక ట్రిబ్యునళ్ళు ఏర్పాటు అవుతాయి.

12. స్థానిక సంస్థలకు పోటీచేసే అభ్యర్థుల అర్హతలు, అనర్హతలు పేర్కొనడమైనది.

**3. భారత రాజ్యాంగం (74వ సవరణ) చట్టం గురించి వివరించండి.**

భారతదేశంలో పట్టణ స్థానిక ప్రభుత్వాలను పటిష్టపరిచండంలో భారత రాజ్యాంగంలో 74వ సవరణ చట్టం ముఖ్యమైనది.

**<u>ముఖ్య అంశాలు</u>**

1. ఈ చట్టం పట్టణ స్థానిక సంస్థలకు రాజ్యాంగ పరమైన గుర్తింపు ఇచ్చింది.
2. రాజ్యాంగంలో 12 షెడ్యూల్ చేర్చడం జరిగింది.
3. పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి వివిధ పదాలను నిర్వచించినది. జనాభా పది లక్షలు లేదా అంతకు మించి ఉంటే ఆ ప్రాంతాన్ని మహా నగర ప్రాంతంగా ప్రకటించినది.
4. నగరపాలక సంస్థ, నగర పంచాయితీ వంటి సంస్థలను ఏర్పాటు చేసింది.
5. పురపాలక సంస్థను గూర్చి ప్రతేకంగా గుర్తించినది ఈ సంస్థ పరిధిలోని విధానసభ సభ్యులు, లోక్‌సభ సభ్యులు సమావేశాలలో పాల్గొంటారని ప్రకటించినది.
6. పట్టణ స్థానిక సంస్థలలో కొన్నింటిని షెడ్యూల్ కులాలు, తెగలు, మహిళలకు కేటాయించునట్లు ప్రకటించినది.
7. పురపాలక సంస్థ కాలపరిమితి 5 సం॥లుగా ప్రకటించినది.
8. పురపాలక సంస్థలు పన్నులు విధించి వసూలు చేసుకునేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం చట్టాలు చేయాలి.
9. పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు, ఋణాలు అందజేయుటకు ఒక ఆర్థిక సంఘం ఏర్పాటు చేయాలని సూచించినది.
10. పట్టణ స్థానిక సంస్థల పద్దుల తనిఖీ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆడిటర్లను పంపవచ్చు.
11. పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపుటకు ఒక ఎన్నికల సంఘం ఏర్పాటు అవుతుంది.
12. ప్రతి జిల్లాలో ఒక జిల్లా ప్రణాళిక కమిటీని ఏర్పాటు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఒక చట్టం చేస్తుంది.
13. పురపాలక సభ్యుల అర్హత, అనర్హతల గురించి పేర్కొవడం జరిగింది.
14. మెట్రోపాలిటిక్ ఏరియాలో మెట్రోపాలిటిన్ ప్రణాళిక కమిటీలు ఏర్పాటు అవుతాయి.

**4. స్థానిక ప్రభుత్వాల ప్రయోజానాలను వివరించండి?**

స్థానిక ప్రభుత్వాలు క్రింది ప్రయోజనాలు కలిగి ఉంటాయి.

1. స్థానిక ప్రభుత్వ సంస్థలు విస్తృతంగా ప్రజలకు సేవలు అందిస్తాయి.
2. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలవలే స్థానిక ప్రభుత్వాలు పాలనను అందిస్తాయి.
3. స్థానిక ప్రభుత్వాలు పాలనలో పొదుపును పంచుతాయి.
4. ఇవి ప్రజలలో స్వేచ్ఛ వాతావరణాన్ని పెంపొందిస్తాయి.
5. స్థానిక సంస్థలు ప్రజల సమస్యలకు పరిష్కారాలు కనుగొంటాయి.
6. స్థానిక ప్రభుత్వాల వల్ల క్రింది స్థాయిలో ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు అవుతారు.

**5. పంచాయితీ కార్యదర్శి విధులు ఏవి?**

ప్రతి పంచాయితీకి ప్రభుత్వం తరుపున కార్యదర్శి ఉంటాడు. ఇతడు సర్పంచ్ పర్యవేక్షణలో పనిచేస్తాడు. ఈయన క్రింది విధులను నిర్వహిస్తాడు.

1. పంచాయితీ బడ్జెట్‌ను తయారు చేయడం, పాలనా నివేదికలను తయారు చేయడం.
2. నెలవారి ఆర్థిక గణాంకాలు తయారు చేయడం.
3. నగదు పుస్తకం నిర్వహణ.
4. పంచాయితీ రికార్డులను భద్రపరిచటం.

5. పంచాయితీలో ఉద్యోగులకు విధులు కేటాయించడం.

6. గ్రాంటుల కోసం ధరఖాస్తు చేయడం.

7. పంచాయితీలో జరిగే పనులు తనిఖీ, ప్రగతిని పరిశీలించడం.

8. అభివృద్ధి పనులకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించడం, చర్యలు తీడుకోవడం.

**6. గ్రామసభ గూర్చి వివరించండి?**

ప్రతి గ్రామ పంచాయితీలో గ్రామసభ ఏర్పాటు అవుతుంది. దానిలో గ్రామానికి చెందిన ఓటర్లు సభ్యులుగా ఉంటారు. ఇది సంవత్సరానికి మూడు సార్లు సమావేశం అవుతుంది. గ్రామసభ పంచాయితీకి సంబంధించిన పరిపాలన ఆడిట్ నివేదికలను పరిశీలిస్తుంది. సమాజ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలులో ఉంచుటకు సూచనలు ఇస్తుంది. వివిధ పథకాల లబ్ధిదారుల జాబితాలను తయారు చేస్తుంది. 2009-10 సంవత్సరాన్ని గ్రామసభ సంవత్సరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించినది. ప్రతి సం॥ ఏప్రిల్ 14 తేదీన గ్రామసభలను తప్పనిసరిగా నిర్వహించాలని పేర్కొంది.

**7. మండల పరిషత్ గురించి రాయండి?**

జిల్లాలో మాధ్యమిక స్థాయిలో గల స్థానిక సంస్థ మండల పరిషత్ రాష్ట్ర ప్రభుత్వ చట్టం ద్వారా మండల పరిషత్ ఏర్పాటు అవుతుంది. ఆ మండల పరిధిలోని ఓటర్లు మండల సభ్యులను ఎన్నుకుంటారు. మండల పరిషత్‌లో 4 అంగాలు ఉంటాయి 1.మండల పరిషత్ 2. మండల పరిషత్ అధ్యక్షుడు 3. మండల పరిషత్ అభివృద్ధి అధికారి 4. మండల మహాసభ

మండలానికి సంబంధించి చట్ట సంబంధమైన అంగం మండల పరిషత్ ఇందులో ఎన్నికైన సభ్యులు, కో ఆప్టెడ్, ఎక్స్ - అఫీషియో సభ్యులు ఉంటారు. జల్లా కలెక్టర్, సర్పంచ్‌లు, ZPTC సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్ శాశ్వత ఆహ్వానితులు. ప్రతి మండల పరిషత్‌లో ఒక అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఉంటారు.

ప్రతి మండల పరిషత్‌లో ఒక మండల అభివృద్ధి అధికారి ఉంటారు. పరిషత్ సమావేశాల నిర్వహణ, తీర్మాణాల అమలు వార్షిక బడ్జెట్ రూపొందించడం వంటి విధులను మండల అభివృద్ధి అధికారి నిర్వహిస్తాడు.

మండల పరిషత్‌కు రాజకీయ అధిపతి మండల పరిషత్ అధ్యక్షుడు. ఇతడు మండల పరిషత్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు. మండల పరిషత్ తీర్మానాలను అమలు పరచడంలో కీలక పాత్ర పోషిస్తాడు.

ప్రతి మండలానికి ఒక మండల మహాసభ ఉంటుంది. గ్రామ సర్పంచ్‌లందరు ఇందులో సభ్యులుగా ఉంటారు. మండల పరిషత్‌కు గ్రామ పంచాయితీకి మధ్య వారధిగా మండల మహాసభ వ్యవహరిస్తుంది.

**<u>విధులు</u>**

1. సమాజ అభివృద్ధి పథకాలను అమలు పరుస్తుంది.
2. వైద్యశాలు, తాగునీరు, టీకాలు వంటి సదుపాయాలు కల్పిస్తుంది.
3. కుటీర పరిశ్రమలు, మహిళా అభివృద్ధి, సాంఘిక సంక్షేమం వంటి అనేక కార్యక్రమాలను అమలు పరుస్తుంది.
4. వ్యవసాయ రంగంలో అధిక ఉత్పత్తిని సాధించుటకు తగిన చర్యలు తీసుకుంటుంది.
5. పశుసంపద అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తుంది.

**8. జిల్లా పరిషత్ నిర్మాణం గురించి వివరించండి?**

ప్రతి జిల్లాలో ఒక జిల్లా పరిషత్ ఉంటుంది. జిల్లా పరిషత్‌లో 6 ప్రధాన అంగాలు ఉంటాయి

1. జిల్లా పరిషత్ 2. చైర్మన్ 3. జిల్లా మహాసభ
4. ముఖ్య కార్యనిర్వాహణ అధికారి 5. స్థాయి సంఘాలు 6. జల్లా కలెక్టర్.

జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ శాసన నిర్మాణ శాఖగా వ్యవహరిస్తుంది. ఇందులో ఎన్నికైన సభ్యులు, అనుభంద సభ్యులు, జిల్లా సహకార మార్కెటింగ్ చైర్మన్, జిల్లా గ్రంధాలయ సంస్థకు చెందిన అధ్యక్షులు శాశ్వత ఆహ్వానితులు. జిల్లాలోని శాసనసభ సభ్యులు కూడా జల్లా పరిషత్ సమావేశాలలో పాల్గొంటారు.

**9. ఆకర్షణీయ గ్రామ స్వభావాన్ని వివరించండి?**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2015లో ఆకర్షణీయ గ్రామ పథకాన్ని ప్రారంభించాడు. 2029 నాటికి దేశంలో అభివృద్ధి చెందిన మొదటి మూడు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌ను ఒకటిగా చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం

జన్మభూమి, మావూరు కార్యక్రమానికి కొనసాగింపుగా ఆకర్షణీయ గ్రామం, ఆకర్షణీయ వార్డు కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందించి పాలన వికేంద్రీకరణ, అధికార దత్తత, ప్రభుత్వ సేవలు, అభివృద్ధి పథకాలు మొదలైన విషయాలలో ప్రజలను భాగస్వాములను చేసి వారి జీవనంలో నాణ్యత పెంచడం ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేయాలనేది ఈ పథకం లక్ష్యం.

ఇందులో శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, మంత్రులు, మండల అధ్యక్షులు, ZPTC, MPTC, సిని ప్రముఖులు, రాజకీయ వేత్తలు, కళాకారులు, ప్రవాస భారతీయులు తమకు నచ్చిన గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి భాగస్వాములు చేయాలనేది ప్రభుత్వ ఆకాంక్ష ఆకర్షణీయ గ్రామాల భావన ద్వారా గ్రామంలోని అన్ని విభాగాలలో అభివృద్ధి కనిపిస్తుంది. గ్రామ ప్రాంతాల ప్రజలు ఉన్నత జీవన ప్రమాణాలు పొందగలరు. ఈ క్రింద పెర్కొన్న సేవలను అందిండమే ఆకర్షణీయ గ్రామ ప్రధాన లక్ష్యం.

1. ప్రతి కుటుంబానికి జీవనోపాది అవకాశాలు కల్పించడం.
2. అందరికి గృహ వసతి, రక్షత మంచినీరు, నిరంతర విద్యుత్ సదుపాయాలు కల్పించడం.
3. ప్రసూతి మరణాలు లేకుండా చేయడం.
4. సంవత్సరంలోపు శిశు మరణాలు లేకుండా చూడడం.
5. పోషకాహార లోపాన్ని నివారించడం.
6. 12వ తరగతి వరకు బాల బాలికలు బడి మానివేయకుండా చూడడం.
7. 18 సం॥ల లోపు ఆడపిల్లలకు వివాహం జరగకుండా చూడడం.
8. ప్రతి కుటుంబం ప్రధాన మంత్రి జనధన్ బ్యాంకు అకౌంట్ కలిగి ఉండటం.
9. భౌగోళిక సరిహద్దులలో పచ్చని చెట్లు పెంచడం.
10. నీటి సంరక్షణ కొరకు కట్టడాలను నిర్మించడం.
11. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ.
12. గ్రామ సమాచార కేంద్రం, గ్రామ కంప్యూటర్ ల్యాబ్, మీసేవా కేంద్రం.
13. టెలికామ్, ఇంటర్నెట్ కలిగి ఉండటం.
14. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ.
15. నూరు శాతం సంస్థాగత ప్రసవాలు.

**10. జిల్లా కలెక్టర్ అధికారాలను, విధులను అంచనా వేయండి?**

జిల్లా పరిపాలనలో కలెక్టర్ కీలక పాత్ర పోషిస్తాడు అతడు జిల్లా పరిపాలనా అధిపతిగా వ్యవహరిస్తాడు జిల్లా స్థాయిలో వివిధ పాలనా విధానాల రూపకల్పన అమలులో ప్రమేయం కలిగి ఉంటాడు. జిల్లా ప్రజల అభివృద్ధికి అవసరయ్యే విధానాలను రూపొందించి అమలు చేయడంలో కలెక్టర్ కీలక పాత్ర పోషిస్తాడు.

**<u>జిల్లా కలెక్టర్ అధికారాలు - విధులు</u>**

**1. కలెక్టర్ ప్రధాన రెవిన్యూ అధికారి:-** జిల్లాలో కలెక్టర్ ప్రధాన రెవెన్యూ అధికారిగా వ్యవహరిస్తాడు. అతడు జిల్లాలోని రైతులకు మార్గదర్శిగా ఉంటాడు జిల్లాలోని గ్రామాలలో భూమిశిస్తు వసూళ్ళు, రైతులకు రుణాల మంజూరు, ప్రకృతి విపత్తుల సమయంలో రైతులకు పంట నష్టపరిహారాలను చెల్లించడం, ప్రభుత్వ భూముల రికార్డులు నిర్వహించడం వంటివి జిల్లా కలెక్టర్‌కు ఉన్న రెవెన్యూ అధికారాలలో ముఖ్యమైనవి.

**2. జిల్లా మెజిస్ట్రేట్‌గా వ్యవహరించడం:-** కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్‌గా వ్యవహరిస్తాడు. జిల్లాలో పనిచేసే పోలీసు సిబ్బంది వ్యవహారాలపై అతనికి పర్యవేక్షణ అధికారం ఉంటుంది. జిల్లాలో పోలీసు యాంత్రాంగం అంతా కలెక్టర్‌కు సహాయకారిగా ఉంటుంది. జిల్లాలో శాంతి భద్రతలు సాధారణ స్థాయిలో కొనసాగేటట్లుగా చూడవలసిందిగా పోలీసు అధికారులకు సూచిస్తాడు. జిల్లాలోని కారగారాలు, పోలీసు సిబ్బంది వ్యవహారాలను సమీక్షిస్తాడు, జిల్లాలోని పోలీస్ స్టేషన్‌లు, కారగారాలను తనిఖీ చేయడానికి, ఖైదీలకు కల్పించే సౌకర్యాలను మెరుగుపరచడానికి అవసరమైన ఆదేశాలిస్తాడు. సబార్డినేట్ కోర్టులపై పర్యవేక్షణ, కార్మిక సమస్యల పరిష్కారం, పేలుడు పదార్థాల తయారీ, రవాణాకు అనుమతులు వంటి అనేక విధులను కలెక్టర్ నిర్వహిస్తాడు.

**3. ముఖ్య సమన్వయకర్త:-** జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య కలెక్టర్ సమన్వయ కర్తగా వ్యవహరిస్తాడు. వ్యవసాయం, నీటిపారుదల, సహకారం, విద్య, పరిశ్రమలు వంటి వివిధ శాఖల అధిపతులలో సమీక్ష సమావేశాలను నిర్వహిస్తాడు. జిల్లాలోని వివిధ శాఖల అధికారుల పనితీరును తెలుసుకుంటాడు ప్రభుత్వ పథకాల అమలులో వారికి తగిన ఆదేశాలు ఇస్తాడు.

**4. జిల్లా ముఖ్య ఎన్నికల అధికారి:-** జిల్లా ముఖ్య ఎన్నికల అధికారిగా కలెక్టర్ వ్యవహరిస్తాడు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం తరుపున జిల్లాలోని వివిధ సంస్థల ప్రతినిధుల ఎన్నికకు అవసరమై ఏర్పాట్లు చేస్తాడు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేటట్లు చూస్తాడు.

ఓటర్ల జాబితా తయారీ, జాబితాలో సవరణలు, ఓటర్ల జాబితాపై పిర్యాదుల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, రిటర్నింగ్ అధికారుల నియామకం వంటి అనేక విధులను నిర్వహిస్తాడు. పార్టీలు, అధికారులు, నాయకులు, ఓటర్లు అందరూ ఎన్నికల నియమావళి పాటించేలా చూస్తాడు. జిల్లాలో సహకార బ్యాంకులు, డెయిరీ యూనిట్లు, నీటి వినియోగ కమిటీలు, పాఠశాల నిర్వహణ కమిటీలు మొదలైన వాటిని రాష్ట్రప్రభుత్వ సూచనల మేరకు ఎన్నికలు నిర్వహిస్తాడు.

**5. జనాభా లెక్కల ముఖ్య అధికారి:-** కలెక్టర్ జిల్లాలో ముఖ్య జనాభా లెక్కల అధికారి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో జనాభా లెక్కల సేకరణకు చర్యలు తీసుకుంటాడు. అలాగే జిల్లాలో పాడిపశువులు, ఫలసాయమిచ్చే వృక్షాలు, పెంపుడు జంతువులకు సంబంధించిన గణాంక సమాచారాన్ని సేకరించడానికి తగిన ఏర్పాటు చేస్తాడు. జిల్లాలో నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వడం, కుటుంబ సంక్షేమం, మహిళా సాధికారిత వంటి అంశాలకు సంబంధించిన సమాచార సేకరణకు కలెక్టర్ ఏర్పాటు చేస్తాడు.

**6. స్థానిక సంస్థల సమావేశాలకు శాశ్వత ఆహ్వానితుడు:-** జిల్లాలోని పంచాయితీరాజ్, పట్టణ స్థానిక సంస్థల సమావేశాలలో కలెక్టర్ శాశ్వత ఆహ్వానితుని హోదాలో పాల్గొంటాడు. జిల్లాలోని వివిధ స్థానిక సంస్థలకు కేంద్ర, రాష్ట్రాల మధ్య కలెక్టర్ ప్రధాన సంధానకర్తగా వ్యవహరిస్తాడు. జిల్లా పరిషత్, మండల్ పరిషత్ అత్యవసర సమావేశాలకు హాజరై వివిధ అంశాలపై ప్రజా ప్రతినిధులకు అధికారులకు సలహా ఇస్తాడు. జిల్లాలోని స్థానిక సంస్థల వ్యవహారాలు పనితీరు గురించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపుతాడు. జిల్లాలోని వివిధ స్థానిక సంస్థల ఆస్తులు, సిబ్బంది భవనాలు, కార్యక్రమాలపై పర్యవేక్షక అధికారం కలిగి ఉంటాడు.

**7. ఇతర విధులు:-** జిల్లా కలెక్టర్ క్రింద పేర్కొన్న ఇరత విధులను నిర్వహిస్తాడు.

1. మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమం
2. నీటిపారుదల సౌకర్యాల కల్పన
3. ప్రభుత్వ కారాగారాలపై పర్యవేక్షణ
3. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం చేకూర్చడం
5. జూనియర్ అధికారులకు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం

# 11. ఎన్నికలు - ప్రాతినిధ్యం

**1. భారత ఎన్నికల ప్రక్రియ గురించి రాయండి?**

భారతదేశంలో లోక్‌సభ, విధానసభ సభ్యులను ఎన్నుకునేందుకు జరిగే సాధారణ ఎన్నికలు ప్రపంచంలోనే పెద్ద ప్రక్రియగా చెప్పవచ్చు. భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ వివిధ దశలలో నిర్వహించబడుతుంది.

**1. నియోజక వర్గాల పునర్విభజన:-** ఎన్నికల ప్రక్రియలో మొదటి దశ నియోజకవర్గల పునర్విభజన రాష్ట్రపతి చేత నియమించబడిన నియోజక వర్గాల పునర్విభజన సంఘం ప్రతి 10సం॥లకు నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియ చేపడుతుంది నియోజక వర్గాలను నిర్ణయించడంలో కమిషనర్‌దే తుది నిర్ణయం.

**2. రాజకీయ పార్టీల గుర్తింపు:-** దేశంలో రాజకీయ పార్టీలన్ని ఎన్నికల సంఘం గుర్తింపు పొందాల్సి ఉంటుంది. ఎన్నికలలో పొందిన ఓట్ల శాతం ఆధారంగా పార్టీలను జాతీయ మరియు ప్రాంతీయ పార్టీలుగా లేదా నమోదు చేయబడి గుర్తింపు లేని పార్టీలుగా వర్గీకరిస్తుంది అలాగే పార్టీలకు ఎన్నికల గుర్తులను కేటాయిస్తుంది.

**3. ఓటరు గుర్తింపు కార్డులు:-** ఎన్నికల నిర్వహణకు దేశంలోని అర్హత కలిగిన వారందరికి ఓటరు గుర్తింపు కార్డులను జారీ చేస్తుంది నేడు దేశమంతట అందరికి ఓటరు గుర్తింపు సంఖ్య మరియు కార్డుల జారీ చేయడం జరిగింది.

**4. ఓటర్ల జాబితాలు:-** నియోజక వర్గాల వారిగా ఓటర్ల జాబితా తయారు చేయటం ముఖ్యవిధి ప్రతి 10సం॥లకు ఒకసారి జరిపే జనాభా లెక్కల ఆధారంగా ఓటర్ల జాబితాలు సవరించబడుతాయి అలాగే పార్టీలకు ఓటర్ల జాబితాలు ఉచితంగా అందజేస్తారు.

**5. ఎన్నికల ప్రకటన - రిటర్నింగ్ అధికారుల నియామకం:-** ప్రతి సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్రపతి ఎన్నికల సంఘానికి ఆజ్ఞలు జారీ చేస్తారు. ఎన్నికల సంఘం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి ఎన్నికల తేదీలను ప్రకటిస్తుంది అలాగే ఎన్నికల నిర్వహణకు ప్రతి నియోజక వర్గంలో రిటర్నింగ్ అధికారిని నియమిస్తుంది.

**6. నామినేషన్ పత్రాల దాఖలు, పరిశీలన, ఉపసంహరణ:-** ఎన్నికలో పోటీ చేయు అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించాలి. రిటర్నింగ్ అధికారులు వారి నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఎన్నికల సంఘం ప్రకటించిన తేదీలోపు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను వెనక్కతీసుకోవచ్చును.

**7. ఎన్నికల ప్రచారం:-** పోటీలో నిలిచిన అభ్యర్థులు తమ గెలుపు కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. అలాగే రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికలను విడుదల చేస్తారు.

**8. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు:-** బ్యాలెట్ పత్రాలకు బదులుగా ఓటర్లు తమ ఓటుహక్కును ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఉపయోగిస్తున్నాము.

**9. ఓటర్లు ఓటు వేయుట:-** ఎన్నికల సంఘం ప్రతి నియోజక వర్గంలో పోలింగ్ బూతులను ఏర్పాటు చేసి ఓటర్ల తమ ఓటు హక్కును ఉపయోగించుకోవడానికి అవకాశం కల్పిస్తారు.

**10. ఎన్నికల పరిశీలకులను నియమించడం:-** ఎన్నికలు సక్రమంగా జరుగుటకు ఓటర్లు తమ ఓటు హక్కను స్వేచ్ఛగా వినయోగించుకొనుటకు ఎన్నికల సంఘం ఎన్నికల పరిశీలకులను నియమిస్తుంది.

**11. ఓట్ల లెక్కింపు - ఫలితాల ప్రకటన:-** ఓటింగ్ పూర్తి అయిన తరువాత ఎన్నికల సంఘం వారి ప్రతినిధుల తరుపున ఓటింగ్ యంత్రాలను తెరచి ఓట్లు లెక్కింపు జరిపి ఫలితాలను ప్రకటించి గెలిచిన అభ్యర్థికి ధృవ పత్రాన్ని అందజేస్తారు.

**2. భారత ఎన్నికల సంఘం నిర్మాణం, విధులను రాయండి?**

భారత రాజ్యాంగంలోని 324 ప్రకరణ ఎన్నికల సంఘం గురించి తెలియజేస్తుంది. ఒక ప్రధాన ఎన్నికల కమీషనర్ మరియు ఇద్దరు ఎన్నికల కమీషనర్లలతో బహుళ సభ్య సంస్థగా పనిచేస్తుంది వీరు 6 సం॥లు లేదా 65 సం॥ల వయస్సు వరకు పదవిలో ఉంటారు. వీరు రాష్ట్రపతి చేత నియమించబడరారు.

**<u>ఎన్నికల సంఘం విధులు</u>**

రాజ్యాంగంలోని 324 నుంచి 328 వరకు గల ప్రకరణలు ఎన్నికల సంఘం ఏర్పాటు, విధులను తెలియజేస్తాయి.

1. భారత ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను తయారు చేస్తుంది మరియు మార్పులు చేస్తుంది.
2. ఎన్నికల తేదీ, ఎన్నికల ప్రకటన, నామినేషన్ పత్రాల పరిశీలన నిర్వహిస్తుంది.
3. ఎన్నికలు స్వేచ్ఛగా జరుపుటకు తగిన నిర్ణయాలు తీసుకుంటుంది.
4. పార్టీలకు అభ్యర్థులకు ఎన్నికల నియమావళిని వర్తింపజేస్తుంది.
5. ఎన్నికల నిర్వహణకు భంగం కలిగితే ఎన్నికలను రద్దు చేయవచ్చు లేదా వాయిదా వేయవచ్చు.
6. ఓట్ల లెక్కింపు సరిగా జరగలేదని భావిస్తే ఎన్నికల సంఘం తిరిగి ఓట్ల లెక్కింపు జరుపుతుంది.
7. రాజకీయ పార్టీలకు గుర్తుంపు ఇవ్వడం, ఎన్నికల గుర్తులు కేటాయించడం ఎన్నికల సంఘం విధి.
8. ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఉన్నప్పుడు ఆ రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్రపతికి సలహా ఇస్తుంది.
9. రాష్ట్ర శాసనసభ సభ్యుల అర్హత, అనర్హత విషయంలో గవర్నర్‌కు సలహా ఇస్తుంది.

**3. ప్రాతినిధ్యం అనగా నేమి? ప్రాదేశిక ప్రాతినిధ్యం గురించి రాయండి?**

ఆధునిక ప్రజాస్వామ్య దేశాలలో ప్రజలలో ఎన్నుకోబడిన ప్రతినిధులచే పరిపాలించబడుతాయి. దీనినే ప్రాతినిధ్య ప్రభుత్వం అని అంటారు. ఇటువంటి ప్రభుత్వంలో ప్రజలు శాసనాల తయారీ కొరకు ప్రతినిధులను ఎన్నుకొంటారు ప్రపంచ దేశాలలో రెండు రకాల ప్రాతినిధ్యాలు అమలులో ఉన్నాయి.

1. ప్రాదేశిక ప్రాతినిధ్యం 2. వృత్తి ఆధారిత ప్రాతినిధ్యం

**1. ప్రాదేశిక ప్రాతినిధ్య పద్ధతి:-** ప్రాదేశిక ప్రాతినిధ్య పద్ధతిలో దేశంలోని గల ఓటర్లందరిని వివిధ నియోజక వర్గాలుగా విభజించి ప్రతి నియోజక వర్గం నుంచి ఒకరు లేదా అంతకన్నా ఎక్కువ ప్రతినిధులను ఓటర్లచే ఎన్నుకుంటారు. ఆ ప్రాంతంలోని ఓటర్లందరు తమ ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటారు. ఒక నియోజక వర్గం నుంచి ఒక ప్రతినిధి అయితే దానిని ఏక సభ్య నియోజక వర్గం అంటారు, అలా కాకుండా ఒకరి కన్న ఎక్కువ మంది ప్రతినిధులు ఎన్నికైతే దానిని బహుళ సభ్య నియోజక వర్గం అంటారు.

**4. ఎఫ్.పి.టి.పి (FPTP) వ్యవస్థ గురించి రాయండి లేదా ప్రథమ ఆధిక్యతలో పదవి పద్ధతి గురించి రాయండి?**

FPTP పద్ధతినే ప్రథమ ఆధిక్యతలో పదవీ విధానం అంటారు. అనగా ఎన్నికలలో ఏ అభ్యర్థి అయితే ఇతర అభ్యర్థుల కన్నా ఎక్కవ ఓట్లు సంపాదిస్తాడో అతడే విజయం సాధించినట్లు ప్రకటిస్తారు అనగా పోటీలో ఉన్న అభ్యర్థులలో సమీప అభ్యర్థి కన్నా ఎక్కువ ఓట్లు ఎవరికి వస్తే వారు గెలిచినట్లు ప్రకటిస్తారు. ఈ ఎన్నిక పద్ధతిని మన రాజ్యాంగం ప్రతిపాదించినది.

ఈ పద్ధతి రాజకీయాలు ఎన్నికపై ఎటువంటి అవగాహన లేని సాధారణ పౌరునికి కూడ అర్థమయ్యే రీతిలో ఉంటుంది. అంతేకాక ఎన్నికలలో ఓటర్లు తమ నిర్ణయాన్ని ప్రకటించడానికి ఈ పద్ధతి అనువుగా ఉంటుంది. FPTP పద్ధతి సాధారణ ఓటర్లందరికి సులభమైనదిగా నిరూపించబడినది. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో అతిపెద్ద పార్టీలు ఎన్నికలలో స్పష్టమైన మెజారిటీలో విజయం సాధించుటకు ఈ పద్ధతి ఉపయోగపడుతుంది.

**5. నిష్పత్తిక ప్రాతినిధ్య వ్యవస్థ గురించి రాయండి?**

ఈ ఎన్నిక పద్ధతిలో రాజకీయ పార్టీల ఓటింగ్ బలాన్ని బట్టి ప్రాతినిధ్యం పొందుతుంది. ఈ ఎన్నికను రహస్య పద్ధతిలో నిర్వహిస్తారు. భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, రాజ్యసభ సభ్యులు, విధాన మండలి సభ్యుల ఎన్నికకు ఈ పద్ధతిని ఉపయోగిస్తారు. ఈ పద్ధతిలో ముందుగా రాష్ట్ర శాసన సభ్యుల (MLA) ఓట్ల విలువను లెక్కిస్తారు ఒక రాష్ట్ర జనాభాను ఆ రాష్ట్ర శాసన సభ్యుల సంఖ్యచే భాగించగా వచ్చిన లబ్దమును మరలా 100 చే భాగించగా వచ్చిన సంఖ్యను ఒక రాష్ట్ర శాసన సభ్యుని ఓట్ల విలువగా లెక్కిస్తారు.

రాష్ట్ర శాసన సభ్యుల (MLA) మొత్తం ఓట్ల విలువను ఎన్నికైన పార్లమెంటు (MP) సభ్యుల సంఖ్య చేత భాగించగా వచ్చిన విలువను పార్లమెంటు సభ్యుల (MP) ఓటు విలువగా లెక్కిస్తారు ఓట్ల లెక్కింపులో మొదటి ప్రాధాన్యత ఓటు, ద్వితియ ప్రాధాన్యత ఓటును లెక్కించి ఎక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థిని గెలిచినట్లు ప్రకటిస్తారు.

**6. ఎన్నికల విధులను వివరించండి?**

ఎన్నికల విధులను 4 రకాలుగా వర్గీకరించారు

1. రాజకీయ ఎంపిక    2. రాజకీయ భాగస్వామ్యం
3. నిర్మాణ సహకారం    4. అనుబంధ విధులు

**1. రాజకీయ ఎంపిక:-** ప్రజలు తమ నాయకులను ఎన్నుకోవడానికి ఎన్నికలు ముఖ్య సాధనాలు. రాజకీయ నాయకుల్ని ప్రభుత్వ విధానాలను అదుపులో ఉంచడానికి ఎన్నికలు ముఖ్య సాధనం అధికారం ఒకరి నుండి మరొకరికి అప్పగించడానికి శాంతిని కాపాడడానికి ఎన్నికలు సహాయపడుతాయి.

**2. రాజకీయ భాగస్వామ్యం:-** రాజకీయాలలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి ఎన్నికలు ఒక సాధనం ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు ప్రజల భాగస్వామ్యం అతి పెద్ద బలం.

**3. నిర్మాణ సహకారం:-** ఒక రాజకీయ వ్యవస్థకు ఎన్నికలు చట్టబద్ధతను రాజకీయ స్థిరత్వాన్ని గుర్తింపును కల్పిస్తాయి, కాబట్టి ఎన్నికలు రాజకీయ వ్యవస్థకు సహాయాన్ని అందించగలుగుతాయి మరియు నియంత్రణలో ఉంచుతాయి.

**4. అనుబంధ విధులు:-** ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య రాజకీయ సమాచారం అందించే ముఖ్య ప్రతినిధులు ఎన్నికలే ప్రజలు తమ రాజకీయ ప్రతినిధులతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉండుటకు ఎన్నికలు సహాయపడుతాయి.

**7. ఎన్నికల సంస్కరణలపై ఒక వ్యాసం రాయండి?**

భారతదేశంలో ఎన్నికల వ్యవస్థ ఎన్నికల ప్రక్రియలను పరిశీలించి క్రింది పేర్కొన్న సంస్కరణలను వివిధ కమిటీల ప్రతిపాదించినాయి. వాటిలో ముఖ్యమైనవి.

**1. ఓటు అర్హత వయస్సు తగ్గింపు:-** దేశ రాజకీయాలలో యువతకు అవకాశం కల్పించుటకు ఓటింగ్ వయస్సును 6వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 21 సం॥ల నుంచి 18 సం॥లకు తగ్గించడమైనది.

**2. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు:-** బ్యాలెట్ పత్రాలకు బదులుగా 1998 సం॥లో ప్రయోగాత్మకంగా కొన్ని నియోజక వర్గాలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఉపయోగించినారు. 1998 సాధారణ ఎన్నికలలో దేశం మొత్తానికి EVM (Electronic Voting Machine)ను ఉపయోగించడం జరిగింది.

**3. ఎన్నికల సంఘానికి ఉద్యోగుల బదిలీ:-** ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితా తయారి, సవరణ వంటి విధుల నిర్వహణకు ప్రభుత్వ సిబ్బందిని 1988 నుంచి ఎన్నికల సంఘానికి తాత్కాలికంగా బదిలీ చేయడమైనది.

**4. మద్యం అమ్మకాలపై నిషేదం:-** ఎన్నికల గడువు ముగియడానికి 48 గంటల ముందు నుండి మద్యం లేదా ఇతర మత్తుపానీయాలు అమ్మడం, పంపిణీ చేయడం, ఓటర్లకు అందించడం నేరం. ఈ నిబంధన పాటించకపోతే శిక్షించబడతారు. ఆ సమయంలో మద్యం షాపులకు ప్రభుత్వం సీలువేసి మూసివేస్తారు.

**5. అభ్యర్థి మరణం:-** ఎన్నికల సమయంలో అభ్యర్థి మరణిస్తే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి చెందినచో 7 రోజులలో మరొక అభ్యర్థిని రాజకీయ పార్టీ ప్రకటించాలి. స్వతంత్ర అభ్యర్థి మరణించినచో ఎన్నికల సంఘం ఎన్నికను వాయిదా వేయరాదు.

**6. రెండు నియోజక వర్గాలలో అభ్యర్థి పోటీకి పరిమితం చేయడం:-** పార్లమెంటు లేదా శాసన సభ్యులు ఒకేసారి రెండు కంటే ఎక్కువ నియోజక వర్గాలలో పోటీ చేయరాదు.

**7. ఆయుధాలపై నిషేదం:-** పోలింగ్ కేంద్రం సమీపంలో గాని పోలింగ్ కేంద్రం లోపలికి గాని ఏరకమైన ఆముధాలతో ఎవరూ ప్రవేశించరాదు. అలా చేసినచో నేరంగా పరిగనిస్తూ జైలుశిక్ష విధించవచ్చు.

**8. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్:-** ఎన్నికల సంఘంచే గుర్తించబడిన కొన్ని వర్గాల వ్యక్తులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోనుటకు 1999 సం॥లో అవకాశం ఇవ్వబడినది.

**9. ప్రతినిధి ద్వారా ఓటు వేసే సదుపాయం:-** సైనిక సళాలలో పని చేయు సిబ్బంది తమ ఓటు హక్కును అనుమతి పొందిన అభ్యర్థి ద్వారా ఉపయోగించుకొనుటకు 2003 నుంచి అవకాశం ఇవ్వబడినది.

**10. అభ్యర్థుల నేర చరిత్ర, ఆస్తుల ప్రకటన:-** పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు తప్పని సరిగా తమ నేర చరిత్ర, జైలుశిక్ష వివరాలు, స్థిర చరాస్తుల వివరాలు, ప్రభుత్వానికి చెల్లించవలసిన బాకీలు, అప్పులు మరియు తమ విద్యార్హతలు నామినేషన్ పత్రాలలో తెలియవరచవలసి ఉంటుంది.

**11. ఓటర్ల జాబితాలు ఉచితంగా అందించడం:-** 2000 సం॥లో చేసిన నిబంధనల మేరకు రాజకీయ పార్టీలు, ఇతర స్వతంత్ర అభ్యర్థులకు ఉచితంగా ఓటర్ల జాబితాలు అందజేయాల్సి ఉంటుంది.

**12. రాజకీయ పార్టీలకు విరాళాలపై అనుమతి:-** వ్యక్తులు, ప్రభుత్వేతర సంస్థల నుంచి వచ్చు విరాళాలను రాజకీయ పార్టీలు స్వీకరించవచ్చని ఎన్నికల సంఘం ప్రకటించినది.

**13. అభ్యర్థుల దరఖాస్తు సొమ్ము పెంపు:-** లోక్‌సభ, రాష్ట్ర శాసన సభకు పోటీ చేయు అభ్యర్థులు చెల్లించవలసిన దరఖాస్తు సొమ్మును ఎన్నికల సంఘం పెంచబడినది.

లోక్‌సభ సభ్యుడు - 10 వేల నుంచి 25 వేల రూపాయలు

లోక్‌సభ సభ్యుడు (SC,ST అభ్యర్థులు) 5 వేల నుంచి 12500 రూపాయలు

విధానసభ సభ్యుడు - 5 వేల నుంచి 10 వేల రూపాయలు

విధానసభ సభ్యుడు (SC,ST అభ్యర్థులు) 2500 నుంచి 5 వేల రూపాయలు

**14. ప్రవాస భారతీయులకు ఓటుహక్కు:-** అనేక కారణాల వలన భారతదేశానికి వెలుపల విదేశాలలో నివసించే భారతీయులకు 2010 నుంచి ఓటు హక్కు కల్పించడమైనది.

**15. ఎన్నికల వ్యయ పరిమితి పెంపు:-** 2011సం॥ నుంచి పార్లమెంటు విధానసభకు పోటీ చేయు అభ్యర్థుల ఎన్నికల వ్యయంను ప్రభుత్వం పెంచినది.

**8. ప్రాతినిధ్యం అనగానేమి? భారతదేశంలో ఎన్నిరకాల ప్రాతినిధ్య వ్యవస్థలు ఉన్నయో తెలపండి?**

ఆధునిక ప్రజాస్వామ్య దేశాలలో ప్రజలలో ఎన్నుకోబడిన ప్రతినిధులచే పరిపాలించబడుతాయి. దీనినే ప్రాతినిధ్య ప్రభుత్వం అని అంటారు. ఇటువంటి ప్రభుత్వంలో ప్రజలు శాసనాల తయారీ కొరకు ప్రతినిధులను ఎన్నుకొంటారు భారతదేశంలో మూడు రకాల ప్రాతినిధ్య వ్యవస్థలు అమలులో ఉన్నాయి.

1. ప్రాదేశిక ప్రాతినిధ్య పద్ధతి
2. వృత్తి ఆధారిత ప్రాతినిధ్య పద్ధతి
3. బహుళ ప్రాతినిధ్య పద్ధతి

**1. ప్రాదేశిక ప్రాతినిధ్య పద్ధతి:-** ప్రాదేశిక ప్రాతినిధ్య పద్ధతిలో దేశంలోని గల ఓటర్లందరిని వివిధ నియోజక వర్గాలుగా విభజించి ప్రతి నియోజక వర్గం నుంచి ఒకరు లేదా అంతకన్నా ఎక్కువ ప్రతినిధులను ఓటర్లచే ఎన్నుకుంటారు. ఆ ప్రాంతంలోని ఓటర్లందరు తమ ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటారు. ఒక నియోజక వర్గం నుంచి ఒక ప్రతినిధి అయితే దానిని ఏక సభ్య నియోజక వర్గం అంటారు, అలా కాకుండా ఒకరి కన్నా ఎక్కువ మంది ప్రతినిధులు ఎన్నికైతే దానిని బహుళ సభ్య నియోజక వర్గం అంటారు.

**2. వృత్తి ఆధారిత ప్రాతినిధ్య పద్ధతి:-** పౌరులు చేసే వృత్తుల ఆధారంగా నియోజక వర్గాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది ఇటువంటి ప్రాంతాలలో పౌరులు ఒకేరకమైన వృత్తులలో ఉంటూ నివాసం ఉంటారు. వైద్యులు, వ్యవసాయదారులు, వ్యాపారులు, న్యాయవాదులు, శ్రామికులు మొదలైన వారు వృతి సంఘాలను కలిగి ఉంటారు. అనగా వృత్తి ఆధారంగా ప్రాతినిధ్యం ఉండాలి కాని ఎక్కవ సంఖ్యలో వృత్తుల పనులు నిర్వహిస్తున్న ప్రజలు ఉన్న దేశంలో అన్ని వృత్తుల వారికి ప్రాతినిధ్యం కల్పించడం సాధ్యం కాదని చెప్పవచ్చు.

**3. బహుళ ప్రాతినిధ్యపద్ధతి:-** బహుళ ప్రాతినిధ్య పద్ధతిలో ఓటర్లకు వృత్తి, ఆస్తి అర్హతలుగా వారికి ఒకటి కన్నా ఎక్కవ ఓట్లు ఇవ్వబడుతాయి. నియోజకవర్గ అభ్యర్థిని, ఉద్యోగ సంఘాల ప్రతినిధులను ఎన్నుకొనుటకు పౌరులకు ఒకటి కన్నా ఎక్కువ ఓటు హక్కును ఇస్తారు, కాని ఆధునిక రాజ్యాలు బహుళ ప్రాతినిధ్య ఓటును అంగీకరించడం లేదు అని ఒక వృత్తి - ఒక ఓటు సూత్రాన్ని పాటిస్తున్నాయి.

**9. భారతదేశ ఎన్నికల వ్యవస్థపై ఒక వ్యాసం రాయండి లేదా భారతదేశ ఎన్నికల వ్యవస్థ యొక్క ముఖ్య లక్షణాలను తెలపండి?**

భారత రాజ్యాంగంలోని 15వ భాగంలో 324 నుంచి 329 వరకు గల ప్రకరణలు భారతదేశంలోని ఎన్నికల వ్యవస్థ గురించి వివరిస్తాయి. క్రింది ముఖ్య లక్షణాలు భారతదేశంలోని ఎన్నికల వ్యవస్థ గురించి తెలియజేస్తాయి.

**1. ప్రజా ప్రతినిధుల ప్రత్యక్ష ఎన్నిక:-** భారతదేశంలో ప్రజలు తమ ప్రతినిధులను ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. పార్లమెంటు సభ్యుడు, రాష్ట్ర శాసనసభ సభ్యులను, గ్రామ పంచాయితీ సభ్యులను, నగర పాలక సభ్యులను ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు.

**2. పరోక్ష ఎన్నికలు:-** రాజ్యసభ సభ్యులు, విధాన మండలి సభ్యులు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు పరోక్ష ఎన్నికలు జరుగుతాయి. నిష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి.

**3. వయోజన ఓటు హక్కు:-** భారత రాజ్యాంగం భారత పౌరులకు కుల, మత, జాతి, లింగ వివక్షత లేకుండా 18 సం॥లు నిండిన పౌరులందరికీ వయోజన ఓటు హక్కు కల్పించబడినది.

**4. షెడ్యూల్ కులాల, తెగలకు సీట్లు కేటాయింపు:-** రాజ్యాంగంలోని 330,332 ప్రకరణ ప్రకారం లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో షెడ్యూల్ కులాలు, తెగల తురగతులకు ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించినది. వారికి కేటాయించిన స్థానాలలో ఆయా తెగలకు చెందిన అభ్యర్థులు మాత్రమే పోటీ చేయాలి.

**5. నియామకం:-** రాజ్యాంగంలోని 337 ప్రకరణ ప్రకారం లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను , రాష్ట్ర శాసనసభకు ఒక ఆంగ్లో ఇండియన్ రాష్ట్రపతి నియమిస్తాడు.

**6. ఓటరు జాబితాల సవరణ:-** భారతదేశంలో ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి మరియు ప్రతి సాధారణ ఎన్నికలకు ముందు ఎన్నికల సంఘం ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటరు నమోదు కార్యక్రమాలను ఎన్నికల సంఘం చేపడుతుంది.

**7. ప్రాదేశిక, ఏక సభ్య నియోజక వర్గాలు:-** భారత ఎన్నికల వ్యవస్థ ఏక సభ్య ప్రాదేశిక నియోజక వర్గాలను ఏర్పాటు చేసింది. అనగా ఒక నియోజక వర్గం నుంచి ఒక శాసన సభ్యుడికి ఒక పార్లమెంటు సభ్యుడుని ఓటర్లు ఎన్నిక చేసుకుంటారు.

**8. నియోజక వర్గాల పునర్విభజన:-** నియోజక వర్గాల పునర్విభజన సంఘం ప్రతి 10సం॥లకు ఒకసారి జనాభా లెక్కల ఆధారంగా నియోజక వర్గాల పునర్విభజన చేపడతారు.

**9. రహస్య బ్యాలెట్‌పద్ధతి:-** ఓటర్లు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకొనేందుకు రహస్య బ్యాలెట్ పద్ధతికి వీలు కల్పించినది ఇటువంటి విధానం ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వహించుటకు చాలా అవసరం.

**10. ఓటింగ్ యంత్రాలను ప్రవేశ పెట్టడం:-** భారత ఎన్నికల సంఘం ఎన్నికలలో ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకొనేందుకు ఓట్ల లెక్కింపుకు ఓటింగ్ యంత్రాలను ప్రవేశ పెట్టినది. బ్యాలెట్ పత్రాలకు బదులు ఓటింగ్ యంత్రాలను ఉపయోగిస్తున్నారు. వీటిని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషిన్ (EVM) అంటారు.

**11. పరస్పర ఆధిక్యత ఓటు పద్ధతి:-** ప్రతి నియోజక వర్గంలో ఎన్నికలలో తోటి అభ్యర్థుల కన్నా ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని ప్రజాప్రతినిధిగా ప్రకటిస్తారు. వివిధ పార్టీ అభ్యర్థుల సమక్షంలో ఎన్నికల అధికారి ఓట్ల లెక్కింపు జరిపి ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని గెలిచినట్లు ప్రకటిస్తారు.

# 12. రాజకీయ పార్టీలు

**1. రాజకీయ పార్టీ అనగానేమి? దాని విధులను వివరించండి?**

రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యం చక్కగా పనిచేయడానికి రక్త ప్రసరణవలే పనిచేస్తాయి. ప్రజా అభిప్రాయాన్ని రూపొందించడంలో, పెంపొందించడంలో రాజకీయ పార్టీలు ప్రధాన సాధనాలుగా పనిచేస్తాయి.

**రాజకీయ పార్టీ లక్షణాలు -** రాజకీయ పార్టీ క్రింది లక్షణాలను కలిగి ఉంటాయి.

1. ఉమ్మడి ప్రయోజనాలు, విలువలు కలిగి ఉండి వ్యక్తుల సమూహంగా రాజకీయ పార్టీ ఉంటుంది.
2. రాజకీయ పార్టీ సొంత రాజకీయ భావాజాలాన్ని కలిగి ఉంటుంది.
3. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికల ద్వారానే అధికారం పొందడానికి ప్రయత్నిస్తుంది.
4. జాతి ప్రయోజనాలను జాతి సంక్షేమాన్ని పెంపొందించడానికి రాజకీయ పార్టీ ప్రయత్నిస్తుంది.

**రాజకీయ పార్టీ విధులు -**

1. సామాజిక ప్రయోజనాల సమీకరణ, వ్యక్తీకరణ
2. రాజకీయ భర్తీ
3. ప్రజాభిప్రాయ సాధనాలు
4. శాసనాల తయారీ
5. ప్రతిపక్ష పాత్ర
6. ప్రభుత్వ యంత్రాంగం, సంక్షేమ పధకాల అమలు
7. రాజకీయ వ్యవస్థకు న్యాయబద్ధత చేకూర్చడం

**2. పార్టీ వ్యవస్థ గురించి నీకు ఏమి తెలియును? పార్టీ వ్యవస్థ రకాలపై ఒక సమాధానం రాయండి?**

పార్టీ వ్యవస్థ అనేది సాంఘీక, రాజకీయ ప్రక్రియలు, సాంఘీక సంస్థలు, రాజకీయ సమూహాలు వాటి మధ్య సంబంధాలు మొదలైన వాటి సమాహారంగా పేర్కొనవచ్చు.

**పార్టీ వ్యవస్థ రకాలు** - పార్టీ వ్యవస్థను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు

1. ఏకపార్టీ వ్యవస్థ   2. రెండు పార్టీల వ్యవస్థ   3. బహుళ పార్టీ వ్యవస్థ

**1. ఏక పార్టీ వ్యవస్థ:-** ఏక పార్టీ వ్యవస్థలో ఒకే రాజకీయ పార్టీ ఉంటుంది. ఇతర రాజకీయ పార్టీలు పనిచేయడానికి అనుమతి ఉండదు. ఉదా: జర్మనీలో నాజి పార్టీ, ఇటలీలో ఫాసిస్టు పార్టీలను ఏక పార్టీ వ్యవస్థగా పేర్కొనవచ్చు

**2. రెండు పార్టీల వ్యవస్థ:-** రెండు పార్టీల వ్యవస్థలో రెండు ప్రధాన రాజకీయ పార్టీలు ఉంటాయి. వీటిలో ఒకటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే మరొకటి ప్రతిపక్ష పార్టీగా విధులను నిర్వహిస్తుంది. ఈ పద్ధతిలో అధికారం రెండు రాజకీయ పార్టీల మధ్యనే ఉంటుంది. ఉదా: ఇంగ్లాండులో లేబర్‌పార్టీ, కన్జర్వేటివ్ పార్టీ అలాగే అమెరికాలో రిపబ్లిక్, డెమెక్రటిక్ పార్టీలు.

**3. బహుళ పార్టీ వ్యవస్థ:-** ఈ పద్ధతిలో ఎక్కువ పార్టీలు ఉంటాయి అవి అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీకి సేహ్న బంధంలో ఉంటాయి. ఉదా: భారతదేశం, ఫ్రాన్స్, స్వీడన్.

**3. భారతదేశ పార్టీ వ్యవస్థ లక్షణాలను రాయండి?**

భారతదేశంలో రాజకీయ పార్టీ వ్యవస్థ క్రింది లక్షణాలను కలిగి ఉంటుంది.

**1. బహుళ పార్టీ వ్యవస్థ:-** వయోజన ఓటింగ్, బౌగోళిక విస్తీర్ణం, విచిత్ర రాజకీయ ప్రక్రియలు వంటి కారణాల వల్ల భారతదేశంలో ఎక్కువ సంఖ్యలో రాజకీయ పార్టీలు ఏర్పడడానికి దోహదం చేసాయి. ప్రస్తుతం దేశంలో 6 జాతీయ పార్టీలు, 64 రాష్ట్ర స్థాయి పార్టీలు ఉన్నాయి.

**2. ఏక పార్టీ ఆధిపత్య వ్యవస్థ:-** భారతదేశంలో అనేక పార్టీలు ఉన్నప్పటికి ఎక్కువ కాలం పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.

**3. స్పష్టమైన భావజాలం లేకపోవడం:-** BJP, CPI, CPI(M) పార్టీలకు మినహా మిగిలిన ఇతర పార్టీలకు స్పష్టమైన సిద్ధాంతాలు లేవు

**4. వ్యక్తి పూజ:-** భారతదేశంలో పార్టీ సిద్ధాంతం కంటే పార్టీ నాయకునికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. పార్టీలు వారి నాయకుని ద్వారానే ఎక్కువ ఖ్యాతిని పొందుతారు. ఉదా: కాంగ్రెస్ పార్టీలో ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం NT రామారావు వలన గుర్తింపు పొందినాయి.

**5. సాంప్రదాయక అంశాలు:-** భారతదేశంలో అనేక పార్టీలు మతం, కులం, భాష, సంస్కృతి, తెలగ ఆధారంగా ఏర్పడుతాయి. ఉదా: శివసేన, హిందూ మహాసభ, ముస్లింలీగ్

**6. ప్రాంతీయ పార్టీలు:-** భారతదేశంలో అనేక రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు ఏర్పడి అధికారం చేపట్టినాయి. ఉదా: AP లో తెలుగుదేశం పార్టీ, తమిళనాడులో AIDMK

**7. చీలికలు:-** వర్గపోరు, చీలికలు, విలీనాలు అనేవి భారతదేశ రాజకీయ పార్టీలలో ప్రధాన అంశాలు.

**8. సమర్థవంతమైన పతిపక్షం లేకపోవడం:-** భారతదేశం రాజకీయ వ్యవస్థలో సమర్ధవంతమైన ప్రతిపక్షం లేకపోవడం ప్రధాన లోపం.

**4. భారతదేశంలో కాంగ్రెస్ పార్టీపై సమాధానం వ్రాయండి?**

భారతదేశంలో భారత జాతీయ కాంగ్రెస్ అతి పెద్ద ప్రధాన పార్టీ దీనిని 1885లో A.O. హ్యోమ్ స్థాపించాడు.

భారతదేశం స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యపాత్ర పోషించినది. స్వాతంత్ర్యం సాధించిన తరువాత దేశాన్ని పరిపాలించే బాధ్యతను స్వీకరించి రెండు దశాబ్దాల పాటు అధికారం చేపట్టినది. 1960లో కాంగ్రెస్ రెండుగా చీలినది. 1977లో పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయి ప్రతిపక్ష పార్టీ స్థాయిలో దిగజారిపోయింది.

స్వాతంత్ర్యం సాధించిన తరువాత జరిగిన 15 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆరుసార్లు ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ సాధించినది. 4 సార్లు సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించినది. మొత్తం 49 సం॥ల పాటు కేంద్రంలో అధికారం చెలాయించినది నెహ్రూ మొదలుకొని మన్‌మోహన్‌సింగ్ వరకు 7 గురు కాంగ్రెస్ ప్రధాన మంత్రులు దేశాన్ని పాలించారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ నాయికత్వంలోని UPA సంకీర్ణ ప్రభుత్వంను ఏర్పాటు చేసినది. 2014లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ ఓటమిని చవిచూసి 44 స్థానాలు మాత్రమే గెలుచుకుంది.

**5. భారతదేశంలో భారతీయ జనతా పార్టీ గురించి వివరించండి?**

భారతీయ జనసంఘ్‌ను 1750న శ్యాం ప్రసాద్ ముఖర్జీ స్థాపించనాడు. దీనిని సవరించిన స్వరూపంగా భారతీయ జనతా పార్టీ 1980లో స్థాపించారు. ఇది హందూ సంస్థలైన రాష్ట్రీయ స్వయం సేవగ్ సంఘ్ (RSS), విశ్వ హిందూ పరిషత్ (VHP)ల కలసి పనిచేస్తుంది.

1984లో పార్టీ స్థాపించిన తొలిరోజులలో BJP రెండు సీట్లను మాత్రమే సాధించనది తరువాతి కాలంలో రామజన్మభూమి అంశం ఆధారంగా తన బలాన్ని పెంచుకుంది. 1996 కల్లా BJP పార్లమెంటులో అతిపెద్ద పార్టీగా మారింది. 1998 ఎన్నికలో నేతృత్వంలో జాతీయ ప్రజాస్వామ్య కూటమిగా అధికారంలోకి వచ్చినది తరువాత 2004, 2009లో జరిగిన ఎన్నికల్లో ఇది పరాజయం పాలైనది దాదాపు 10సం॥ల పాటు ప్రతిపక్ష పార్టీగా కొనసాగినది. 2014లో జరిగిన ఎన్నికల్లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోడి BJP ని నడిపించి పార్టీకి స్పష్టమైన మెజారిటీ అందించగలిగాడు. నరేంద్రమోడి ప్రధానమంత్రిగా BJP నేతృత్వంలో ఏర్పడిన NDA ప్రభుత్వం సంకీర్ణ ప్రభుత్వంగా కొనసాగుతున్నది.

**6. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీపై ఒక సమాధానం రాయండి?**

ఆంధ్రప్రదేశ్‌లో 1983లో N.T. రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించాడు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించడానికి అనేక అంశాలు కారణం అయ్యాయి నిరుద్యోగం, ధరల పెరుగుదల, అవినీతి, తరుచూ ముఖ్యమంత్రులు మారడం వంటి అంశాలు కాంగ్రెస్ పార్టీ పతనానికి దారితీశాయి. ఆంధ్రుల ఆత్మగౌరవం వంటి నినాదాలతో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం చేసింది.

1983లో విధానసభలో తెలుగుదేశం పార్టీ మెజారిటీ స్థానాలు సాధించుకోవడంతో పాటు లోక్‌సభ, రాజ్యసభలో కూడ సీట్లను గెలుచుకుంది. ఈ పార్టీ వ్యవస్థ అత్యంత కట్టుదిట్టంగా నిర్మితమై గ్రామ స్థాయిలో బలంగా చొచ్చుకుపోయి అట్టడుగు వర్గాల మద్ధతును సంపాదించినది. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో 1983 నుంచి 1989 వరకు 1994 నుంచి 2004 వరకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినది. ప్రస్తుతం పార్టీ అధ్యక్షునిగా చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నారు.

తెలుగుదేశం పార్టీ విజయావకాశాలు 2004, 2009 తగ్గిపోయాయి 2014లో జరిగిన 14వ శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ 174 స్థానాలకు 102 స్థానాలు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పరిచింది. శ్రీ నారా చంద్రబాబునాయుడు విభజించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యాడు.

**7. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అవతరణకు తోడ్పడిన పరిస్థితులను తెలపండి?**

భారతదేశంలో చెలరేగిన ఉద్యమాలలో తెలంగాణ రాష్ట్ర పోరాటం ఒక సుధీర్ఘమైన ఉధ్యమంగా పేర్కొనవచ్చు. 1950లో ప్రారంభమై 2014లో ఇది తన లక్ష్యాన్ని చేరుకుంది.

2001 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రత్యేక అజెండాగా తెలంగాణ రాష్ట్ర సమితిని K. చంద్రశేఖర్ రావు ఏర్పాటు చేసినారు. 2004లో జరిగిన ఎన్నికలలో TRS పార్టీ కాంగ్రెస్‌పార్టీతో కూడుకుని 26 అసెంబ్లీ స్థానాలు 5 పార్లమెంటు స్థానాలను గెలుచుకుంది కాని ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకోలేకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి తన మద్ధథూ వెనక్కి తీసుకుంది.

TRS కు చెందిన శాసన సభ్యులు పార్లమెంటు సభ్యులు ప్రత్యేక రాష్ట్ర సాధనకు అనుకూలంగా 2008లో రాజీనామా చేసినారు.

2009న ప్రత్యేక తెలంగాణ సాధనకు KCR నిరాహారదీక్ష చేస్తున్నట్లు ప్రకటించినాడు. విధ్యార్థులు, ఉద్యోగులు, ప్రజాసంఘాలు ఉధ్యమానికి మద్ధతు ప్రకటించారు. K. చంద్రశేఖర్‌రావు ఆరోగ్యం విషమించడంతో కేంద్రంలోని UPA ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించి, వెనక్కి తగ్గినది. ప్రొఫెసర్ కోదండరామ్ నాయకత్వంలో చంద్రశేఖర్ రావు తెలంగాణ JAC ని స్థాపించి నిరసనలు, పోరాటాలు జరిపినది. 4 సం॥ల పాటు జరిగిన శక్తివంతమైన నిరసనలతో UPA ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ప్రక్రియను ప్రారంభించి 2014లో పార్టమెంటులోని ఉభయసభలు ప్రత్యేక రాష్ట్ర బిల్లును ఆమోదించడంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా 2014 జూన్ 2న ఏర్పడినది. 2014లో జరిగిన ఎన్నికలలో TRS పార్టీ మెజారిటీ స్థానాల్లో విజయం సాధించి K. చంద్రశేఖర్ రావు తొలి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

**8. పార్టీలోని వివిధ రకాలను తెలిపి భారతదేశంలో ప్రాంతీయ పార్టీల పాత్రను అంచనా వేయండి?**

పార్టీలోని వివిధ రకాలు - ఆధునిక ప్రజాస్వామ్య రాజ్యాంలో 4 రకాలైన రాజకీయ పార్టీలు ఉంటాయి. అవి

1. నిరోధకవాద పార్టీలు
2. సాంప్రదాయక పార్టీలు
3. ఉదారవాద పార్టీలు
4. విప్లవాత్మక పార్టీలు

నిరోధకవాద పార్టీలు పూర్వపు సాంఘిక, రాజకీయ సంస్థలను సమర్థిస్తాయి, సాంప్రదాయక పార్టీలు యధాతద స్థితిని విశ్వసిస్తాయి ఉదారవాద పార్టీలు కొన్ని మార్పులను ప్రవేశపెట్టడానికి పనిచేస్తాయి. విప్లవాత్మక పార్టీలు ప్రస్తుత వ్యవస్థను కూలద్రోసి కొత్త వ్యవస్థ స్థాపన కోసం పనిచేస్తాయి.

భారత రాజకీయాలలో ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యం:- భారత రాజకీయాలలో ప్రాంతీయ పార్టీల గురించి వివరిస్తూ బాంబేవాల్ కొన్ని ప్రత్యేక అంశాలను గుర్తించాడు.

1. భారతదేశంలో ప్రాంతీయ పార్టీల స్థాపన ఏకపార్టీ వ్యవస్థకు సవాలుగా నిలిచాయి.
2. ప్రాంతీయ పార్టీలు కేంద్ర రాష్ట్ర సంబంధాలపై ఒక బలమైన ప్రభావాన్ని చూపాయి.
3. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అవసరాలపై, డిమాండ్లపై ఎక్కువగా స్పందించడం మొదలైంది.
4. ప్రాంతీయ పార్టీలు రాజకీయాలలో పోటీతత్వం పెంచాయి దీనివలన రాజకీయాలలో ప్రజల భాగస్వామ్యం పెరిగింది.
5. ప్రాంతీయ పార్టీల వలన ప్రజలు నాయకులతో సన్నిహితంగా మెలిగే అవకాశం కలిగి ఉండటం, తమ సమస్యల పరిష్కారానికి ప్రాంతీయ నాయకున్ని తేలికగా కలుసుకోవడం.

భారతదేశంలో ప్రాంతీయ పార్టీలు 1996 తరువాత రాజకీయాలలో ముఖ్యపాత్ర పోషించాయి. అనేక రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నాయి ఉదా: AIDMK, తెలుగుదేశం, TRS మొ॥నవి. ప్రస్తుతం కేంద్రంలో NDA ప్రభుత్వంలో 23 ప్రాంతీయ పార్టీలు భాగస్వామ్యం కలిగి ఉన్నాయి.

ప్రాంతీయ పార్టీల అవతరణ, జనాకర్షణ దేశంలో ఒక నూతన అలోచనా విధానానికి కారణం అవుతున్నది. ఇవి జాతీయ స్థాయిలోను రాష్ట్ర స్థాయిలోను ప్రభుత్వ విధానాల రూపకల్పనలో కీలకపాత్ర పోషిస్తున్నాయి కనుక ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉత్తమ మౌలిక సదుపాయాలను అందించడానికి ప్రాంతీయ పార్టీలు నిజాయితీగా ప్రయత్నించాలి.

**9. భారతదేశంలో ఏకపార్టీ ఆధిపత్యంపై ఒక వ్యాసం రాయండి?**

భారతదేశంలో స్వాతంత్ర్య పోరాటానికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహించి స్వాతంత్ర్యం సాధించిన తరువాత ఒక రాజకీయ పార్టీగా కొనసాగినది. దేశ రాజకీయాలలో కాంగ్రెస్‌పార్టీ 1969 వరకు ఏకపార్టీ ఆధిపత్య వ్యవస్థగా కొనసాగినది.

స్వాతంత్ర్యానంతరం జరిగిన 15 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆరుసార్లు స్పష్టమైన మెజారిటీ సాధించినది 4 సార్లు సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వం వహించినది. దాదాపు 49 సం॥ల పాటు కేంద్ర ప్రభుత్వానికి నాయకత్వం వహించినది. మొదటి కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రధాని నెహ్రూ మొదలుకొని మన్‌మోహన్‌సింగ్ వరకు ఏడుగురు కాంగ్రెస్ ప్రధానులు దేశాన్ని పరిపాలించారు.

2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ నాయకత్వంలోని ఐక్య ప్రగతిశీల కూటమి UPA మన్‌మోహన్‌సింగ్ ప్రధానిగా సంకీర్ణ ప్రభత్వాలను ఏర్పరచింది. 2014 జరిగిన 16వ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఓటమిని చవిచూచి లోక్‌సభలో 44 స్థానాలు మాత్రమే గెలుసుకుంది.

# 13. ఆంధ్రప్రదేశ్ ఇండియాలో ఇటీవలి పరిణామాలు

**1. జాతీయ మానవ హక్కుల సంఘం విధులను వివరించండి?**

జాతీయ మానవ హక్కుల సంఘం క్రింది విధులను నిర్వహిస్తుంది.

1. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన అంశాల విచారణ.

2. న్యాయ స్థానాల విచారణలో మానవ హక్కులకు సంబంధించిన అంశాలు ఉంటే జోక్యం చేసుకోవడం.

3. కారాగారాలను సందర్శించడం అక్కడి పరిస్థితులను చూసి సూచనలు చేయడం.

4. మానవ హక్కులను అనుభవించడంలో ఎదురయ్యే ఆటంకాలను ఎదుర్కొని నివారణ చర్యలు సూచించడం.

5. మానవ హక్కులకు సంబంధించిన అంశాలపై పరిశోధనలు చేయడం.

6. ప్రజలలో మానవ హక్కుల పట్ల అవగాహన పెంపొందించడం.

7. మానవ హక్కుల విషయంలో స్వచ్ఛంద సంస్థల కృషిని ప్రోత్సహించడం.

8. హక్కులను కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందించడంలో అధికారులకు సూచనలు చేయడం.

**2. కేంద్ర సమాచార సంఘం ఏవిధంగా నిర్మితమైనది?**

కేంద్ర సమాచార సంఘంను ఒక ప్రత్యేక గెజిట్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఈ సంఘంలో ఒక ప్రధాన సమాచార కమీషనర్, పదిమందికి మించకుండా సమాచార కమీషనర్లు ఉంటారు. వీరు రాష్ట్రపతిచేత నియమించబడతారు. దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. పత్రికారంగం, సామాజికసేవ ప్రభుత్వ నిర్వహణ మొదలైన అంశాలలో అనుభవం కలవారు కమీషనర్లుగా నియమించబడుతారు. వీరు 5 సం॥ల పాటు లేదా 65 సం॥ల వయస్సు వరకు అధికారంలో ఉంటారు. ప్రధానమంత్రి, క్యాబినెట్ మంత్రులు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడుల కూడిన కమిటీ సూచనల మేరకు నియమించబడతారు.

**3. సమాచార సంఘం అధికారాలు, విధులు ఏవి?**

కేంద్ర సమాచార సంఘం క్రింది విధులను నిర్వహిస్తుంది.

1. పౌరుల నుంచి ఫిర్యాదులు తీసుకొని వాటిని సంబంధిత శాఖలకు తెలియజేసి సమాచారం పొందుటకు చర్యలు తీసుకుంటుంది.

2. వివిధ శాఖల సమాచారం పొందుటకు చర్యలు తీసుకుంటుంది.

3. సమాచారం ఇవ్వకుండా నిరాకరించిన అధికారులపై చర్యలు తీసుకుంటుంది.

4. వివిధ శాఖలు ఇచ్చిన సమాచారం అసంపూర్ణంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకుంటుంది.

5. విచారణ సమయంలో కమీషన్‌కు సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలు ఉంటాయి. సంబంధించిన అధికారిని హాజరు కమ్మని వివిధ రికార్డులు తనఖీ చేయడం, అఫిడవిట్‌లు స్వీకరించడం మొదలైన అధికారాలు ఉంటాయి.

6. వివిధ శాఖల నుంచి సమాచార హక్కు చట్టం గురించి నివేదికలు కోరడం.

7. సమాచార హక్కుకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం.

8. కమీషన్ తన నివేదికను కేంద్ర ప్రభుత్వంనకు సమర్పిస్తుంది.

**4. సమాచారం పొందుటకు సమయ పరిమితి ఏమిటి?**

దేశంలోని ఏ పౌరుడైన కొన్ని పరిమితులకు లోబడి సమాచారం పొందవచ్చును. ధరఖాస్తుదారుడు తనకు కావలసిన సమాచారాన్ని సమాచార అధికారి ద్వారా ఒక దరఖాస్తు ద్వారా కోరవచ్చు, రూ॥ 10/- కూడిన డిమాండ్ డ్రాఫ్ట్ (DD), చెక్కు, పోస్టల్ ఆర్డర్‌ను ధరఖాస్తుకు జతపరచాలి. పేదరికం దిగువన గల ప్రజలకు రుసుము చెల్లింపు నుంచి వినహాయింపు ఇవ్వబడినది.

సమాచారాన్ని సమాచార అధికారి దరఖాస్తుదారునికి 30 రోజులలో అందించాలి. సమాచారంలో జీవనం, స్వేచ్ఛలకు సంబంధించిన అంశాలు ఉంటే 48 గంటలలోపు సమాచారం అందించాలి, మూడవ వ్యక్తి ఉన్నట్లైతే 40 రోజుల వ్యవధిలో సమాచారం అందించాలి. సమాచారం అందించే విషయంలో జాప్యం ఏర్పడిన లేదా తప్పుడు సమాచారం అందించిన సంబంధిత అధికారి రూ॥ 250/- రోజుకు దరఖాస్తుదారునికి చెల్లించాలి మరియు సంబంధిత అధికారిపై చర్యలు తీసుకునే వీలుంటుంది.

**5. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోదా గురించి శ్రీకృష్ణ కమిటీ చేసిన వివిధ ప్రతిపాదనలు ఏవి?**

శ్రీకృష్ణ కమిటీ ఆరు అంశాలతో కూడిన ప్రతిపాదనలు సూచించినది. అవి.

1. యధాతధ స్థితిని కొనసాగించడం.
2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సీమాంధ్ర, తెలంగాణ అను రెండు రాష్ట్రాలుగా విభజించి హైదరాబాదును కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించడం.
3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని హైదరాబాదు రాజధానిగా తెలంగాణ రాయలసీమ ప్రాంతాలలో రాయల తెలంగాణ ఏర్పాటు చేయడం, కోస్తా ప్రాంతాన్ని అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉంచడం.
4. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెలంగాణ, సీమాంధ్రగా విభజించి హైదరాబాదు ప్రాంతాన్ని ప్రత్యేక కేంద్ర పాలిత ప్రాంతంగా ఉంచడం. దానిని బౌగోళికంగా గుంటూరు, నల్గొండ, మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలతో అనుసంధానం కావించడం.
5. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెలంగాణ సీమాంధ్ర ప్రాంతాలుగా విభజించి తెలంగాణా కు హైదరాబాదు రాజధానిని చేయడం. సీమాంధ్రాకు నూతన రాజధానిని నిర్మించడం.
6. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని యధాతథంగా ఉంచి తెలంగాణ ప్రాంతా అభివృద్ధికి ఒక ప్రాంతీయ మండలిని ఏర్పాటు చేయడం.

**6. ఆంధ్ర రాష్ట్ర అవతరణ గురించి వివరించండి?**

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత ఆంధ్ర ప్రాంత నాయకులు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేసినారు కానీ భారత ప్రభుత్వం నియమించిన ధార్ కమిటీ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అనుకూలంగా లేదు. భారత జాతీయ కాంగ్రెస్ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటును పరిశీలించుటకు నెహ్రూ, పటేల్, పట్టాబి సీతారామన్యులు సభ్యులుగా త్రిసభ్య కమిటీని నియమించినది. మద్రాసు పట్టణం లేని ఆంధ్ర రాష్ట్రంను ఏర్పాటుకు కమిటీ సూచనలు వేయగా ఆంధ్ర ప్రాంతంలో గొడవలు చెలరేగినాయి. 1951లో స్వామి సీతరాం,1952లో పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధనకు ఆమరణదీక్ష ప్రారంభించినారు. 1952 నవంబరులో పొట్టి శ్రీరాములు మరణించడంతో ఆంధ్ర ప్రాంతంలో హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి, దానితో ప్రధాని నెహ్రూ 1952 డిశంబరులో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసున్నట్లు ప్రకటించినాడు. మద్రాసు రాష్ట్రాన్ని మినహాయించి 11 జిల్లాలతో 1953 ఆక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రం కర్నూలు రాజధానిగా ఎంపిక చేయడమైనది. 1937 ఆంధ్రా రాయలసీమ నాయకుల మధ్య కుదిరిన శ్రీబాగ్ ఒడంబడిక ప్రాతిపదికగా నిలిచింది. ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు వ్యవహరించారు.

**7. జై ఆంధ్ర ఉద్యమానికి దారితీసిన అంశాలను పరిశీలించండి?**

1972లో జై ఆంధ్ర ఉద్యమం జరిగింది. ముల్కీ నిబంధనలు జై ఉద్యమానికి ప్రాతిపదిక అయినది. తెలంగాణ ప్రాంతంలో జన్మించిన వారు లేదా 15 సం॥లు స్థిరనివాసం ఉన్నవాళ్ళను తెలంగాణ ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగాలలో నియమించాలని తెలంగాణ వాదులు పట్టుబట్టారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటిన తరువాత కూడ ముల్కీ నిబంధనలు తెలంగాణ ప్రాంతంలో అమలులో ఉన్నాయి. ఈ నిబంధనలు ఆంధ్ర ప్రాంత ప్రజలు ప్రభుత్వ ఉద్యోగం పొందటంలో ఆటంకాలుగా ఉన్నాయని ఆంధ్ర ప్రాంత ప్రజలు భావించారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని పరిశీలించి ముల్కీ నిబంధనలు సక్రమం అని తీర్పునిచ్చినది. ఈ తీర్పు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించినది హైదరాబాద్ పట్టణంలో ఆంధ్ర ప్రాంత ప్రజలు ద్వితీయ శ్రేణి పౌరులుగా దిగజారిపోయామని భావించారు. ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఆంధ్ర ప్రాంతం విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఏరపడాలనీ డిమాండుతో వారు జై ఆంధ్ర ఉద్యమం చేపట్టారు.

**8. మానవ హక్కులు ఏమిటో నిర్వచించి, భారతదేశంలో మానవ హక్కుల సంఘం నిర్మాణాన్ని వర్ణించండి?**

మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993 సెక్షన్ (d) మానవ హక్కులను క్రింది విధంగా నిర్వచించినది.

**<u>నిర్వచనం</u>**

మానవ హక్కులు అనేవి వ్యక్తి జీవనం, స్వేచ్ఛ, సమానత్వం, హోదాలకు సంబంధించినవి రాజ్యాంగం చేత హామీ ఇవ్వబడిన అంతర్జాతీయ చట్టాలు భారతదేశ న్యాయస్థానాల ద్వారా అమలు అవుతాయి.

**<u>నిర్మాణం:-</u>** జాతీయ మానవ హక్కుల సంఘం బహుసభ్య సంస్థ. దీనిని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అధ్యక్షత వహిస్తాడు. ఇందులో 4గురు సభ్యులు ఉంటారు, సుప్రీంకోర్టు ప్రస్తుత లేదా మాజీ న్యాయమూర్తి, హైకోర్టు ప్రస్తుత లేదా మాజీ న్యాయమూర్తి, మానవ హక్కుల విషయంలో అవగాహన ఉన్న ఇద్దరు ఇందులో సభ్యులుగా ఉంటారు. SC, ST సంఘం చైర్మన్‌లు, మైనారిటీ సంఘం, మహిళా సంఘం చైర్మన్‌లు దీనిలో పదవిరిత్యా సభ్యులుగా ఉంటారు.

**<u>నియమాకం:-</u>** ప్రధానమంత్రి అధ్యక్షతన గల నియమాక సంఘం సూచనల మేరకు రాష్ట్రపతి జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులను నియమిస్తాడు. లోక్‌సభ స్పీకర్, కేంద్ర హోంశాఖ మంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష సభ్యులు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు రాజ్యసభ డిప్యూటి చైర్మన్ ఈ నియామక సంఘంలో సభ్యులుగా ఉంటారు. మానవ హక్కుల చైర్మన్, సభ్యులు 5 సం॥ల పాటు లేదా 70 సం॥ వయస్సు వరకు పదవిలో ఉంటారు.

**9. సమాచార హక్కు చట్టం గురించి వివరించండి?**

2005లో పార్లమెంటు సమాచార హక్కు చట్టంను రూపొందించినది. ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం పాలనలో పారదర్శకతను పెంపొందించడం మరియు అవినీతిని అరికట్టడం.

**<u>సమాచారం అంటే ఏమిటి -</u>** సమాచారం అంటే ఒక భౌతిక రూపంలో ఉండేదిగా పేర్కొనవచ్చు డాక్యుమెంట్లు, మెమోలు, అభిప్రాయాలు, సలహాలు, నివేదికలు, కాగితాలు, పత్రికా ప్రకటనలు సమాచారం క్రిందికి వస్తాయి.

**<u>సమాచారం పొందడం -</u>** దేశంలోని ఏ పౌరుడైనా ఏ సంస్థ నుంచి ఎటువంటి సమాచారం అయినా పొందవచ్చు. సమాచారం పొందుటకు దరఖాస్తుదారుడు సమాచార అధికారిని ఒక దరఖాస్తు ద్వారా కోరతాడు. రూ॥ 10/- విలువ గల డిమాండ్ డ్రాఫ్ట్ (DD), చెక్కు, పోస్టల్ ఆర్డర్‌ను ధరఖాస్తుకు జతపరచాలి. పేదలకు రుసుము చెల్లింపు నుండి మినహాయింపు ఇవ్వబడినది.

సమాచారాన్ని సమాచార అధికారి ధరఖాస్తుదారునికి 30 రోజులలో అందించాలి. సమాచారంలో జీవనం, స్వేచ్ఛలకు సంబంధించిన అంశాలు ఉంటే సమాచారాన్ని 48 గంటలలోపు అందించాలి, మూడవ వ్యక్తి ఉన్నట్లైతే 40 రోజుల వ్యవధిలో సమాచారం అందించాలి. సమాచారం అందించే విషయంలో జాప్యం ఏర్పడిన లేదా తప్పుడు సమాచారం అందించిన సంబంధిత అధికారి రూ॥ 250/- రోజుకు దరఖాస్తుదారునికి చెల్లించాలి అలాగే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకునే వీలుంటుంది.

**మినహాయింపులు:-** సమాచార హక్కుల చట్టానికి కొన్ని మినహాయింపులు ఉన్నాయి.

1. సమాచారం వ్యక్తులు కాకుండా పౌరులు మాత్రమే కోరడం.
2. నిఘా, భద్రత సంస్థలకు మినహాయింపు
3. అధికారుల నియామకంలో రాజకీయ నాయకుల జోక్యం.

**కేంద్ర, రాష్ట్ర సమాచార కమీషన్లు:-** సంబంధిత సమాచార అధికారి దరఖాస్తుదారునికి సరైన సమాచారం ఇవ్వకపోతే సమాచార హక్కుల చట్టం కేంద్ర, రాష్ట్ర స్థాయిలో సమాచార కమీషన్లను ఏర్పాటు చేసినది.

కేంద్ర సమాచార కమీషన్‌లో ఒక ముఖ్య సమాచార కమీషనర్, 10 మందికి మించని సమాచార్ల కమీషనర్లు ఉంటారు. వీరు రాష్ట్రపతిచే నియమించబడతారు.

రాష్ట్ర సమాచార కమీషన్‌లో ఒక ముఖ్య సమాచార కమీషనర్, 10 మందికి మించని సమాచార్ల కమీషనర్లు ఉంటారు. వీరు గవర్నర్‌చే నియమించబడతారు.

ఈ కమీషన్ల తీర్పులు సాదారణ న్యాయస్థానాలలో సమానమైనవి.

**10. ఆంధ్రప్రదేశ్ విభజనకు దారితీసిన కారణాలను పరిశీలించండి?**

2000సం॥లో ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, ఉత్తరాఖాండ్ రాష్ట్రాల ఏర్పాటులో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం మళ్ళీ తెరపైకి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర సమితి ఆద్వర్యంలో రాజకీయ ఉద్యమం కొనసాగినది.

ఆర్థిక, వెనుకబాటు, నీటి వనరులు, ఆర్తిక వనరుల పంపిణీ, ఉపాధి అవకాశాలు తెలంగాణ ఉద్యమానికి కారణాలుగా భావించడం జరిగింది.

2004,2009లో తెలంగాణ రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల ఒప్పందం కుదుర్చుకుంది. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో తగిన శ్రద్ధను తీసుకొనలేకపోవడంలో తెలంగాణ ఉద్యమం తీవ్రమైనది. కాంగ్రెస్ పార్టీ 2010లో శ్రీకృష్ణ కమిటీని నియమించినది ఈ సంఘం ఆరు సూచనలు చేసినది తెలంగాణ నాయకుల కమిటీ నివేదికను తిరస్కరించినారు. హైదరాబాదు రాజధానిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా డిమాండు చేసినారు.

తెలంగాణ ప్రాంతంలో సమ్మెలు, నిరహార దీక్షలు, ఆత్మహత్యలు వంటి చర్యలతో పరిస్థితి తీవ్ర రూపం దాల్చడంతో భారత ప్రభుత్వం 2013లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రకటించినది. 2014 ఫిబ్రవరిలో పార్లమెంటు ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లును ఆమోదించినది. తెలంగాణ భారతదేశంలో 29వ రాష్ట్రంగా 2014 జూన్ 2న ఆవిర్భవించినది. హైదరాబాదు 10సం॥ల పాటు ఉమ్మడి రాజధానిగా ఉంటుంది, అవశేష ఆంధ్రప్రదేశ్ అమరావతి అనే పేరుతో నూతన రాజధానిని నిర్మించుకుంటుంది.

**11. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావమును వివరించండి?**

1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత విశాలాంధ్ర కావాలనే డిమాండును ఆంధ్ర ప్రాంత ప్రజలు కోరుకున్నారు. భారత ప్రభుత్వం ఏర్పర్చిన రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ సంఘం విశాలాంధ్ర ఏర్పాటుకు మద్దతు పలికింది, కాని ఆనాటి హైదరాబాదు ముఖ్యమంత్ర బూర్గుల రామకృష్ణారావు ఆంధ్ర ప్రాంతలో తెలంగాణ ప్రాంత విలీనాన్ని వ్యతిరేకించాడు, కాని కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర ప్రాంత నాయకుల ఒత్తిడికి తలొగ్గి విశాలాంధ్ర ఏర్పాటును ఆమోదించినది. ఈ సందర్భంలో తెలంగాణ, ఆంధ్ర నాయకుల మధ్య పెద్దమనుషుల ఒప్పందం కుదిరించి దాని ప్రకారం తెలంగాణ అభివృద్ధి కొరకు ఒక ప్రాంతీయ మండలిని ఏర్పాటు చేసినారు. హైదరాబాదు రాష్ట్రంలోని 9 జిల్లాలు, ఆంధ్రా రాష్ట్రంలో 11 జిల్లాలతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం 1956లో ఆవిర్భవించినది. నీలం సంజీవ రెడ్డి తొలి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి. ఈ నూతన రాష్ట్రానికి హైదరాబాదు రాజధానిగా ప్రకటించబడినది.

## IMPORTANT QUESTIONS 2 MARKS

**1. ప్రవేశిక లేదా పీఠిక:-** ప్రవేశిక రాజ్యాంగ నిర్మాతల యొక్క ఆశయాలను తెలియజేస్తుంది. ఇది భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రకటించినది. దాని ద్వారా ప్రజలు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం పొందుతారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి హిదయతుల్లా ప్రవేశికను రాజ్యాంగ ఆత్మగా వర్ణించినారు.

**2. స్వతంత్ర న్యాయశాఖ:-** భారత రాజ్యాంగ రక్షణకు స్వతంత్ర న్యాయశాఖ అవసరం. శాసనశాఖ కార్యనిర్వాహక శాఖ అధికార దుర్వినియోగాన్ని అరికట్టుటకు ప్రజల హక్కులను రక్షించుటకు స్వతంత్ర న్యాయశాఖ అవసరం. భారత సుప్రీంకోర్టు ప్రపంచంలోనే శక్తివంతమైనదిగా ఆవిర్భవించినది.

**3. ద్విసభా విధానం:-** భారత రాజ్యాంగం జాతీయ స్థాయిలో ద్విసభా విధానాన్ని ప్రవేశ పెట్టినది. భారత పార్లమెంటులో లోక్‌సభ, రాజ్యసభ అనే రెండు సభలు ఉంటాయి. లోక్‌సభ దేశ ప్రజలకు ప్రాతినధ్యం వహించగా, రాజ్యసభ రాష్ట్రాల ప్రయోజనాలను రక్షిస్తుంది.

**4. గణతంత్ర ప్రభుత్వం:-** భారత రాజ్యాంగ నిర్మాతలు భారతదేశానికి గణతంత్ర ప్రభుత్వం సూచించారు. ఇటువంటి విధానంలో ప్రభుత్వ పదవులు అన్ని అర్హత గల పౌరులకు అందుబాటులో ఉంటాయి. వంశపారంపర్య సూత్రానికి అవకాశం లేదు.

**5. పార్లమెంటరీ ప్రభుత్వం:-** భారత రాజ్యాంగం పార్లమెంటరీ తరహా ప్రభుత్వంను కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రవేశపెట్టినది. ఈ పద్ధతి నామమాత్రపు కార్యనిర్వహణ అధికారి, ప్రధానమంత్రి నాయకత్వం, మంత్రివర్గం, సమిష్టి బాధ్యత వంటివి అమలులో ఉంటాయి. ఈ పద్ధతిలో అధికారాలు మంత్రుల మధ్య పంపిణీ అవుతాయి.

**6. లౌకిక రాజ్యం:-** భారత రాజ్యాంగం భారతదేశాన్ని లౌకిక రాజ్యంగా వర్ణించినది. అనగా భారతదేశంలో ఏ ఒక్క మతం అధికార మతంగా గుర్తించబడదు.

**7. ఏక పౌరసత్వం:-** భారత రాజ్యాంగం భారత పౌరలకు ఏక పౌరసత్వం ప్రసాధించినది. అమెరికా లాంటి దేశాలలో పౌరులు రెండు పౌరసత్వాలను కలిగి ఉంటారు. కాని భారతదేశంలో పౌరుడు ఏ రాష్ట్రంలో జన్మించినప్పటికీ భారత పౌరులుగా గుర్తించబడతారు. భినత్వంలో ఏకత్వం సాధించడానికి ఇది కృషి చేస్తుంది.

**8. లిఖిత రాజ్యాంగం:-** భారత రాజ్యాంగం లిఖిత రాజ్యాంగం. ఇందులో 395 ప్రకరణాలు, 2 షెడ్యూళ్ళు, 22 భాగాలుగా ఉన్నాయి. జాతీయ, అంతర్జాతీయ సమస్యలను దృష్టిలో ఉంచుకొని భారత రాజ్యాంగ నిర్మాతలు పలు విషయాలను పేర్కొనడం వలన ఇది ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా రూపొందినది.

**9. ఆదేశ నియమాలు:-** భారత రాజ్యాంగంలోని 4వ భాగంలో 36 నుంచి 51 వరకు గల ప్రకరణలు ఆదేశిక నియమాల గురించి తెలియజేస్తాయి. మనం వీటిని ఐర్లాండు రాజ్యాంగం నుండి గ్రహించినాము. ఇవి ప్రభుత్వానికి ఇవ్వబడిన ఆదేశాలు. ఉదా. సమాన పనికి సమాన వేతనం, కుటీర పరిశ్రమల స్థాపన.

**10. వయోజన ఓటుహక్కు:-** భారత రాజ్యాంగం భారత పౌరులకు వయోజన ఓటు హక్కును ప్రసాదించినది. దీని ప్రకారం కలం, మతం, తెగ, లింగం వంటి తేడాలు లేకుండా ప్రతి ఒక్కరు ఓటుహక్క కలిగి ఉంటారు.

**11. ప్రాథమిక హక్కులు:-** భారత రాజ్యాంగం భారత పౌరులకు ప్రాథమిక హక్కులను 5 సంపాదించినది. ఇవి రాజ్యాంగంలోని 3వ భాగంలో 12 నుండి 35 వరకు గల ప్రకరణలలో పొందుపరిచారు. వీటిని అమెరికా రాజ్యాంగం నుండి గ్రహించారు. అవి 1. సమానత్వపు హక్కు 2. స్వేచ్ఛ హక్కు 3. పీడనను నిరోధించు హక్కు 4. విద్యా సాంస్కృతిక హక్కు 5. మత హక్కు 6. రజ్యాంగ పరిహార హక్కు. ఇవి ప్రజలకు స్వేచ్ఛలను ప్రసాదిస్తాయి.

**12. దృఢ రాజ్యాంగం:-** రాజ్యాంగంలోని అంశాలను సులభంగా మార్చుటకు వీలు లేని రాజ్యాంగంను దృఢ రాజ్యాంగం అంటారు. దీనిలోని అంశాలను సవరించుటకు ప్రత్యేక పద్ధతిని అనుసరించడం జరుగుతుంది. భారత రాజ్యాంగం దృఢ మరియు అదృఢ  రాజ్యాంగ లక్షణాలను రెండింటిని కలిగి ఉంది. రాజ్యాంగంలోని 368 అధికరణం రాజ్యాంగ సవరణ విధానాన్ని సూచిస్తుంది.

**12. అర్థ సమాఖ్య:-** భారత రాజ్యాంగ నిర్మాతలు కొంచెం బలహీనమైన రాష్ట్ర ప్రభుత్వాలతో కూడిన శక్తివంతమైన కేంద్రం ఏర్పాటు చేసినారు. భారత రాజ్యాంగం ఏక కేంద్ర మరియు సమాఖ్య లక్షణాలను రెండింటిని కలిగి ఉంది. KC వేర్ వంటి పండితుడు దీనిని అర్థ సమాఖ్యగా వర్ణించినారు.

**13. ప్రాథమిక హక్కులు:-** భారత రాజ్యాంగంలో భారత పౌరలకు ప్రాథమిక హక్కులను ప్రసాధించినది. వీటిని రాజ్యాంగంలో 3వ భాగంలో 12 నుంచి 35 వరకు గల ప్రకరణలలో పొందుపరిచారు. వీటిని అమెరికా రాజ్యాంగం నుంచి గ్రహించాము. అవి 1. సమానత్వపు హక్కు 2. సేచ్ఛ హక్కు 3. పీడనను నిరోదించే హక్కు 4. మత స్వేచ్ఛ 5. విద్య సాంస్కృతిక హక్కు 6. ఆస్తి హక్కు 7. రాజ్యాంగ పరిహారపు హక్కు ఈ 1978లో జరిగిన 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తిహక్కును ప్రాథమిక హక్కుల నుంచి తొలగించి చట్టబద్ధ హక్కుగా మార్చినారు.

**14. ఆదేశిక సూత్రాల విశ్లేషణ:-** భారత రాజ్యాంగంలోని 4వ భాగంలో 36 నుంచి 51 వరకు గల ప్రకరణలు ఆదేశ సూత్రాల గురించి తెలియచేస్తాయి. వీటిని ఐర్లాండు రాజ్యాంగం నుంచి గ్రహించాము. ఇవి మూడు రకాలు 1. సామ్యవాద సూత్రాలు  2. ఉదారవాద సూత్రాలు 3. గాంధేయవాద సూత్రాలు.

**15. గాంధేయవాద సూత్రాలు:-** మహాత్మాగాంధీ ఆదర్శాలను ఆదేశిక సూత్రంలో చేర్చినారు. అవి

1. పంచాయితీ రాజ్ సంస్థలను ఏర్పాటు చేయడం.
2. గ్రామీణ ప్రాంతంలో కుటీర పరిశ్రమలను నెలకొల్పడం.
3. మత్తుపానియాలు, మాదకద్రవ్యాలు నిషేదించండం.
4. వెనుకబడిన వర్గాల ప్రగతికి కృషిచేయడం.

**16. హెబియస్ కార్పస్:-** హెబియస్ కార్పస్ అనగా వ్యక్తి శరీరాన్ని ప్రవేశపెట్టడం అని అర్థం. చట్ట వ్యతితేకంగా ఆరెస్ట్ చేయబడిన వ్యక్తిని విడిపించుటకు ఈ రిట్‌ను జారీచేస్తారు. అక్రమంగా అరెస్ట్ చేయబడిన వ్యక్తిని కోర్టు ఎదుట హాజరుపరచుటకు సుప్రీంకోర్టు ఈ రిట్‌ను జారీ చేస్తారు.

**17. మాండమస్:-** మాండమస్ అనగా మేము ఆజ్ఞాపిస్తున్నాము అని అర్థం ఎవరైనా ప్రభుత్వ అధికారి విధి నిర్వహణలో వైఫల్యం చెందినప్పుడు తన విధిని సక్రమంగా నిర్వహించమని సుప్రీంకోర్టు ఈ రిట్‌ను జారీచేస్తారు.

**18. సాంస్కృకత విద్యాహక్కు:-** భారత రాజ్యాంగం భారత పౌరులకు సాంస్కృతిక విద్యాపరమైన ఆవకాశాలను ఈ హక్కు ద్వారా ప్రసాధించినది. 29వ ప్రకరణ ప్రకారం ప్రతి పౌరుడు సొంత భాష, సంస్కృతులను రక్షించుకోవనవచ్చు. 30వ ప్రకరణ ప్రకారం ప్రభుత్వ నుంచి ఆర్థిక సహాయం పొందే విద్యాసంస్థలో కులం, మతం, ప్రాంతం ఆధారంగా ప్రవేశాన్ని నిరాకరించరాదు.

**19. ఏవైన మూడు ఉదారవాద సూత్రాలు:-** రాజ్యాంగంలోని 44,45,50,51 ప్రకరణాలు ఉదారవాద సూత్రాల గురించి తెలియచేస్తాయి. 1. 14 సం॥లోపు పిల్లందరికి ఉచిత నిర్బంద విద్యను అంధించాలి. 2. కార్యనిర్వహక శాఖ నుంచి న్యాయశాఖను వేరుచేయడం. 3. దేశాల మధ్య శాంతి భద్రతలను కాపడటం.

**20. మత స్వాతంత్రపు హక్కు:-** భారత రాజ్యాంగం భారత పౌరులకు మతస్వాతంత్రపు హక్కును ప్రసాధించినది. ఈ హక్కు ప్రకారం ప్రతి వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని ఆవలంబించుటకు, ప్రచారం చేసుకోవటానికి అవకాశం ఉంటుంది. అలాగే మతపతమైన సంస్థలను ఏర్పాటుచేసుకోవడానికి ఈ హక్కు అవకాశం కల్పిస్తుంది.

**21. కేంద్ర కార్యనిర్వహక శాఖ నిర్మాణం:-** రాజ్యాంగంలోని 52 నుంచి 78 వరకు ఉన్న అధికరణాలు కేంద్ర కార్యనిర్వాహకు శాఖ గురించి వివరిస్తుంది. కేంద్ర నిర్వహక శాఖ 1. రాష్ట్రపతి 2. ఉపరాష్ట్రపతి 3. ప్రధానమంత్రి 4. మంత్రిమండలిలో కూడుకుని ఉంటుంది.

**22. రాష్ట్రపతి ఎన్నికకు అర్హతలు:-** 1. భారత పౌరుడై ఉండాలి. 2. 35 సం॥లు నిండి ఉండాలి. 3. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో లాభసాటి పదవిలో ఉండరాదు.

**23. భారత రాష్ట్రపతి ఎన్నిక:-** భారత రాష్ట్రపతిని ఎన్నికల గణం ఎన్నుకుంటుంది. ఇందులో పార్లమెంటుకు ఎన్నికైన సభ్యులు, రాష్ట్రవిధాన సభకు ఎన్నికైన సభ్యులు ఉంటారు. వారు రాష్ట్రపతిని ఎన్నుకుంటారు.

**24. రాష్ట్రపతి ముఖ్య నియామకాలు:-** రాష్ట్రపతి కేంద్రం పేర్కొన్నవారిని నియమిస్తాడు. 1. ప్రధానమంత్రి. 2. మంత్రిమండలి. 3. సుప్రీంకోర్టు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు. 4. రాష్ట్రాల గవర్నర్లు. 5. ఎన్నికల కమీషనర్లు. 6. అటార్నీజనరల్. 7. భారత కంట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్.

**25. రాష్ట్రపతి న్యాయాధికారులు:-** రాష్ట్రపతి క్రింది న్యాయాధికారాలను చెలాయిస్తారు. 1. సుప్రీంకోర్టు, హైకోర్టు ప్రధాన మరియు ఇతర న్యాయమూర్తులను నియమిస్తాడు. 2. చట్టపరమైన విషయంలో సుప్రీంకోర్టు సలహా కోరతాడు. 3. న్యాయస్థానాలు విధించిన శిక్షణలను మార్చటం, తగ్గించడం, నిలుపు చేయడం, క్షమాభిక్ష ప్రసాదించడం చేస్తాడు.

**26. 352 ప్రకరణ ( జాతీయ అత్యవసర పరిస్థితి):-** దేశంలో యుద్ధం, విదేశీ దండయాత్రలు, తిరుగుబాటు జరిగినప్పుడు రాష్ట్రపతి 352 ప్రకరణ ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితిని విధిస్తాడు. ఈ పరిస్థితిని విధించినప్పుడు అన్ని అధికారాలు కేంద్రం చెలాయిస్తుంది.

**27. 356 ప్రకరణ (రాష్ట్రపతి పాలన):-** ఏదైనా రాష్ట్రంలో రాజ్యాంగం ప్రకారం పరిపాలన కొనసాగించలేని పరిస్థితి ఏర్పడినప్పుడు, ఆ రాష్ట్ర గవర్నర్ నివేదిక ఆదారంగా రాష్ట్రపతి 356 ప్రకరణ ప్రకారం రాజ్యాంగపరమైన అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తారు. దీనిని రాష్ట్రపతి పాలన అంటారు. రాష్ట్ర పాలన రాష్ట్రపతిచే నిర్వహించబడుతుంది.

**28. ఉపరాష్ట్రపతికి అర్హతలు:-** 1. భారతీయ పౌరుడై ఉండాలి. 2. 35 సం॥ల వయసు నిండి ఉండాలి. 3. రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక అగుటకు తగిన అర్హతలు కలిగి ఉండాలి. 4. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో ఆదాయం వచ్చే పదవి ఉండరాదు.

**29. రాజ్యసభ అధ్యక్షుడు:-** ఉపరాష్ట్రపతి పదవిరీత్యా రాజ్యసభ అధ్యక్షుడిగా వ్యవహరిస్తాడు. రాజ్యసభ సమావేశాలను హుందాగా నిర్వహిస్తాడు. వివిధ బిల్లులపై ఓటింగ్ జరిపి ఫలితాలను ప్రకటిస్తాడు.

**30. ప్రధానమంత్రి నియామకం:-** ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తాడు. సాధారణ ఎన్నికల అనంతరం మెజారిటీ పార్టీ నాయకుడికి రాష్ట్రపతి ప్రధానమంత్రిగా నియమిస్తాడు.

**31. కేంద్ర మంత్రి మండలి రకాలు:-** కేంద్రమంత్రి మండలిలో 3 రకాల మంత్రులు ఉంటారు.

1. కేబినెట్ మంత్రులు 2. స్టేట్ మంత్రులు 3. డిప్యూటీ మంత్రులు

**32. సమిష్టి బాధ్యత:-** పార్లమెంటరీ ప్రభుత్వ ముఖ్య లక్షణం సమిష్టి బాధ్యత. రాజ్యాంగంలో 75 (3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమిష్టిగా బాధ్యతవహిస్తుందని ప్రకటించినది. మంత్రివర్గ సభ్యులు తన చర్యలకు, కార్యకలాపాలకు పార్లమెంటుకు సమిష్టిగా బాధ్యత వహించడాన్ని సమిష్టి బాధ్యత అంటారు.

**33. కేంద్ర కేబినెట్ రెండు విధులు:-** కేంద్ర కేబినెట్ కేంద్ర ప్రభుత్వ విధానాలను రూపొందిస్తుంది. స్వదేశీ, విదేశీ విధానాలను రూపొందిస్తుంది. 2. కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలలో రాష్ట్రపతికి తగిన సలహాలు ఇస్తుంది.

**34. పార్లమెంటు నిర్మాణం:-** రాజ్యాంగంలోని 79వ ప్రకరణ ప్రకారం పార్లమెంటులో 1. రాష్ట్రపతి 2. లోక్‌సభ 3. రాజ్యసభ ఉంటుంది. లోక్‌సభ దిగువసభ , రాజ్యసభ ఎగువసభ.

**35. రాజ్యసభ సభ్యుల అర్హతలు:-** రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావాలంటే క్రింది అర్హతలు కలిగి ఉండాలి.

1. భారత పౌరుడై ఉండాలి.
2. 30 సం॥లు వయసు కలిగి ఉండాలి.
3. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలో ఆదాయం ఇచ్చే పదవిలో ఉండరాదు.
4. పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలు కలిగి ఉండాలి.

**36. లోక్‌సభ కోరం:-** లోక్‌సభ సమావేశాలను జరుపుటకు సభలో ఉండాల్సిన కనీస సభ్యుల సంఖ్యను కోరం అంటారు. మొత్తం సభ్యులలో 1/10వ మంది సభ్యులుగా నిర్ణయించబడినది.

**37. లోక్‌సభ స్పీకర్:-** భారత రాజ్యాంగం లోక్‌సభలో స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులు ఏర్పాటు చేసింది. లోక్‌సభ సభ్యులు మతలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ లోక్‌సభ సమావేశాలను సక్రమంగా నిర్వహించే బాధ్యత కలిగి ఉంటాడు.

**38. లోక్‌సభ డిప్యూటీ స్పీకర్:-** భారత రాజ్యాంగం ప్రకారం లోక్‌సభ సమావేశాలను నిర్వహించుటకు స్పీకర్ లేని సమయంలో డిప్యూటీ స్పీకర్ ఉంటారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నుకుంటారు.

**39. ప్రభుత్వ ఉపక్రమాల సంఘం:-** ఈ సంఘం 1964లో ఏర్పాటు అయినది. దీనిలో 22 మంది సభ్యులు ఉంటారు. వీరిలో 15 మంది లోక్‌సభ నుండి 7 మంది రాజ్యసభ నుండి ఎన్నుకుంటారు. వీరి పదవీ కాలం 1సం॥. ఈ సంఘం ప్రభుత్వ గణాంకాలను, నివేదికలను పరీక్షిస్తుంది.

**40. స్పీకర్ జాబితా:-** లోక్‌సభలోని కొందరు సభ్యులుతో కూడిన జాబితాను స్పీకర్ తయారుచేస్తాడు. ఈ జాబితాలో 10 మంది సభ్యులు ఉంటారు. స్పీకర్ , డప్యూటీ స్పీకర్ లేని సమయంలో ఈ జాబితాలోని ఒకరు లోక్‌సభ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు.

**41. తాత్కాలిక స్పీకర్ (లేదా) ప్రొటెం స్పీకర్:-** సాధారణ ఎన్నికల తరువాత రాష్ట్రపతి లోక్‌సభ సభ్యులలో పెద్దవాడైన వ్యక్తిని ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తాడు. ప్రొటెం స్పీకర్ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయిస్తాడు. తరువాత స్పీకర్ ఎన్నిక జరుగుతుంది కొత్త స్పీకర్ ఎన్నిక తరువాత ప్రొటెం స్పీకర్ పదవి రద్దు అవుతుంది.

**42. ప్రశ్నా సమయం:-** పార్లమెంటు సమావేశాలలో ప్రతిరోజు మొదటి గంట ప్రశ్నా సమయంకు కేటాయించబడుతుంది. ఇది ఉదయం 11 గం॥లకు ప్రారంభం అవుతుంది. ఈ సమయంలో ప్రజా సంబంధ విషయాలు, ప్రభుత్వ పాలన మొదలైన అంశాలపై ప్రశ్నలు అడుగుతారు. ప్రశ్నలు 3 రకాలు  ప్రభుత్వ పాలన మొదలైన అంశాలపై ప్రశ్నలు అడుగుతారు. 1. నక్షత్రం గుర్తు ప్రశ్నలు, 2. నక్షత్ర గుర్తులేని ప్రశ్నలు. 3 స్వల్ప వ్యవధి ప్రశ్నలు.

**43. వాయిదా తీర్మానం:-** పార్లమెంటు సమావేశాలలో ఒక ప్రజా ప్రాధాన్యత ఉన్న అంశాన్ని సభ దృష్టికి తెచ్చేందుకు సభ్యులు ప్రవేశపెట్టే తీర్మానాన్ని వాయిదా తీర్మానం అంటారు. ఈ తీర్మానం ప్రతిపాదించుటకు 50 మంది సభ్యుల మద్దతు అవసరం.

**44. విప్:-** పార్లమెంటు సమావేశాకు హాజరు కావలసిందిగా సభ్యులను కోరే అధికారం ఉండటాన్ని విప్ అంటారు. విప్‌లను ఆయా పార్టీ నాయకులు నియమిస్తారు. విప్ జారీచేసే అధికారం అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీకి ఉంటుంది.

**45. అవిశ్వాస తీర్మానం:-** అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్ష పార్టీ సభ్యులు ప్రవేశపెడతారు. దీనికి 50 మంది సభ్యుల మద్ధతు అవసరం. అవిశ్వాస తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదిస్తే కేంద్రమంత్రి మండలి రాజీనామా చేయాలి.

**46. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలు:-** 1. భారత పౌరుడై ఉండాలి. 2. ఏదైనా ఒకటి లేదా అంతకు మించి హైకోర్టులలో కనీసం 5 సం॥లు న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి. 3. ఏదైనా ఒకటి లేదా అంతకు మించిన హైకోర్టులలో కనీసం 10 సం॥లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి. 4. రాష్ట్రపతి దృష్టిలో న్యాయవేత్త అయి ఉండాలి.

**47. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల తొలగింపు:-** అధికార దుర్వినియోగం, అసమర్థత మొదలైన కారణాల వలన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తొలగించబడతారు. అటువంటి తొలగింపు తీర్మానాన్ని పార్లమెంటులోని 2/3 వంతు సభ్యుల ఆమోదించాలి. రాష్ట్రపతి అప్పుడు వారిని పదవి నుండి పొలగిస్తారు.

**48. న్యాయసమీక్ష:-** న్యాయ సమీక్ష సుప్రీంకోర్టు ముఖ్య అధికారం. శాసనశాఖ చేసిన చట్టాలు, కార్యనిర్వాహకశాఖ చేసిన నిర్ణయాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే న్యాయస్థానాలలో ఆ చట్టాల చెల్లుబాటు కావు అని ప్రకటిస్తే ఆ అధికారాన్ని న్యాయ సమీక్ష  అధికారం అంటారు.

**49. కోర్ట్ ఆఫ్ రికార్డ్:-** రాజ్యాంగంలోని 141 వ ప్రకరణ ప్రకారం సుప్రీంకోర్టు రికార్డులను భద్రపరచి కోర్టుగా వ్యవహరిస్తుంది. వివిధ వివాదాలను పరిష్కరించడంలో ఇచ్చిన తీర్పులను రికార్డు రూపంలో భద్రపరుస్తుంది. ఇవి దేశంలోని అన్ని న్యాయస్థానాలకు మార్గదర్శకంగా ఉంటాయి.

**50. న్యాయశాఖ క్రియాశీలత:-** శాసనశాఖ, కార్యనిర్వహక శాఖల అధికారాలలో న్యాయశాఖ జోక్యం చేసుకోవడం న్యాయశాఖ క్రియాశీలత అంటారు. శాసన, కార్య నిర్వాహక శాఖల నిర్ణయాలకు పోటీగా న్యాయశాఖ చేపట్టే విధానాలు రూపకల్పన న్యాయశాఖ క్రియాశీలత.

**51. ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం:-** ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం 1960 అమెరికాలో ప్రారంభమయినది. భారతదేశం అత్యవసర పరిస్థితి అనంతరం ప్రారంభం అయినది. అన్యాయయానికి గురి అయిన వ్యక్తి స్వయంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించలేనప్పుడు చైతన్యం కలిగిన వ్యక్తుల సహాయంతో కోర్టు సహాయాన్ని కోరవచ్చు. సామాజికంగా, ఆర్థికంగా అణగారిన వర్గాలకు న్యాయవ్యవస్థకు అందుబాటులో తేవడానికి ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం తోడ్పడుతుంది.

**52. న్యాయశాఖ స్వతంత్ర ప్రతిపత్తి:-** రాజ్యాంగాన్ని రక్షించడం, సమన్యాయపాలన చేయడం న్యాయశాఖ విధి. ఇది చట్టప్రకారం వివాదాలను పరిష్కరించి హక్కులను కాపాడుతుంది. ఈ విధులను నిర్వహించుటకు రాజకీయ ఒత్తిడి లేని స్వతంత్ర న్యాయశాఖ అవసరం.

**53. సుప్రీంకోర్టు పీఠం:-** సుప్రీం కోర్టు ప్రధాన కార్యాలయం న్యూడిల్లీలో ఉంది. పార్లమెంటు భవనంలోకి ప్రిన్సెస్ ఛాంబర్‌లో సుప్రీంకోర్టు 1950 జనవరి 26న ప్రారంభించబడినది. సాధారణ వివాదాలను డివిజన్ బెంచ్, రాజ్యాంగ వివాదాలను రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తుంది.

**54. రిట్లు:-** రిట్ అనగా రాతపూర్వక ఆదేశం. రాజ్యాంగానికి 32వ ప్రకరణ ప్రకారం సుప్రీంకోర్టు ప్రాథమిక హక్కుల రక్షణ  కొరకు రిట్లను జారీచేస్తుంది ప్రాథమిక హక్కుల రక్షణ కొరకు సుప్రీంకోర్టు హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, సెర్షియం, కోవారెంట్ మొదలైన రిట్లను జారీచేస్తుంది.

**55. గవర్నర్ అర్హతలు:-** 1. భారత పౌరుడై ఉండాలి. 2. 35 సం॥లు వయసు నిండి ఉండాలి. 3. పార్లమెంటు, శాసనసభలలో సభ్యుడై ఉండరాదు. 4. ఎటువంటి లాభసాటి పదవిలో ఉండరాదు.

**56. రాష్ట్రకార్యనిర్వాహక శాఖ:-** రాజ్యాంగంలోని 156 నుంచి167 వరకు గల ప్రకరణాలు రాష్ట్ర కార్యనిర్వాహక వర్గం గురించి వివరిస్తాయి. కార్యనిర్వాహక శాఖలో . గవర్నర్. 2. ముఖ్యమంత్రి. 3. రాష్ట్రమంత్రి వర్గ సభ్యులు ఉంటారు.

**57. గవర్నర్‌కు ఉన్న రెండు కార్యనిర్వాహక అధికారాలు:-** 1. గవర్నర్ ముఖ్యమంత్రిను నియమిస్తాడు మరియు ముఖ్యమంత్రి సలహాపై ఇతర మంత్రులను నియమిస్తాడు. 2. రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులను నియమిస్తాడు.

**58. ముఖ్యమంత్రి:-** భారత రాజ్యాంగం ప్రకారం ఒక రాష్ట్రంలో ముఖ్యమంత్రి నిజమైన కార్యనిర్వాహక అధికారి. ప్రభుత్వ అధినేత. సాధారణ ఎన్నికలలో గెలిచిన మెజారిటీ పార్టీ నాయకుడిని ముఖ్యమంత్రిగా గవర్నర్ నియమిస్తాడు.

**59. రాష్ట్రమంత్రి మండలి నిర్మాణం:-** రాష్ట్ర మంత్రిమండలిలో 3 రకాల మంత్రులు ఉంటారు. . కేబినెట్ మంత్రులు. 2. స్టేట్ మంత్రులు. 3. డిప్యూటీ మంత్రులు.

**60. కేబినెట్ మంత్రులు:-** హోం, ఆర్థిక, ప్రణాళిక, పరిశ్రమలు మొదలగు ముఖ్యశాఖలకు అధిపతులుగా ఉన్నవారిని కేబినెట్ మంత్రులు అంటారు. వీరు తమ శాఖలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకొని అమలుపరచడంలో స్వతంత్రంగా ఉంటారు.

**61. డిప్యూటీ మంత్రులు:-** డిప్యూటీ మంత్రులు కేబినెట్ మంత్రులకు సహాయంగా నియమించబడతారు. వారు అప్పగించిన విధులను మాత్రమే నిర్వహిస్తారు. పరిపాలనా వ్యవహారాలలో కేబినెట్ మంత్రులకు సహాయపడతారు.

**62. స్టేట్ మంత్రులు:-** తక్కువ ప్రాధాన్యత గల శాఖలకు స్టేట్‌మంత్రులు అధిపతులుగా ఉంటారు. వీరు నేరుగా ముఖ్యమంత్రికి బాధ్యత వహిస్తారు.

**63. గవర్నర్‌కు గల ప్రత్యేక బాధ్యతలు:-** రాజ్యాంగంలోని 37వ అధికరణ క్రింద గవర్నర్‌కు కొన్ని బాధ్యతలు ఉంటాయి.

1. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలోని విదర్భ, సౌరాష్ట్ర వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి గవర్నర్ కృషిచేయాలి.
2. బీహార్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలోని ఆదివాసుల సంక్షేమానికి గవర్నర్ చర్యలు తీసుకోవాలి. ఈ బాధ్యతలు నిర్వహణలో గవర్నర్ ముఖ్యమంత్రి సలహా లేకుండా వ్యవహరించవచ్చు.

**64. గవర్నర్‌కు ఉన్న చట్టబద్ధ రక్షణలు:-** రాజ్యాంగం గవర్నర్‌కు కొన్ని చట్టబద్ధ రక్షణలు కల్పించినది. అధికార హోదాలో గవర్నర్ తీసుకున్న ఏ చర్యకు బాధ్యుడు కాదు. కార్యనిర్వాహక వర్గం చేసే విధానాలకు గవర్నర్ బాధ్యుడు కాదు. గవర్నర్ పదవీకాలంలో ఏ న్యాయస్థానం అతనిపై క్రిమినల్ చర్యలు చేపట్టరాదు.

**65. విధాన సభ సభ్యుడు అర్హతలు:-** విధానసభ సభ్యుడు క్రింది అర్హతలు కలిగి ఉండాలి. 1. భారత పౌరుడై ఉండాలి. 2. 25 సం॥ల వయసు కలిగి ఉండాలి. 3. పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలు కలిగి ఉండాలి.

**66. విధాణ పరిషత్ సభ్యుడి అర్హతలు:-** విధాన పరిషత్ సభ్యుడు క్రింది అర్హతలు కలిగి ఉండాలి. 1. భారత పౌరుడై ఉండాలి. 2. 30 సం॥ల వయసు కలిగి ఉండాలి. 3. పార్లమెంటు నిర్ణయించిన ఇతర అర్హతలు కలిగి ఉండాలి.

**67. కోరం:-** విధాన సభ కార్యక్రమాల నిర్వహణకు హాజరు కావలసిన కనీస సభ్యుల సంఖ్యను కోరం అంటారు. రాజ్యాంగంలోని 188వ ప్రకరణ ప్రకారం విధానసభ కోరం సభ్యుల సంఖ్య 1/10 వంతు.

**68. విధాన పరిషత్ చైర్మన్:-** విధాన పరిషత్ సమావేశాలు నిర్వహించుటకు ఒక ఛైర్మన్ లేక డిప్యూటీ చైర్మన్ ఉంటారు. విధాన పరిషత్ ఛైర్మన్ అధికారాలు విధానసభ స్పీకర్ యొక్క అధికారాలను పోలిఉంటాయి.

**69. విధాన పరిషత్ డిప్యూటీ చైర్మన్:-** విధాన పరిషత్ సమావేశాలను నిర్వహించుటకు సభలోని సభ్యులు తమలో ఒకరిని ఛైర్మన్‌గాను, మరొకరిని డిప్యూటీ ఛైర్మన్ గాను ఎన్నుకుంటారు. ఛైర్మన్ లేని సమయంలో డిప్యూటీ ఛైర్మన్ సభా కార్యక్రమాలు నిర్వహిస్తాడు.

**70. కమిటీ రకాలు:-** పార్లమెంటు శాసనసభలో వివిధ రకాల కార్యక్రమాల నిర్వహణకు కమిటీలు ఏర్పడినాయి. ఇవి రెండు రకాలు.1 . స్థాయి సంఘాలు లేదా స్టాండింగ్ కమిటీ ఉదా: అంచనాల కమిటీ. 2. తాత్కాలిక సంఘాలు లేదా అడహాక్ కమిటీలు.

**71. డిప్యూటీ స్పీకర్:-** విధానసభ కార్యక్రమాలను నిర్వహించుటకు విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్ మరొకరిని డిప్యూటీ చైర్మన్‌గాను ఎన్నుకుంటారు. స్పీకర్ లేని సమయంలో డిప్యూటీ స్పీకర్ సమావేశాలను నిర్వహిస్తాడు.

**72. రాష్ట్ర శాసన సభ్యుల జీతభత్యాలు:-** ఆంధ్రప్రదేశ్ విధానసభ సభ్యులు ఒక్కొక్కరు నెలకు రూ॥ 90000/- జీతం పొందుతారు. అందులో వేతనం రూ॥ 15000/- నియోజకవర్గ అలవెన్స్ రూ॥ 75000/- చెల్లించబడతాయి.

**73. హైకోర్టు జడ్జీల నియామకం:-** సుప్రీంకోర్టు న్యాయమూర్తితో ఆ రాష్ట్రానికి సంబంధించిన గవర్నర్‌తో సంప్రదించి భారత రాష్ట్రపతి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తులను నియమిస్తాడు.

**74. హైకోర్టు జడ్జీల అర్హతలు:-** 1. భారత పౌరుడై ఉండాలి. 2. కేంద్ర, రాష్ట్ర న్యాయ సర్వీసులలో కనీసం 10 సం॥లు న్యాయాధికారిగా అనుభవం కలిగి ఉండాలి. లేదా 3. రెండు లేక అంతకన్న ఎక్కువ హైకోర్టులలో 10 సం।లు న్యాయవాదిగా అనుభవం వుండాలి.

**75. హైకోర్టు - కోర్టు ఆఫ్ డికార్డు:-** రాష్ట్ర హైకోర్టు కోర్డ్ ఆఫ్ రికార్డుగా వ్యవహరిస్తుంది. హైకోర్టు ఇచ్చిన తీర్పులు, నిర్ణయాలు రికార్డు రూపంలో భద్రపరుస్తుంది. ఈ రికార్డు దిగువ న్యాయస్థానాలకు మార్గదర్శకంగా పనిచేస్తుంది.

**76. హైకోర్టు సలహా రూపక అధికారాలు:-** హైకోర్టు న్యాయ సంబంధ విషయాలలో గవర్నర్‌కు సలహా ఇస్తుంది. జిల్లా న్యాయమూర్తులు నియామకం, పదోన్నతి, బదిలీలు మొదలగు అంశాల విషయంలో సలహాలు ఇస్తుంది. జిల్లా న్యాయస్థానాలలో ఏర్పడిన ఖాళీల భర్తీ విషయంలో కూడ గవర్నర్‌కు సలహా ఇస్తుంది.

**77. కేంద్ర రాష్ట్రాల మధ్యగల మూడు సంబంధాలు:-** 1. శాసన సంబంధాళూ. 2. పరిపాలన సంబంధాలు. 3. ఆర్థిక సంబంధాలు.

**78. కేంద్ర జాబితా:-** కేంద్ర జాబితాలో 100 అంశాలు ఉన్నాయి. ఈ జాబితాలోని అంశాలపై చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంది. ఉదా: రైల్వేలు, విమానయానం, నౌకాయానం, నాణెములు, బ్యాంకింగ్.

**78. అవశిష్ట అధికారాలు:-** కేంద్ర జాబితా, ఉమ్మడి జాబితాలో లేని అంశాలను అవశిష్ట అంశాలు అంటారు. వీటిపై చట్టం చేయు అధికారం పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంది.

**79. నీతి ఆయోగ్ :-** 1950లో ఏర్పడిన ప్రణాళిక సంఘం స్థానంలో నీతి అయోగ్‌ను ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్రమోడిచే 2015 జనవరి 1వ తేదీన ఏర్పాటుచేయబడినది. దీని అధ్యక్షుడుగా ప్రధానమంత్రి వ్యవహరిస్తాడు. ఇందులో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్‌లు సభ్యులుగా ఉంటారు. దీని ప్రధాన విధి ఆర్థిక, సామాజిక అభివృద్ధి కొరకు పంచవర్ష ప్రణాళికలను తయారుచేయడం.

**80. జాతీయ అభివృద్ధి మండలి:-** జాతీయ అభివృద్ధి మండలిని 1952లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ప్రణాళికలను తయారుచేయడంలో సహాయపడుతుంది. దీనికి ప్రధానమంత్రి అధ్యక్షుడిగా ఉంటాడు. కేంద్ర కేబినెట్ సభ్యులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్‌లు, నీతి అయోగ్ సభ్యులు ఇందులో సభ్యులుగా ఉంటారు.

**81. జాతీయ సమగ్రతా మండలి:-** మన మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రు జాతీయ సమగ్రతా మండలిని 1961లో ఏర్పాటు చేసినారు. దీనికి ప్రధానమంత్రి అధ్యక్షుడు, హోం, యస్.సి, యస్.టి కులాల కమీషనర్లు ఇందులో సభ్యులుగా ఉంటారు. కులవాదం, ప్రాంతీయవాదం, బాషవాదం, జాతీయ సమగ్రతకు సంబంధించిన సమస్యలను పరిశీలించి తగిన సఫారసులను చేస్తుంది.

**82. పూంచీ కమీషన్:-** కేంద్ర, రాష్ట్ర సంబంధాలను అధ్యయనం చేయడానికి యు.పి.ఎ ప్రభుత్వం 2007న మాజీ ప్రధాని న్యాయమూర్తి అధ్యక్షతన పూంచీ కమీషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమీషన్ తన నివేదికను 2010న సమర్పించినది. భారతదేశ అభివృద్ధికి భారతదేశం ఒక సహకార సమాఖ్యగా ఉండాలని సూచించినది.

**83. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు:-** భారత రాజ్యాంగంలోని 245 నుంచి 300 వరకు గల ప్రకరణలు కేంద్ర రాష్ట్ర సంబంధాల గురించి తెలియచేస్తాయి. భారతదేశంలో కేంద్ర రాష్ట్ర సంబంధాలను 3 భాగాలుగా వర్గీకరించవచ్చు. 1. శాసన సంబంధాలు. 2. పరిపాలన సంబంధాలు. 3. ఆర్థిక సంబంధాలు.

**84. కేంద్ర ప్రభుత్వంకు సంబంధించిన రెండు రాజ్యాంగేతర సాధనాలు:-** 1. నీతి అయోగ్ 2. జాతీయ అభివృద్ధి మండలి.

1. నీతి అయోగ్ - ప్రణాళిక సంఘం స్థానంలో నీతి అయోగ్‌ను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి జనవరి 1, 2015న ఏర్పాటుచేసినారు.
2. జాతీయ అభివృద్ధి మండలి - జాతీయ అభివృద్ధి మండలి ప్రణాళికలను తయారుచేయడంలో సహాయపడుతుంది. ఈ రెండు సంస్థలు రాజ్యాంగేతర సంస్థలు.

**85. కేంద్ర రాష్ట్ర సంబంధాలలో 3 ఉద్రిక్త పరిస్థితులు:-** 1. గవర్నర్ నియామకం. 2. గవర్నర్‌ల పక్షపాత వైఖరి. 3. 356 అధికరణం ప్రయోగించడం.

**86. గ్రామీణ స్థానిక ప్రభుత్వాలు:-** భారతదేశంలో గ్రామీణ స్థానిక ప్రభుత్వాలను 73వ రాజ్యాంగ సవరణ చట్టం ఏర్పాటు అయినాయి. ఇవి 3 అంచెలుగా ఉంటాయి. 1. గ్రామ పంచాయితీ. 2. మండల పరిషత్. 3. జిల్లా పరిషత్.

**87. గ్రామసభ:-** ప్రతి గ్రామ పంచాయితీలో గ్రామసభ ఏర్పాటు అవుతుంది. గ్రామానికి చెందిన రిజిస్టర్డ్ ఓటర్లు సభ్యులుగా ఉంటారు. ఇది సంవత్సరానిక 3 సార్లు సమావేశం అవుతుంది. పంచాయితీకి సంబంధించిన పరిపాలన, ఆడిట్ నివేదికలను ఆమోదిస్తుంది.

**88. జిల్లా పరిషత్:-** ప్రతి జిల్లాకు ఒక జిల్లా పరిషత్ ఉంటుంది. ఇది జిల్లా స్థాయిలో అత్యున్నత సంస్థ . దీనిలో 6 ప్రధాన అంగాలు ఉంటాయి. 1. జిల్లా పరిషత్. 2. ఛైర్మన్. 3. జిల్లా మహాసభ. 4. ముఖ్య కార్యనిర్వహణ అధికారి. 5. స్థాయి సంఘాలు. 6. జిల్లా కలెక్టర్.

**89. మండల పరిషత్:-** జిల్లాలో మధ్యస్థాయిలో గల స్థానిక సంస్థ మండల పరిషత్, మండల పరిషత్‌లో 4 అంగాలు ఉంటాయి. 1. మండల పరిషత్. 2. మండల పరిషత్ అధ్యక్షుడు. 3. మండల పరిషత్ అభివృద్ధి అధికారి. 4. మండల మహాసభ.

**90. జిల్లా మహాసభ:-** ప్రతి జిల్లా పరిషత్‌లో జిల్లా మహాసభ ఉంటుంది. దీనిలో జిల్లా పరిషత్ ఛైర్మన్, కొందరు సభ్యులు ఉంటారు. ఇది జిల్లా పరిషత్‌కు సలహా సంస్థగా వ్యవహరిస్తుంది.

**91. యం.పి.డి.ఓ.:-** మండల పరిషత్‌కు పరిపాలన అధిపతి యం.పి.డి.ఓ. మండల పరిషత్ వ్యవహారాలలో ఇతడు కీలక పాత్ర పోషిస్తాడు. మండల పరిషత్, మండల మహాసభ సమావేశాలు తేదీలు. అజెండాల రూపకల్పనలు, తీర్మానాలను అమలు చేయడంలో ముఖ్యపాత్రను పోషిస్తాడు.

**92. జిల్లా పరిషత్ స్థాయి సంఘాలు:-** ప్రతి జిల్లాలో ఏడు స్థాయి సంఘాలు ఉంటాయి. ఇవి జిల్లా పరిషత్‌కు అనేక అంశాలపై సలహా ఇస్తుంటాయి. ప్రణాళికలు, వ్యవసాయం, విధ్య, ఆరోగ్యం వంటి అంశాలు వాటిలో ఉన్నాయి.

**93. నగర పంచాయితీ:-** గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయికి పరిణామం చెందే చిన్న పట్టణ ప్రాంతాలలో ఏర్పాటయ్యే స్థానిక సంస్థలను నగర పంచాయితీ అంటారు. స్థానిక సంస్థల ఆదాయం, ఉపాధి అవకాశాల జనాభా వంటి ఆధారంగా నగర పంచాయితీ ఏర్పాటు అవుతుంది.

**94. నోటిఫైడ్ ఏరియా కమిటీ:-** పురపాలక సంస్థల ఏర్పాటుకు అనుకూలంగా లేని పరిస్థితులలో నోటిఫైడ్ ఏరియా కమిటీ ఏర్పాటు చేస్తారు. దీనిలో ఒక ఛైర్మన్, కొందరు సభ్యులు ఉంటారు. వీరిని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. దీని విధులు పురపాలక సంస్థను పోలి ఉంటాయి.

**95. కంటోన్మెంట్ బోర్డులు:-** భారతదేశంలో కంటోన్మెంటు బోర్డులు 1904 చట్టం ద్వారా ఏర్పాటు అయినాయి. ప్రస్తుతం దేశంలో 62 బోర్డులు పనిచేస్తున్నాయి. కంటోన్మెంట్ ప్రాంతాలలో నివసించే పౌరులు, సైనిక సిబ్బంది ప్రయోజనాలను పెంపొందించుటకు కృషిచేస్తుంది.

**96. టౌన్ ఏరియా కమిటీ:-** చ్ని పట్టణాల అవసరాలను తీర్చడానికి ఈ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. వీది దీపాలను అమర్చడం, బైకాని సౌకర్యాల కల్పన వంటి విధులను నిర్వహిస్తాయి.

**97. టౌన్ షిప్:-** ప్రభుత్వరంగ సంస్థలలో టౌన్‌షిప్‌లు ఏర్పాటు అవుతాయి. ఆ సంస్థలలో పనిచేసే సిబ్బందికి మౌలిక సదుపాయాలను కల్పించడానికి కృషి చేస్తాయి. ప్రతి టౌన్‌షిప్‌కు ఒక పరిపాలన అధికారి ఉంటాడు.

**98. పోర్ట్ ట్రస్టులు:-** ఓడరేవులు ఉన్న ప్రాంతాలలో పోర్ట్‌ట్రస్టులు ఏర్పాటు అవుతాయి. ఓడరేవులలో పనిచేసే సిబ్బందికి సంబంధించిన వ్యవహారాలను పర్యవేక్షిస్తాయి. నౌకాశ్రయాలలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి కృషిచేస్తాయి.

**99. ఆకర్షణీయ గ్రామం:-** ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2015లో ఆకర్షణీయ గ్రామం పథకాన్ని ప్రారంభించినారు. జన్మభూమి, మావూరు కార్యక్రమానికి కొనసాగింపుగా ఆకర్షణీయ గ్రామం. ఆకర్షణీయ వార్డు పథకం రూపొందించినది. పాలన వికేంద్రీకరణ, ప్రభుత్వ సేవలు, అభివృద్ధి పథకాలు మొదలగు విషయాలలో ప్రజలను భాగస్వాములను చేసి స్వర్ణాంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయడం ఈ పథకం లక్ష్యం.

**100. ఆకర్షణీయ నగరం:-** ఆకర్షణీయ నగరం అనగా సౌకర్యాల పరంగా బాగా అభివృద్ధి చెందిన పట్టణ ప్రాంతం. ఇక్కడ నివసించే ప్రజలకు అత్యవసరం ప్రాథమిక సేవలు అందించుటకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఈ నగరాలు పెట్టుబడులు తరలి వచ్చేందుకు దోహదపడతాయి.

**101. జిల్లా రెవిన్యూ అధికారిగా కలెక్టర్:-** జిల్లా కలెక్టర్ ప్రధాన రెవిన్యూ అధికారిగా వ్యవహరిస్తారు. గ్రామాలలో భూమిశిస్తు, జమాబంది లెక్కలకు అధ్యక్షత వహిస్తారు. భూమిశిస్తు వసూలు చేయడం, రణాలు మంజూరు, రైతులకు నష్టపరిహారం చెల్లించడం, ప్రభుత్వ భూముల రికార్డులు నిర్వహించడం కలెక్టర్ యొక్క ప్రధాన రెవిన్యూ విధులు.

**102. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్:-** జిల్లా ముఖ్య ఎన్నికల అధికారిగా కలెక్టర్ వ్యవహరిస్తాడు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేటట్లు చూసే బాధ్యత కలెక్టర్‌పై ఉంది. ఓటర్ల జాబితా తయారీ, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు మొదలగు విధులను కలెక్టర్ నిర్వహిస్తాడు.

**103. రాజ్యాంగం (75వ సవరణ చట్టం) 1992:-** భారతదేశంలో గ్రామీణ స్థానిక ప్రభుత్వాలను సమర్థవంతంగా తీర్చిదిద్దుటకు రాజ్యాంగం (73వ సవరణ) 1992న కేంద్ర ప్రభుత్వం రూపొందించినది. ఈ చట్టంలో కొత్తగా జిల్లా, గ్రామసభ, గ్రామ పంచాయితీ వంటి పదాలను చేర్చడం జరిగింది. ప్రతి గ్రామానికి గ్రామసభను ఏర్పాటుచేసింది. ఈ చట్టం యస్.సి., యస్.టి., వెనుకబడిన తరగతులకు, మహిళలకు స్థానిక ప్రభుత్వాలలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించినది.

**104. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి:-** ప్రతి జిల్లా పరిషత్‌లో ఒక ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఉంటాడు. అతడిని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. అతడు జిల్లా పరిషత్ పరిపాలన అధికారిగా వ్యవహరిస్తాడు. జిల్లా పరిషత్ సమావేశాల అజెండాను, వార్షిక బడ్జెట్‌ను రూపొందిస్తాడు. జిల్లా పరిషత్‌కు సంబంధించిన సిబ్బంది ఆస్తులు, భవనాల రికార్డులపై అజమాయిషి కలిగివుంటాడు.

**105. పురపాలక మండలి:-** పురపాలక సంస్థ చర్చావేదిక పురపాలక మండలి. దీనిలో 1. ఎన్నికయ్యే సభ్యులు. 2. అనుబంధ సభ్యులు. 3. గౌరవ సభ్యులు అను 3 రకాల సభ్యులు ఉంటారు. పురపాలక మండలి నెలకు ఒకసారి సమావేశం అవుతుంది. పురపాలక సంస్థకు చెందిన వ్యవహారాలను పురపాలక మండలి పరిశీలిస్తుంది.

**106. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు:-** భారత్ ఎన్నికల సంఘం ఎన్నికలలో ఓటర్లు తన ఓటు హక్కును వినియోగించుకొనుటకు, ఓట్ల లెక్కింపుకు ఓటింగ్ యంత్రాలను ప్రవేశపెట్టినది. వీటిని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలని అంటారు. బ్యాలెట్ పత్రాలకు బదులుగా వీటిని ఉపయోగిస్తారు.

**107. భారత ఎన్నికల సంఘం నిర్మాణం:-** భారత ఎన్నికల సంఘంలో ఒక ప్రధాన ఎన్నికల కమీషనర్ మరియు ఇద్దరు ఎన్నికల కమీషనర్లు ఉంటారు. ఇది 1950 జనవరి 26 నుండి పనిచేయుచున్నది.

**108. ప్రాదేశిక ప్రాతినిధ్యం:-** ప్రాదేశిక ప్రాతినిధ్య పద్ధతిలో దేశంలోని ఓటరులందరు వివిధ ప్రాదేశిక వర్గాలుగా విభజించి ప్రతి నియోజకవర్గం నుండి ఒకరు లేక అంతకన్న ఎక్కువ ప్రతినిధులను ఓటర్లు ఎన్నుకొంటారు. ఒక ప్రదేశం నుండి ఒక ప్రజాపతి ఎన్నిక అయితే అది ఏకసభ్య నియోజకవర్గం. ఒక ప్రదేశం నుండి ఎక్కువ మంది ఎన్నిక అయితే దానిని బహుళ సభ్య నియోజకవర్గం అంటారు.

**109. వృత్తి ఆధారిత ప్రాతినిధ్య పద్ధతి:-** పౌరులు చేసే వృత్తులు ఆధారంగా నియోజకవర్గాలు ఏర్పాటు అవుతాయి. ఇటువంటి నియోజకవర్గంలో ఒకేరకమైన వృత్తులలో ఉంటూ నివాసం ఉంటారు. వైద్యులు, వ్యవసాయదారులు, వ్యాపారులు, న్యాయవాదులు, శ్రామికులు మొదలైన వారు వృతి సంఘాలను కలిగి ఉంటారు.

**110. ఎన్నికల సంస్కరణలు:-** 1. ఓటు అర్హత వయస్సు తగ్గింపు. 2. ఎన్నికల సంఘానికి ఉద్యోగుల బదిలీ. 3. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు. 4. మద్యం అమ్మకాలపై నిషేదం.

**111. ఎన్నికల నేరాలు:-** 1. ఎన్నికల సభలలో గొడవలు సృష్టించడం. 2. కుల, మత, బాష, ప్రాంతం ఆధారంగా ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం. 3. రహస్య ఓటింగ్ పద్ధతిని అతిక్రమించడం. 4. పోలింగ్ కేంద్రాలను స్వాదీనపరచుకోవడం.

**112. ఎన్నికలలో అక్రమ పద్ధతులు:-** ఎన్నికలలో అక్రమ పద్ధతులకు పాల్పడితే ఆ ఎన్నికను ఎన్నికల సంఘం రద్దు చేయగలదు. అక్రమాలకు పాల్పడిన వారిని 6 సం॥ల వరకు ఎన్నికలలో పాల్గొనకుండా అనర్హునిగా ప్రకటించవచ్చు. 1. డబ్బు లేదా ఇతర సామాగ్రిని ఓటర్లకు పంపిణీ చేయడం. 2. ఓటు హక్కును వినియోగించుకోవటంలో ఆటంకాలు కల్పించడం. 3. ఎన్నికలలో అభ్యర్థులు ఎక్కువగా ఖర్చు చేయడం మొదలగునవి అక్రమ పద్ధతులు.

**113. ఎన్నికల సంఘం పాత్ర:-** భారతదేశంలో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించుటకు ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా రూపుదిద్దుకుంది. ఎన్నిక ప్రక్రియ, పవిత్రతను కాపాడడానికి ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుంది.

**114. పార్టీ వ్యవస్థ రకాలు:-** పార్టీ వ్యవస్థ మూడు రకాలు. అవి.

**1. ఏక పార్టీ వ్యవస్థ:-** ఏక పార్టీ వ్యవస్థలో ఒకే రాజకీయ పార్టీ ఉంటుంది. ఉదా: జర్మనీలో నాజి పార్టీ

**2. రెండు పార్టీల వ్యవస్థ:-** ఈ వ్యవస్థలో రెండు రాజకీయ పార్టీలు ఉంటాయి. ఉదా: అమెరికాలో రిపబ్లిక్, డెమొక్రటిక్ పార్టీలు.

**3. బహుళ పార్టీ వ్యవస్థ:-** ఈ వ్యవస్థలో ఎక్కువ పార్టీలు ఉంటాయి. ఉదా: భారతదేశం, ఫ్రాన్స్, స్వీడన్.

**115. ప్రాంతీయ పార్టీలు:-** ప్రాంతీయ పార్టీలు ఒక రాష్ట్రానికి పరిమితమై తమ కార్యకలాపాలను కొనసాగిస్తాయి. ఉదా: తెలుగుదేశం , తెలంగాణ రాష్ట్ర సమితి, అన్నా డి.యం.కె., డి.యం.కె. పార్టీలు.

116. డి.యం.కె. :- 1949లో సి.ఎన్. అన్నాదురై డి.యం.కె. పార్టీని తమిళనాడులో స్థాపించినాడు. ఈ పార్టీ తమిళల గుర్తింపుపై దృష్టి నిలిపి బ్రాహ్మణ వ్యతిరేకవాదాన్ని చేపట్టినది. తరువాత ఎన్నికలలో పాల్గొని తమిళనాడులో ఒక బలమైన శక్తిగా అవతరించినది.

**117. ఆల్ ఇండియా అన్నా డి.యం.కె. :-** 1972లో ఎం.జి. రామచంద్రన్ నాయకత్వంలో అన్న డి.యం.కె. పార్టీని స్థాపించాడు. యం.జి రామచంద్రన్ మరణం తరువాత ఈ పార్టీ జయలలిత నాయకత్వంలో పలుమార్లు తమిళనాడు ఎన్నికలలో విజయం సాధించినది.

**118. ఏక పార్టీ ఆధిపత్యం:-** స్వతంత్ర పోరాటం తరువాత దేశ రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య పాత్ర పోషించినది. జాతీయ ఉద్యమ స్థాయి నుండి ఒక రాజకీయ పార్టీగా మారి కాంగ్రెస్ పార్టీ విభిన్న అభిప్రాయాలు గల సమూహాలను తనలో ఐక్యం చేసుకుంది. దీనిలో భారతదేశాన్ని ఏకపార్టీ ఆధిపత్య వ్యవస్థగా అభివర్ణించడం జరిగింది.

**119. బహుజన్ సమాజ్ పార్టీ:-** బహుజన్ సమాజ్ పార్టీ దళితుల ఆధిపత్యం కలిగిన పార్టీ. ఈ పార్టీ ఉద్యోగుల సమాఖ్య దళిత శోషిత సమాజ్ సమితి విలీనం ఫలితంగా ఏర్పడినది. ఈ పార్టీ నాయకుడు కాన్షీరాం. ప్రస్తుత మాయావతి ఈ పార్టీ నాయకురాలిగా వ్యవహరిస్తున్నారు. షెడ్యూల్ కులాలు, తెగలు, అణచివేతకు గురైన వర్గాలు, ఉద్యోగులు, కార్మికులు ఈ పార్టీ సభ్యులుగా ఉన్నారు. ప్రస్తుత భారత రాజకీయ వ్యవస్థలో ఈ పార్టీ జాతీయ పార్టీగా గుర్తింపు పొందినది.

**120. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ:-** కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ అయిన శరత్‌పవార్, పి.ఎ. సంగ్మా తారిక్ అన్వర్ మొదలైనవారు స్థాపించిన పార్టీ నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ. దీనిని 1999న స్థాపించినారు. ఈ పార్టీని ఎన్నికల సంఘం జాతీయ పార్టీగా గుర్తించినది. మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ మొదలైన రాష్ట్రాలలో ఈ పార్టీ బలం కలిగివుంది.

**121. రాజకీయ పార్టీ విధులు:-** 1. సామాజిక ప్రయోజనాల సమీకరణ. 2. రాజకీయ భర్తీ బాధ్యతలు. 3. ప్రజాభిప్రాయ సాధనాలుగా పనిచేయడం. 4. శాసనాలను రూపొందించడం. 5. ప్రతిపక్ష పాత్ర పోషించడం. 6. సంక్షేమ పథకాలను అమలుపరచడం మొదలగునవి.

**122. పెద్దమనుషుల ఒప్పందం:-** హైదరాబాదు రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ఆంధ్రరాష్ట్రంలో తెలంగాణ ప్రాంత విలీనాన్ని వ్యతిరేకించాడు. కాని కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రాంత నాయకుల ఒత్తిళ్ళకు లొంగి విశాలాంధ్ర ఏర్పాటును ఆమోదించినది. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర నాయకుల మధ్య కుదిరిన ఒప్పందంను పెద్దమనుషుల ఒప్పందం అంటారు. దీని ప్రకారం తెలంగాణ అభివృద్ధికి ఒక ప్రాంతీయ మండలి ఏర్పాటు అయింది.

**123. జె.వి.పి. కమిటీ:-** భారతదేశంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అంశాన్ని పరిశీలించుటకు భారత జాతీయ కాంగ్రెస్ ఒక త్రిసభ్య కమిటీని నియమించినది. ఈ సంఘంలో జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయి పటేల్, పట్టాభిసీతారామయ్య సభ్యులుగా ఉన్నారు. దీనిని జె.వి.పి. కమిటీ అంటారు.

**124. శ్రీబాగ్ ఒడంబడిక:-** 1953 అక్టోబర్ 1వ తేదీన ఆంధ్రరాష్ట్రం అవతరించినది. నూతన రాష్ట్రానికి కర్నూల్ రాజధాని. ఈ సమయంలో రాయలసీమ, ఆంధ్రప్రాంత నాయకుల మధ్య కుదిరిన ఒడంబడికను శ్రీబాగ్ ఒడంబడిక అంటారు. ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు వ్యవహరించారు.

**125. ఫజిల్ ఆలీ సంఘం:-** 1952 డిసెంబరు 15వ తేదీన ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని అమరణదీక్ష చేసిన పొట్టి శ్రీరాములు అశువులు బాశారు. దీని ఫలితంగా ఆంధ్రప్రాంతంలో శాంతిభద్రతలకు విఘాతం కలగటంతో ప్రధాని నెహ్రూ ఫజిల్ ఆలీ ఛైర్మన్‌గా ఒక సంఘంను నియమించినారు. ఇందులో 1. ఫజిల్‌ఆలీ 2. కె.యస్. ఫణిక్కర్ 3. హృదయేంద్రనాథ్ కుంజ్రూ సభ్యులు. ఈ సంఘంనే ఫజల్ ఆలీ సంఘం అంటారు. ప్రత్యేక రాష్ట్రాల డిమాండును పరిశీలించుటకు కేంద్రం ఈ సంఘంను ఏర్పాటుచేసింది.

**126. ప్రజా సమాచార అధికారి:-** ప్రజా సమాచార అధికారిని సమాచార కమీషన్ ఆదేశాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది.ఈ అధికారి సమాచార కమీషన్‌కు తన విధులలో సహాయ సహకారాలను అందిస్తారు.

**127. సమాచారం అంటే ఏమిటి?:-** సమాచారం అంటే ఏదో ఒక భౌతిక రూపంలో ఉండేదిగా పేర్కొనవచ్చు. రికార్డులు, డాక్యుమెంట్లు, మెమోలు, అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, ఆదేశాలు, నివేదికలు, కాగితాలు, నమూనాలు మొదలైనవి సమాచారం క్రిందికి వస్తాయి.

**128. సైనిక దళాలపై జాతీయ మానవ హక్కుల పరిధి:-** సైనిక దళాల సిబ్బంది మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన ఉతంతాలను విచారణ జరిపే విషయంలో జాతీయ మానవ హక్కుల సంఘంకు పరిమిత పాత్ర ఉంటుంది. అయితే ప్రభుత్వం ఈ సంఘం చేసిన సిఫారసులను విమర్శించడానికి వీలులేదు.

**129. రాష్ట్ర మానవ హక్కుల సంఘం ఛైర్మన్, సభ్యుల నియామకంలో అనుసరించాల్సిన ప్రక్రియ :-** మానవ హక్కుల సంఘం ఛైర్మన్, సభ్యులకు సంబందిత రాష్ట్ర గవర్నర్ నియమిస్తారు. గవర్నర్‌కు సలహా ఇచ్చేందుకు ఒక సలహా మండలి ఉంటుంది. అందులో ముఖ్యమంత్రి, హోంమంత్రి, విధానసభ స్పీకర్, విధానసభ ప్రతిపక్ష సభ్యుడు సభ్యులుగా ఉంటారు. మానవ హక్కుల సంఘం సభ్యుల నియామకంలో గవర్నర్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదిస్తారు.

**130. పౌర న్యాయస్థానంగా మానవ హక్కుల సంఘం:-** మానవ హక్కుల సంఘం పౌర న్యాయస్థానంగా పనిచేస్తుంది. సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఈ సంఘంకు ఉంటాయి. సాక్షులను పిలుచుటకు, రాతప్రతిని సమర్పించమని కోరుటకు, మానవ హక్కుల సంఘంకు సంపూర్ణ అధికారం ఉంది.

**131 జాతీయ మానవ హక్కుల సంఘం ఛైర్మన్ నియామకం:-** జాతీయ మానవ హక్కుల ఛైర్మన్‌ను రాష్ట్రపతి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించిన తరువాత నియమిస్తాడు. ఈ విషయంలో ఆరుగురు సభ్యులతో కూడిన నియామకపు సంఘం రాష్ట్రపతికి సలహాలు అందచేస్తుంది.